ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

WWW.SAKSHYAM.COM

హైదరాబాద్
శనివారం, 15 ఫిబ్రవరి 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 45
పేజీలు: 08 | వెల: రూ.2:00





## జిల్లా ఆసుపత్రుల్లో పనిచేయాల్సిందే

### పీజీ వైద్య విద్యార్థులపై ఎన్ఎంసి ఉక్కుపాదం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి14(సాక్ష్యం): పీజీ వైద్య విద్యార్థులు డిస్ట్రిక్ట్ రెసిడెన్సీ ప్రోగ్రాం (డీఆర్పీ)లో భాగంగా కనీసం మూడు నెలల పాటు జిల్లా ఆసుపత్రుల్లో పనిచేయాలని జాతీయ వైద్య కమిషన్ పేర్కొంది. ఇందుకోసం విద్యార్థులు అవసరాన్నిబట్టి ఇతర రాష్ట్రాలకు కూడా వెళ్లే అవకాశం కల్పిస్తూ 'జాతీయ వైద్య కమిషన్' ఫిబ్రవరి 13న ఉత్తర్వులు జారీచేసింది. రాష్ట్రాల పరస్పర

మిగతా 2 లో..



## తెలంగాణ కాంగ్రెస్ కొత్త ఇన్‌ఛార్జ్‌గా మీనాక్షి నటరాజన్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి14(సాక్ష్యం): కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇన్‌ఛార్జ్‌గా మీనాక్షి నటరాజన్ నియమితులయ్యారు. దీపాదాస్ మున్షీ స్థానంలో మీనాక్షి నటరాజన్‌ను నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ ఉత్తర్వులు జారీ చేసింది.. ఈ మేరకు కేసీ వేణుగోపాల్ ప్రకటన విడుదల చేశారు. రాహుల్‌గాంధీ టీమ్‌లో కీలకంగా ఉన్న మీనాక్షి నటరాజన్ .. తెలంగాణ ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు. మధ్యప్రదేశ్‌కు

మిగతా 2 లో..

భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అగ్రరాజ్యం అమెరికా పర్యటనలో యావత్ ప్రపంచాన్ని ఆకర్షించి చర్చనీయాంశంగా మార్చింది ఒకే ఒక్క అంశం. అది ప్రపంచంలోని అగ్రశ్రేణి స్టెల్త్ ఫైటర్ జెట్లలో ఒకటైన లాక్‌హీడ్ మార్టిన్ ఎఫ్-35 లైటెనింగ్-2 రకం యుద్ధ విమానాలను భారత్‌కు అందించేందుకు సిద్ధమంటూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటన. ఓవైపు స్వయంగా ఫైటర్ జెట్లను తయారు చేసుకుంటూ స్వయం సమృద్ధి సాధించేందుకు భారతదేశం ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ.. ప్రపంచంలో అమెరికా, రష్యా, ఫ్రాన్స్, యూకే వంటి దేశాలు ఇప్పటికే యుద్ధ విమానాల తయారీలో ఎంతో ముందుకు దూసుకెళ్లిపోయాయి.

# భారత్‌కు అత్యాధునిక యుద్ధ విమానాలు

### ఎఫ్ -35 ఫైటర్ జెట్స్‌తో మరింత బలోపేతం!

లైటెనింగ్-2 రకం యుద్ధ విమానాలు భారత్‌కు..

ఎఫ్35 లైటెనింగ్ యుద్ధ విమానాల విక్రయం

మోడీ సమక్షంలో ప్రకటించిన అధ్యక్షుడు ట్రంప్

వాషింగ్టన్,ఫిబ్రవరి14(సాక్ష్యం): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత దేశానికి అత్యాధునిక యుద్ధ విమానాలను విక్రయించడానికి ముందుకు వచ్చారు. ప్రపంచం లోనే అగ్రశ్రేణి స్టెల్త్ ఫైటర్ జెట్లలో ఒకటైన లాక్‌హీడ్ మార్టిన్ ఎఫ్ 35 లైటెనింగ్ 2 వ రకం యుద్ధవిమానాలను భారత్‌కు అందించేందుకు సిద్ధమంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఈ సంవత్సరం నుంచి భారతదేశానికి మిలిటరీ ఉత్పత్తుల అమ్మకాలను అనేక బిలియన్ డాలర్లకు పెంచుతామని,భారత దేశానికి ఎఫ్ 35 స్టెల్త్ ఫైటర్లను అందించడానికి మార్గం సుగమం చేస్తున్నామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రధాని నరేంద్రమోడీతో సంయుక్త పత్రికా సమావేశంలో పేర్కొన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ ట్రంప్‌తో భేటీ అయిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా భారత్ అమెరికాల మధ్య వాణిజ్య, దౌత్య సంబందాలు,

మిగతా 2 లో..

## సుంకాలపై వెనక్కి తగ్గేదిలేదు

- మీ చర్యలకు.. మా ప్రతిచర్యలు ఉంటాయి
- మీరు తగ్గిస్తే.. ఆ మేరకు మేమూ తగ్గుతాం
- ప్రధాని మోడీతో భేటీలో తేల్చేసిన ట్రంప్

వాషింగ్టన్,ఫిబ్రవరి14(సాక్ష్యం): సుంకాల విషయంలో వెనక్కి తగ్గేది లేదని అమెరికా అ ధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తేల్చి చెప్పారు. ఇది దేశ హితం కోసం తీసుకున్న నిర్ణయమని

మిగతా 2 లో..





# అప్పులు లేనిదే కదలలేని స్థితిలో ప్రభుత్వం

### పదేళ్ల బీఆర్ఎస్, యేడాది కాంగ్రెస్‌తో ఒరిగిందేమీ లేదు

డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణకు మేలు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలన్న కిషన్ రెడ్డి

సంగారెడ్డి,ఫిబ్రవరి14(సాక్ష్యం): తెలంగాణలో అప్పులతో ప్రభుత్వం నడుస్తోందని, అప్పులు లేనిదే కదలలేని స్థితికి చేరిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. మార్పు రావాలని కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ఇచ్చిన 420 హామీలు అమలు చేయకుండా పూర్తిగా వైఫల్యం అయిందని విమర్శించారు. పదేళ్ళలో బీఆర్ఎస్ పై వ్యతిరేకత వస్తే కాంగ్రెస్ పార్టీపై పది నెలల్లోనే వ్యతిరేకత పెరిగిందన్నారు. తెలంగాణ మొత్తం కల్వకుంట్ల కుటుంబం చుట్టూ తిరిగేలా పదేళ్లు పరిపాలన చేశారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని మండిపడ్డారు. 'రాష్ట్రంలో మార్పు రాలేదు... మారింది సీఎం, పార్టీ జెండా మాత్రమే.. పరిపాలన మాత్రం అలానే ఉందని అన్నారు. బీజేపీ మాత్రమే

మిగతా 3 లో..

# మోదీ కన్వర్టెడ్ బీసీ

### అన్నీ తెలుసుకునే చెబుతున్నా

- ప్రధాని మోడీ అసలు బీసీయే కాదు
- కులగణన సర్వేలో కేసీఆర్, కేటీఆర్‌లు పాల్గొనాలి
- పాల్గొనకపోతే సామాజిక బహిష్కరణే శిక్ష
- పటిష్టంగా, శాస్త్రీయంగా కులగణన సర్వే
- బీసీల జనాభా 56.33 శాతం ఉంది
- కేంద్ర ప్రభుత్వం కులగణన చేయాలి
- నేను ఆఖరి రెడ్డి సీఎంను అయినా ఫర్వాలేదు
- కార్యకర్తగా మిగిలేందుకు నేను సిద్ధం
- కులగణన సర్వేపై బీజేపీ, బీఆర్ఎస్‌ల తప్పుడు ప్రచారం
- జనగణనను తప్పించుకునేందుకే బిజెపి విమర్శలు
- రాహుల్‌గాంధీ మాట శిరోధార్యంగా రాష్ట్రంలో కులగణన
- గాంధీభవన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సీఎం రేవంత్
- కాంగ్రెస్ బలం.. బలగం అంతా యూత్ కాంగ్రెస్సే
- చంద్రబాబు, కేసీఆర్ మూలాలు యూత్ కాంగ్రెస్ నుంచే
- తెలంగానలో అధికారంలోకి రావడంలో యూత్ కృషి
- కష్టపడి పనిచేస్తే పదవులు అవే వస్తాయి
- యూత్ కాంగ్రెస్ నేతల బాధ్యతస్వీకరణలో సీఎం రేవంత్



హైదరాబాద్,ఫిబ్రవరి14(సాక్ష్యం): ప్రధాని మోడీ బీసీ కాదని.. ఆయన లీగల్లీ కన్వర్టెడ్ బీసీ అని ప్రధాని మోడీపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మోడీ పుట్టుకతో బీసీ కాదని.. ఆయన సీఎం అయ్యాక మోడీ కులాన్ని బీసీలో కలిపారని వ్యాఖ్యలు చేశారు. మోడీ కులం గురించి ఆషామాషీగా చెప్పడం లేదని.. అన్ని తెలుసుకునే ఆయన కులం గురించి మాట్లాడుతున్నానని అన్నారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో నిర్వహించిన కులగణన, ఎస్సీ వర్గీకరణపై పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కుల గణన నివేదికను తప్పు అంటూ మోడీ, కేడీ బీసీలను మోసం చేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఇకపోతే నేను ఆఖరి రెడ్డి సీఎంను అయినా.. ఫర్వాలేదు. మా నాయకుడు ఇచ్చిన మాట నిలబెట్టేందుకు క్రమశిక్షణ కలిగిన ముఖ్యమంత్రిగా బాధ్యత తీసుకున్నానని

మిగతా 2 లో..

## వంద నియోజవర్గాల్లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్

- నిర్దేశిత గడువులోగా పనులు పూర్తిచేయాలి
- స్కూళ్ల ఏర్పాటుపై ముఖ్యమంత్రి కీలక నిర్ణయం
- విద్యాశాఖకు సీఎం ఆదేశాలు జారీ

హైదరాబాద్,ఫిబ్రవరి14(సాక్ష్యం): యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు విద్యాశాఖ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతీ నియోజకవర్గంలో నిర్మించ తలపెట్టిన యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ స్థలాల సేకరణ, ఇతర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వంద నియోజవర్గాల్లో నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసేలా ప్రణాళికలు ఉ ండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. నియోజకవర్గాల్లో స్థలాల కేటాయింపుల్లో పూర్తయిన

మిగతా 2 లో..



## కేంద్ర మంత్రితో శ్రీధర్‌బాబు భేటీ

### లెదర్ పార్కుల ఏర్పాటుపై చర్చ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి14(సాక్ష్యం): ఢిల్లీలో బిజీ బిజీగా ఉన్నారు తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు. శుక్రవారం కేంద్ర వాణిజ్య,పారిశ్రామిక శాఖ మంత్రి ప్రీయూష్ గోయల్‌తో సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. తెలంగాణలో పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడులు, ఇతర ప్రధాన అంశాలపై ఇరువురు చర్చించారు. ఫిబ్రవరి 26న హైదరాబాద్‌లో బయో ఏషియా-2025 సదస్సు జరగనుంది. దీనికి రావాలని కేంద్ర మంత్రి పియూష్ గోయల్‌ను

మిగతా 2 లో..

## మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావుకు ఊరట

### షరతులతో కూడిన బెయిల్ మంజూరు

హైదరాబాద్,ఫిబ్రవరి14(సాక్ష్యం): సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ డీఎస్పీ ప్రణీత్ రావుకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది నాంపల్లి సెషన్స్ కోర్టు. లక్ష రూపాలతో పాటు రెండు పూచికత్తులు సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. అలాగే పోలీసుల విచారణకు సహకరించాలని న్యాయస్థానం

మిగతా 2 లో..

## కులగణన పేరుతో కాంగ్రెస్ కుటిల రాజకీయాలు

### కేసీఆర్‌ను బహిష్కరించాలన్న వ్యాఖ్యలు దుర్మార్గం

### రేవంత్ నిష్క్రమణకు సమయం దగ్గర పడిందన్న హరీష్

హైదరాబాద్,ఫిబ్రవరి14(సాక్ష్యం): కులగణన పేరుతో కాంగ్రెస్ నేతలు కుటిల రాజకీయాలు చేస్తున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కులగణన సర్వేలో

మిగతా 2 లో..



# గద్దలపై కొలువుదీరిన తల్లులు

- ఐల్లాపురం మినీ జాతరకు పోటెత్తిన భక్తులు
- మంత్రి సీతక్క చొరవతో అభివృద్ధి పనులు
- ఐల్లాపురం వన దేవతలను దర్శించుకున్న మంత్రి సీతక్క

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 14(సాక్ష్యం) ములుగు జిల్లా కన్నాయి గూడెం మండలంలోని ఐల్లాపూర్ మిని జాతరకి శుక్రవారం మంత్రి సీతక్క హాజరై గద్దలపై కొలువుదీరిన వనదేవతలకు ప్రత్యేక పూజలు6 చేసి మొక్కులు చెల్లించారు. ములుగు. జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ, నిధులతో చేపట్టాల్సిన పనులను పలుశాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించి అంచనాలను తయారుచేసి పూర్తిస్థాయిలో పనులను పూర్తి చేయించారు.మంత్రి సీతక్క చొరవతో ఐల్లాపూర్ జాతర అభివృద్ధి పనులు అద్భుతంగా చేపట్టడం జరిగింది. ములుగు జిల్లా కన్నాయి గూడెం ఐల్లాపురం అడవి గ్రామంలో మినీ మేడారం జాతర సందర్భంగా కన్నాయి గూడెం మండలం ఐల్లపూర్లో సమ్మక్క సారక్క వనదేవతలు గద్దెలపై

మిగతా 3 లో..

# సంపాదకీయం

## జనాభాకు తగ్గట్లుగా వస్తూత్పత్తి ఏదీ ?!

ద్రవ్యోల్బణం అరికట్టడానికి...దిగుమతులపై సుంకాలు తగ్గేలా చేయడానికి ముందుగా మన విదేశాంగ విధానం సమీక్షించుకోవాలి. దేశంలో వస్తూత్పత్తి పెరిగేలా చేఉకోవడంలో మనం చైనా నుంచి నేర్చుకోవాలి. వియత్నాం,క్యూబా, కొరియా లాంటి దేశాలు కూడా ప్రపంచంతో పోటీపడగలిగేలా వస్తూత్పత్తిలో ముందుకు సాగుతున్నాయి. ఇప్పటికీ మనం ఎలక్ట్రానిక్ గూడ్స్ విషయంలో ప్రపంచ దేశాలపైనే ఆధారపడి ఉన్నాం. గూగుల్ సిఇవో, మైక్రోసాఫ్ట్ సిఇవోలు మనవారే ఉన్నా..ఈ రంగంలో మనం అంతగా రాణించడం లేదు. దేశీయంగా మన ఉత్పత్తులను పెంచుకుని మనం సుంకాలు విధించే స్థితిలో ఉంటే..అవి ప్రపంచ దేశాలకు అవసరమైతే మన డిమాండ్ పెరుగుతుంది. మేకిన్ ఇండియా, ఓకల్ ఫర్ లోకల్ వంటి నినాదాలు క్షేత్రస్థాయికి వెళ్లడం లేదు. దేశంలో మానవనరులు విపరీతంగా ఉన్నాయి. జనాభా 140 కోట్లు దాటి చైనాను మించి పోయాం. చైనా లాగా వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో మనం ముందుకు పోవాలి. అందుకు అనుగుణంగా నిర్ణయాలు, ప్రోత్సాహకాలు అసవరం. మనదగ్గర పండే పంటలకు గిట్టుబాటు ధరలతో పాటు, ఎగుమతులు చేసుకునేలా సరళీకరణ విధానాలు రావాలి. అప్పుడే బియ్యం, మిర్చి, పత్తి వంటివి ఎగుమతి కాగలవు. అలా మన వస్తువులకు సుంకాలను మనమే విధించగలం. ఇప్పుడు అమెరికా సుంకాలపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మనకు అవసరమున్న వస్తువులనే దిగుమతి చేసుకుంటే సుంకాల బాధతో పాటు, విదేశీమారకం బాధ తప్పుతుంది. కానీ దేశంలో ఇన్నేళ్లయినా ఈ విషయంలో మనం స్పష్టతతో లేమా అన్న అనుమానం కలుగుతోంది. అందుకే విదేశాలు ముఖ్యంగా అమెరికా లాంటి దేశాలు తీసుకునే నిర్ణయాలతో మన ఆర్థిక వ్యవస్థ, మార్కెట్లు ఒడిదుడుకులకు గురవుతున్నాం. చైనాలో అలాంటి పరిస్థితి మాత్రం కానరావడం లేదు. అందుకే అమెరికా అధ్యక్షుడిగా గెలిచిన డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలతో మన దేశంలోని సామాన్యులందరిపై ప్రభావం పడుతున్నది. సుంకాలు పెంచుతామని హెచ్చరించారు. ఇటీవల ట్రంప్ తీసుకున్న పలు నిర్ణయాలతో డాలర్ క్రమంగాబలపడుతున్నది.అదే క్రమంలో మన రూపాయి మరింత బలహీన పడుతోంది. విదేశీ ఇన్వెస్టర్లు ఇండియా నుంచి వేల కోట్లను యూఎస్‌కు తరలించుకుపోతుండడంతో మన స్టాక్‌మార్కెట్లు కుదేలవుతున్నాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ క్రమంగా పతనమై.. మనం విదేశాల నుంచి దిగుమతి చేసుకునే వస్తువుల రేట్లు పెరుగు తున్నాయి. దీంతో విదేశీ మరకాల నిల్వలు క్రమంగా తగ్గిపోతున్నాయి. ముఖ్యంగా చమురు ధరలు పెరగడం వల్ల నిత్యావసరాల రేట్లు పైకి ఎగబాకుతున్నాయి. ఇలాంటి గందరగోళ పరిస్థితుల్లో ఇన్వెస్టర్లు గోల్డ్ వైపు చూస్తుండడంతో వాటి రేట్లు సైతం అనూహ్యంగా అందనంతగా పెరుగుతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే త్వరలోనే డాలర్‌తో రూపాయి మారకం విలువ రూ.100కు, గోల్డ్‌రేట్‌రూ.లక్షకు చేరుతుందని.. దీని వల్ల మనదేశంలోని సామాన్యులపై మరింత భారం తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే బంగారం ధరలు చుక్కలు చూపుతున్నాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ రోజురోజుకూ పతన మవుతున్నది. ఇటీవలి కాలంలో వేగంగా పడిపోతున్న రూపాయి మారకం విలువ ఫిబ్రవరి 5న 87.38 ఆల్ టైమ్ కనిష్టానికి చేరింది. గతేడాది నవంబర్6న అమెరికా ఎన్నికల్లో ట్రంప్‌విజయం సాధించడంతో డాలర్ బలపడ్తూ వస్తున్నది. ఇది రూపాయి విలువపై ప్రభావం చూపుతున్నది. నవంబర్ 5న డాలర్‌తో పోలిస్తే రూ.84.16 గా ఉన్న రూపాయి విలువ క్రమంగా తగ్గుతూ డిసెంబర్19న 85 మార్క్ చేరింది. ట్రంప్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు స్వీకరించాక దూకుడుగా తీసుకుంటున్న పలు నిర్ణయాలతో కేవలం నెలన్నర వ్యవధిలో డాలర్‌విలువ 2 రూపాయల మేర పెరిగింది. ఇటీవల ట్రంప్.. కెనడా, మెక్సికో దేశాల వస్తువులపై 25 శాతం, చైనా వస్తువులపై 10 శాతం దిగుమతి సుంకం విధించారు. దీంతో అంతర్జాతీయంగా సంక్షోభ పరిస్థితులు నెలకొని డాలర్ బలపడుతుండగా, డాలర్‌పైనే ఎక్కువగా ఆధారపడి ఉన్న ఆసియా కరెన్సీలు పతనం అవుతున్నట్లు నిపుణులు చెబుతున్నారు. మరీ ముఖ్యంగా అమెరికా ఆర్థిక వ్యవస్థ రాణిస్తుండడం, అక్కడ బాండ్లపై మంచి రిటర్న్లు వస్తుండటంతో మన దగ్గర విదేశీ పెట్టుబడులు వెనక్కి వెళ్తున్నాయి. మన స్టాక్ మార్కెట్లో విదేశీ ఇన్వెస్టర్లు జనవరి నుంచి ఇప్పటివరకు రూ.68,441 కోట్లకు పైగా వెనక్కి పట్టుకు పోయారు. దీని వల్ల స్టాక్ మార్కెట్లు కుదేలవుతూ లక్షల కోట్ల మేర ఇన్వెస్టర్ల సంపద ఆవిరైపోతోంది. డాలర్లకు డిమాండ్ పెరిగి, రూపాయి బలహీనపడుతోంది. ఫలితంగా అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరలు దారుణంగా పెరిగిపోతున్నాయి. దీంతో దిగుమతులు ఖరీదవుతున్నాయి. మరోపక్క ద్రవ్యోల్బణం పెరగడంతో కార్పొరేట్ సంస్థల ఆదాయాలు, లాభాలు తగ్గుతున్నాయి. ఆర్థిక కార్యకలాపాలు మందగించి, ఉద్యోగాల్లో కోత, సరకుల సరఫరా తగ్గడం వంటి సవాళ్లు ఎదురవుతున్నాయి. అటు విదేశాల్లో చదువుతున్న విద్యార్థులకు ఫీజులు, ఖర్చుల మొత్తం పెరిగి తల్లిదండ్రులు తల పట్టుకుంటున్నారు. ద్రవ్యోల్బణం పెరగడం, ప్రజల కొనుగోలు శక్తి క్షీణించడంతో మున్ముందు నిత్యావసరాల ధరలు మరింత పెరుగుతాయనే భయాందోళన వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో దేశీయంగా మానవవనులను ఉపయోగించుకోవాలి. ఏదో ఒకపనిద్వారా ప్రపంచానికి అవసరమైన వస్తువుల ఉత్పత్తిపై దృష్టి సారించాలి. దీంతో నిరుద్యోగం నిర్మూలించడంతో పాటు, వస్తూత్పత్తి పెరిగి, అంతర్జాతీయ మార్కెట్‌లో నిలదొక్కుకోగలం.

# మోదీ కన్వర్టడ్ బీసీ

మొదటిపేజీ తరువాయి..

సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇది నా నిబద్ధత. కులగణన.. నా కోసం, నా పదవి కోసం చేయలేదు. త్యాగానికి సిద్ధపడే.. కులాల లెక్కలు పక్కాగా తేల్చాం అని స్పష్టం చేశారు. మా నాయకుడి ఆదర్శం నిలబెట్టేందుకు నేను కార్యకర్తగా మిగిలేందుకు సిద్ధమని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్వేగంగా అన్నారు.కొందరు ఆరోపిస్తున్నట్టు కులగణన సర్వేలో ఎలాంటి పొరపాట్లు జరగలేదన్నారు. ఇప్పుడు కులగణన సర్వేను తప్పు పడితే బీసీలు శాశ్వతంగా నష్టపోతారు. దేశం మొత్తం కూడా కులగణన సర్వే జరగాలని పార్లమెంట్‌లో మోదీని రాహుల్‌గాంధీ నిలదీశారని గుర్తు చేశారు. ఈ సర్వే జరగకూడదని మోదీ, కేసీఆర్ కలిసి కుట్ర చేస్తున్నారు. నరేంద్రమోదీ పుట్టుకతో బీసీ కులస్థుడు కాదు. గుజరాత్ సీఎం అయ్యాక ఆయన కులాన్ని బీసీ జాబితాలో చేర్చుకున్నారు. సర్టిఫికెట్ ప్రకారం మాత్రమే మోదీ బీసీ వ్యక్తి.. ఆయన వ్యక్తిత్వం మాత్రం అగ్ర కులం. కులగణన జరిగితే చట్ట ప్రకారం రిజర్వేషన్లు సాధించుకోవచ్చు. అధికారిక లెక్కలు ఉంటే బీసీల రిజర్వేషన్లు పెంచాలని సుప్రీంకోర్టు కూడా చెప్పొచ్చన్నారు. కులగణన సర్వే రెండో విడత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఇంటి ముందు మేలుకొలుపు డప్పు కొట్టాలని బీసీ సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నా. సర్వేలో పాల్గొనకపోతే సామాజిక బహిష్కరణే శిక్ష' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన కుల గణనకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. కేంద్రం జన గణనతో పాటు కులగణన చెయ్యాలి. అప్పుడు కేంద్ర లెక్కలు, మా ప్రభుత్వ లెక్కలను సరిపోల్చి చూద్దామని సవాల్ విసిరారు. కులగణన సర్వేలో పాల్గొనని కేసీఆర్, కేటీఆర్, హరీష్‌లను బహిష్కరణ చెయ్యాలి.. బహిష్కరణ కోసం మీ సమక్షంలో తీర్మానం చేస్తున్నానని అన్నారు. ప్రభుత్వ సర్వే తప్పుల తడక అని బీఆర్‌ఎస్ చెప్పే ప్రయత్నం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మనం కుల గణన విజయవంతంగా నిర్వహించడంతో ప్రధాని మోడీపై ఒత్తిడి వస్తుందనే భయంతో మన సర్వేను తప్పుడు సర్వే అని బీజేపీ వాళ్లు అంటున్నారని ఫైర్ అయ్యారు. సర్వేలో ఎక్కడ తప్పు ఉందో చెప్పాలని బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులను బీసీలు నిలదీయాలని సూచించారు. బీఆర్‌ఎస్, బీజేపీ నేతల మాటలు వింటే బీసీలకు తీరని నష్టం జరుగుతోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత యూత్ కాంగ్రెస్‌పై ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. చందరబాబు, కెసిఆర్ లాంటి వారంతా యూత్ కాంగ్రెస్ నుంచి వచ్చిన వారేనని అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో జరిగిన యువజన కాంగ్రెస్ నేతల ప్రమాణస్వీకార కార్యక్రమానికి సీఎం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు, కేసీఆర్ యూత్ కాంగ్రెస్ నుంచే వచ్చారని.. వీరితో పాటు పార్టీలోని అగ్ర నాయకులు అంతా యూత్ కాంగ్రెస్ నుంచి వచ్చిన వారేనని.. అది యూత్ కాంగ్రెస్‌కు ఉన్న పవర్ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ బలం, బలగమని.. యూత్ కాంగ్రెస్ శక్తి ఏమిటో మాకు తెలుసని పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో యూత్ కాంగ్రెస్ కీలక పాత్ర పోషించిందని కొనియాడారు. తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా జక్కిడి శివచరణ్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా మిట్టపలి వెంకటేష్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కష్టపడి పని చేస్తే పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందని.. అనిల్ యాదవ్, బల్మూరి వెంకటే ఇందుకు నిదర్శమని అన్నారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన వీరిద్దరికి పదవులు ఇచ్చామని గుర్తు చేశారు. కొందరు పదవులు రావడం లేదని నిరాశ చెందుతున్నారు.. టైమ్ వచ్చినప్పుడు అవకాశాలు వస్తాయి.. ఎవరూ పోరాటం ఆపొద్దని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. దేశంలో ఏ ప్రభుత్వం చేయనంత రుణమాఫీ చేశామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 55 వేల ఉద్యోగాలు భర్తీ చేసి చూపించామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం.. భూమి లేని వ్యవసాయ కూలీలకు రైతు ఆత్మీయ భరోసా కింద ర.12 వేలు ఇస్తున్నామని తెలిపారు. పేదల ఆత్మగౌరవం కోసం ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇస్తున్నామన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో డబుల్ బెడ్రూమ్ పేరుతో కేసీఆర్ ఊరించి మోసం చేశారని.. ఆయన మోసం చేశారు కాబట్టే ప్రజలు మనకు అధికారం ఇచ్చారని అన్నారు. ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని.. వీటిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత యూత్ కాంగ్రెస్ దేనని అన్నారు. మాకు పాలనే సరిపోతుందని.. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మీరే తీసుకెళ్లాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడిన ప్రతీ కార్యకర్తకు పదవి ఇస్తామన్నారు. డబ్బులతోనే గెలిచే అవకాశం ఉంటే.. కేసీఆర్ 100 సీట్లు గెలిచే వారని.. సొమ్ముతోనే ఎన్నికల్లో గెలుస్తామనే భ్రమ వీడండని సూచించారు. ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలపై పోరాడండని హితవు పలికారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అత్యధిక స్థానాలు గెలిచే విధంగా ప్రతీ కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం పోరాడిన అందరికీ స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్లు ఇస్తామన్నారు. '37 కార్పొరేషన్లకు ఛైర్మన్లు, అనుబంధ విభాగాలకు అధ్యక్షులను నియమించాం. ప్రతి పేదవాడు ఇల్లు నిర్మించుకునేందుకు రూ.5లక్షలు ఇస్తున్నాం. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత యూత్ కాంగ్రెస్‌పై ఉంది. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత ఎక్కువగా పాల్గొనాలి. పార్టీలో కష్టపడితే తప్పకుండా ఫలితం ఉంటుంది. పైసలు ఉంటే ఎన్నికల్లో గెలవరు.. ప్రజాబలం ఉంటేనే గెలుస్తారు. పార్టీ కోసం కష్టపడకుండా కేవలం నాయకుల చుట్టూ తిరిగితే మాత్రం పదవులు ఉండవు. కేవలం డబ్బులతోనే రాజకీయాల్లో విజయం సాధిస్తామని అనుకోవద్దు. గల్లీ నుంచి పోరాడితేనే ఢిల్లీ వరకు ఎదిగే అవకాశం వస్తుంది' అని సీఎం అన్నారు.

# భారత్‌కు అత్యాధునిక యుద్ధ విమానాలు

మొదటిపేజీ తరువాయి..

రక్షణ రంగంలో పరస్పర సహకారం వంటి అంశాలు వీరి చర్చల్లో చోటు చేసుకున్నాయి. ఆ తరువాత వీరిద్దరూ సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. భారత దేశ ఇంధన భద్రతను నిర్ధారించడానికి, చమురు, గ్యాస్ వాణిజ్యంపై దృష్టి పెడతామని ప్రధాని మోడీ అన్నారు 2030 నాటికి 500 బిలియన్ డాలర్ల ద్వైపాక్షిక వాణిజ్యమే మా లక్షం ' అని మోడీ తెలిపారు. ఈమేరకు పరస్పర ప్రయోజన కరమైన వాణిజ్య ఒప్పందం అతి త్వరలో వస్తుందని ఆశిస్తున్నారు. కాగా.. అమెరికాకు చెందిన మూడు సాయుధ దళాలు ప్రధానంగా యుద్ధ విమానాలను ఉపయోగిస్తుంటాయి. ఒకటి వైమానిక దళం... ఇది నేలపై రన్‌వే నుంచి గాలిలోకి లేచే యుద్ధ విమానాల్ని ఉపయోగిస్తుంది. రెండోది మెరీన్స్... ఈ దళం చిన్న చిన్న యుద్ధ నౌకల నుంచి హెలికాప్టర్ల మాదిరిగా పైకి ఎగిరే వెర్టికల్ టేకాఫ్ విమానాల్ని ఉపయోగిస్తుంది. మూడోది... నౌకాదళం... ఇది కాటాపల్ట్ (పంగలకర్ర వంటి పరికరం) సాయంతో విమాన వాహక యుద్ధ నౌకల నుంచి టేకాఫ్ అయ్యే విమానం. అయితే ఈ మూడు దళాలూ మూడు భిన్న రకాలైన యుద్ధ విమానాలను ఉపయోగిస్తుండేవి. మొత్తం మూడు దళాలకూ ఉపయోగపడేలా (కొన్ని చిన్న మార్పులతో) ఒకే విమానాన్ని రూపొందించాలన్న ప్రయత్నంలో తయారైనదే ఈ ఎఫ్-35! "మూడు దళాలకూ ఒకే విమానం" అనే కాన్సెప్టను అనుసరించి మొదట్లో దీనికి "జాయింట్ స్ట్రయిక్ ఫైటర్" అని పేరు పెట్టారు. దీని తయారీ కాంట్రాక్టు కోసం అమెరికాకు చెందిన బోయింగ్, లాక్‌హీడ్ మార్టిన్ సంస్థలు పోటీ పడగా చివరికి లాక్‌హీడ్ సంస్థ కాంట్రాక్టును దక్కించుకుంది. సింగిల్ ఇంజిన్‌తో నడిచే ఈ విమానం రాడార్లకు చిక్కని స్టెల్త్ టెక్నాలజీతో రూపొందింది. ఇందులో ఎయిర్‌ఫోర్స్ వెర్షన్‌కు ఎఫ్-35ఎ, మెరీన్ వెర్షన్‌కు ఎఫ్-35బి, నేవీ వెర్షన్‌కు ఎఫ్-35సి అని పేరు పెట్టారు. వీటిలో వాయుసేన వెర్షన్‌ను మాత్రమే భారత్ కొనే అవకాశం ఉంది. ఎందుకంటే నేవీ కోసం ఫ్రెంచి రాఫెల్ (ఎం) విమానాల కొనుగోలుకు భారత్ ఇప్పటికే దాదాపు ఒప్పందం కుదుర్చుకుంది. ఎఫ్-35 విమానం వివిధ సెన్సర్ల ద్వారా అందే సమాచారాన్ని కలిపి విశ్లేషించి పైలట్‌కు కచ్చితమైన సమాచారం, సూచనలు ఇవ్వడం.. అలాగే ఇతర విమానాలు, నేల మీద ఉండే రాడార్ల నుంచి సమాచారాన్ని సేకరించడం, వాటికి సమాచారం ఇవ్వడం (డేటా లింక్స్) ద్వారా గొప్ప నెట్‌వర్కింగ్ చేయగలదు. ఇతర ఆయుధ వ్యవస్థలన్నింటినీ శక్తిమంతంగా మార్చగలదు. తనతో నెట్‌వర్క్ అయిన ప్రతి ఆయుధమూ స్వీయ శక్తిసామర్థ్యాలకు మించి శత్రువుపై దాడి చేసేలా ఇది తోడ్పడగలదు.

# సుంకాలపై వెనక్కి తగ్గేదిలేదు

మొదటిపేజీ తరువాయి..

అన్నారు. భారత్ ఎంత మిత్ర దేశమైనా.. పరస్పర పన్నుల విషయంలో తగ్గేదేలే అని సున్నితంగా తేల్చి చెప్పారు. ప్రధాని మోదీ అమెరికా పర్యటనలో భాగంగా శ్వేతసౌధంలో ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భేటీ అయ్యారు. ఈసందర్భంగా ఇరువురు నేతలు సంయుక్త విలేకర్ల సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా రెసిప్రోకల్ టారిఫ్‌ల గురించి వచ్చిన ప్రశ్నకు ట్రంప్ స్పందిస్తూ.. భారత్ సహా ఇతర దేశాలపై విధిస్తున్న పన్నులను సమర్థించుకొన్నారు. 'ప్రస్తుతం మేము రెసిప్రోకల్ నేషన్ అంటే ఎదుటి దేశం ఎలా స్పందిస్తే.. అలానే ప్రతిస్పందించే దేశం..అన అన్నారు. భారత్ లేదా మరే దేశమైనా సరే.. మాపై తక్కువ పన్నులు విధిస్తే.. మేము కూడా అలానే టారిఫ్‌లు వేస్తాము. భారత్ మాపై ఎంత శాతం పన్ను విధిస్తే.. మేమూ అంతే ఛార్జి చేస్తాము. వారి సుంకాలు ఎంత ఎక్కువన్నది ఇక మా సమస్య కాదు. నా తొలివిడత పాలనలో అధిక టారిఫ్‌లపై చర్చించాము. కానీ, ఎలాంటి రాయితీలు పొందలేకపోయాం. అందుకే మేము తేలికైన మార్గాన్ని ఎంచుకొన్నాం. వారెంత విధిస్తే.. మేము అంతే ఛార్జి చేస్తాం. అమెరికా ప్రజల కోసం ఇదే సరైన చర్య అని అన్నారు. మాకు ఐరోపా అత్యంత సమస్యాత్మకం. ఎవరూ కనీవినీ ఎరుగని స్థాయిలో మాపై పన్నులు విధిస్తున్నారు. వారు చాలా విషయాల్లో అడ్వాంటేజ్ తీసుకొంటున్నారు. ఆ చర్యలతో మేము ఏమాత్రం సంతృప్తిగా లేము. ఇక చైనా విషయం మరింత భయంకరం. నేను అధికారంలోకి రాక ముందు కనీసం 10శాతం కూడా పన్ను విధించేవారు కాదు. నేను తొలిసారి పగ్గాలు చేపట్టినప్పుడు వారి నుంచి వందల బిలియన్ డాలర్లు పన్నుల రూపంలో వసూలు చేశాం. మేము సరిగ్గా ఎలా చేయాలో అలానే చేశాము' అని ట్రంప్ వివరించారు. మోదీ-ట్రంప్ పలు అంశాలపై విస్తృతంగా చర్చలు జరిపారు. 2030 నాటికి ఇరు దేశాల వాణిజ్యం 500 బిలియన్ డాలర్ల దాటించే లక్ష్యంతో మిషన్-500ను ప్రకటించారు. ఇక మోదీ పర్యటన రోజే పరస్పర టారిఫ్‌ల విషయాన్ని ట్రంప్ ముందుగానే తెరపైకి తెచ్చి బలమైన సంకేతాలు పంపారు. 'మూడు అద్భుతమైన వారాలు. ఇప్పటివరకు అత్యుత్తమైనవి కావచ్చు. కానీ, 'నేడు మాత్రం అత్యంత ముఖ్యమైంది. రెసిప్రోకల్ టారిఫ్స్' అంటూ నర్మగర్భ వ్యాఖ్యలను పోస్టు చేశారు. మోదీతో భేటీకి కొద్ది గంటల ముందే.. అన్ని దేశాలపై పరస్పర సుంకాలను అమలు చేస్తూ.. ఫైల్‌పై సంతకం చేశారు. అమెరికాలో వైట్‌హౌస్‌లో భారత్ ప్రధాని నరేంద్ర మోదీ, డొనాల్డ్ ట్రంప్ మధ్య రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం కోసం కీలకమైన సమావేశం జరిగింది. ట్రంప్ అమెరికా 47వ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత, ప్రధాని మోదీతో ఆయన మొదటిసారి సమావేశ మయ్యారు. ఈ సమావేశంలో ఇరు దేశాల వాణిజ్య సంబంధాలను పెంచడం, సుంకాల సవరణ, భవిష్యత్తులో భారత్-అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంపై చర్చలు సాగాయి. ప్రధాని మోదీ మాట్లాడుతూ భారత్ ఎప్పటికీ శాంతి వైపే ఉంటుందని, శాంతి కోసం చేసే చర్యలకు మద్దతు ఇస్తున్నామని చెప్పారు. జాతీయ ప్రయోజనాలు, శాంతి కోసం చేసే ప్రయత్నాల విషయంలో భారత్ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. ఈ క్రమంలో భారత్-అమెరికా సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. భారత్, అమెరికా సుసంపన్న ప్రజాస్వామ్య దేశాలుగా నిలవాలని, మానవాళి సంక్షేమం కోసం కలిసి పనిచేస్తే, అది ప్రపంచానికి మంచి మార్గదర్శకత్వం అవుతుందని మోదీ అన్నారు. ఎలాన్ మస్క్‌తో మోదీ భేటీ. స్పేస్, టెక్నాలజీ, మొబిలిటీ, ఇన్నోవేషన్ వంటి రంగాలలో భారత్ చేసే సంస్కరణలు, గవర్నమెంట్, మాక్సిమమ్ గవర్నెన్స్ వైపుగా చేయగలిగే ప్రయత్నాల గురించి ఎలాన్ మస్క్‌తో చర్చించానని ప్రధాని మోదీ తెలిపారు. ప్రధాని మోదీ అక్రమ వలసదారులపై కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. అక్రమ వలసదారులకు దేశంలో ఉండే హక్కు రాదు. ఇది అంతర్జాతీయ సమస్య. ఏ దేశం అయినా తమ హోదాను పాటించాల్సి ఉంటుందని తెలిపారు. అమెరికాలో భారత రాయబార కార్యాలయాలను మరింత విస్తరించడానికి ప్రధాని మోదీ నిర్ణయం తీసుకున్నారు. మరిన్ని భారత రాయబార కార్యాలయాల విషయంలో లాస్‌ఏంజెల్స్, బోస్టన్ నగరాల్లో ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నామని ప్రధాని ప్రకటించారు. కాగా ప్రధాని మోదీతో పాటు ఈ సమావేశంలో భారత విదేశాంగ మంత్రి ఎస్. జై శంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ కూడా పాల్గొన్నారు. అమెరికా పర్యటనకు విచ్చేసిన భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆత్మీయ ఆతిథ్యమిచ్చారు. అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధంలో వీరిద్దరూ భేటీ అయ్యారు. ఈసందర్భంగా భారత ప్రధానికి ట్రంప్ ప్రత్యేక బహుమతి అందజేశారు. తాను స్వయంగా రాసిన 'అవర్ జర్నీ టుగెదర్' అనే పుస్తకాన్ని కానుకగా ఇచ్చారు. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా ఉన్న సమయంలో చోటుచేసుకున్న కీలక సందర్భాలు, ప్రధాన ఈవెంట్లతో కూడిన ఫొటోబుక్ ఇది. ఇందులో ప్రధాని మోదీ 2019 నాటి అమెరికా పర్యటనలో నిర్వహించిన 'హౌడీ మోదీ', ఆ తర్వాత 2020లో ట్రంప్ భారత్‌కు విచ్చేసినప్పుడు ఏర్పాటుచేసిన 'నమస్తే ట్రంప్' కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు కూడా ఉన్నాయి. ఈ పుస్తకంపై 'మిస్టర్ ప్రైమ్ మినిస్టర్, యూ ఆర్ గ్రేట్' అని రాసి ట్రంప్ సంతకం చేశారు. అనంతరం పుస్తకంలోని పేజీలను తిప్పుతూ వీరిద్దరూ ఉన్న ఫొటోలను మోదీకి ఆయన చూపించారు.

# కేంద్ర మంత్రితో శ్రీధర్‌బాబు భేటీ

మొదటిపేజీ తరువాయి..

ఆహ్వానించారు మంత్రి శ్రీధర్‌బాబు. జీవ విజ్ఞాన రంగంలో ప్రపంచవ్యాప్తంగా పరిశోధకులు, పాలసీ మేకర్లు, పారిశ్రామిక నిపుణులను రానున్న ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్టు తెలుస్తోంది.దీనికి హాజరవుతానని హామీ ఇచ్చారు. తెలంగాణలో జీవ విజ్ఞాన రంగం అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు బాగున్నాయని కితాబు ఇచ్చారు.తెలంగాణలో మేగా లెదర్ పార్కుల ఏర్పాటు కోసం కేంద్రం సహాయం కోరారు మంత్రి శ్రీధర్‌బాబు. కరీంనగర్ జిల్లా రుక్మాపూర్ గ్రామం, జనగాం జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ గ్రామం వద్ద మెగా లెదర్ పార్కులు ఏర్పాటు చేయాలని కేంద్రానికి ప్రతిపాదించింది. పార్కుల అభివృద్ధికి అవసరమైన సామూహిక కర్బన వ్యర్థాల శుద్ధి కేంద్రాలు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన కోసం కేంద్రం సహాయాన్ని కోరారు. జాతీయ పారిశ్రామిక మార్గ అభివృద్ధి సంస్థ పరిధిలో జహీరాబాద్ నోడ్ అభివృద్ధిపై మంత్రి శ్రీధర్‌బాబు కేంద్ర మంత్రితో చర్చించారు. ప్రస్తుత పురోగతిని వివరించారు. అనుమతుల మంజూరు, నిధుల విడుదల త్వరితగతిన చేయాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు జపాన్‌లోని ఓసాకా ఎక్స్పో-2025 తెలంగాణ పాల్గొంటున్నట్లు తెలిపారు. అంతర్జాతీయ వేదికగా తెలంగాణ రాష్ట్ర పెట్టుబడులు, పరిశ్రమల సామర్థ్యాన్ని ప్రదర్శించేందుకు జపాన్‌లో ఓసాకా ఎక్స్పో జరగనుంది. అందులో తెలంగాణ ప్రభుత్వం కూడా హాజరవుతున్నట్లు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌కు అధికారికంగా తెలియజేశారు శ్రీధర్‌బాబు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి రాసిన లేఖను ఆయనకు అందజేశారు. ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబుతో పాటు పరిశ్రమల శాఖ అధికారులు పాల్గొన్నారు.



# వంద నియోజవర్గాల్లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్

మొదటిపేజీ తరువాయి..

వాటికి అనుమతులకు సంబంధించిన పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతిపాదిత స్థలాలు రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు అనువుగా ఉన్నాయో లేదో పరిశీలించాలని సూచించారు. అనువైన స్థలం లేని చోట ప్రత్యామ్నాయ స్థలాన్ని సేకరించాలని సూచించారు. కలెక్టర్లు ఫీల్డ్ విజిట్ చేసి వీలైనంత త్వరగా స్థలాల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి స్థలాల గుర్తింపు ప్రక్రియకు సంబంధించి వారం రోజుల్లో రిపోర్ట్ అందించాలని చెప్పారు. ఇప్పటికే స్థల సేకరణ జరిగిన నియోజకవర్గాల్లో యుద్ధ ప్రాతిపదికన పనులు మొదలు పెట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రెండేళ్లలో 105 నియోజకవర్గాల్లో అన్ని రకాల మౌలిక వసతులతో వందశాతం పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో ఆ స్థాయి ప్రమాణాలతో సరైన మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. ప్లే గ్రౌండ్, అకాడమిక్ బ్లాక్, ఇతర సౌకర్యాలను భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. యూనివర్సిటీ అభివృద్ధికి అవసరమైన నిధులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముగిసిన స్పష్టం చేశారు.

## తెలంగాణ కాంగ్రెస్ కొత్త ఇన్‌ఛార్జ్‌గా మీనాక్షి నటరాజన్

చెందిన మీనాక్షి నటరాజన్.. కాంగ్రెస్ పార్టీలో కింది స్థాయి నుంచి పని చేస్తూ వచ్చారు. ఎన్ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్ వింగ్ లలో అలాగే.. ఏఐసిసిలో కీలక బాధ్యతల్లో పనిచేశారు. 2009 ఎన్నికల్లో మధ్యప్రదేశ్‌లోని మందసౌర్ నుంచి పోటీ చేసి ఆమె విజయం సాధించారు. అయితే తర్వాత రెండు సార్లు ఓడిపోయారు. మీనాక్షి నటరాజన్ రాహుల్ గాంధీ టీమ్ సభ్యురాలిగా గుర్తింపు పొందారు.కాగా.. గతకొంత కాలం నుంచి తెలంగాణ కాంగ్రెస్ కొత్త ఇంఛార్జి మార్పు ఖాయమంటూ ఆ పార్టీ వర్గాలు పేర్కొంటూ వచ్చాయి.. అయితే.. దీపాదాస్ మున్షీ కేరళ, తెలంగాణ రెండు రాష్ట్రాలకు ఇన్‌ఛార్జ్‌గా ఉన్నారు. ఈ క్రమంలో తెలంగాణను పట్టించుకోవట్లేదన్న ఆరోపణలున్నాయి. సీనియర్లు కలవకుండా, ఫోన్ లిఫ్ట్ చేయకుండా అవమానిస్తున్నారన్న చర్చ పార్టీలో నడుస్తూ వచ్చింది.. దీపాదాస్ మున్షీ తీరుతో పార్టీకి నష్టం జరుగుతుందని.. వెంటనే ఆమెను మార్చాలని తెలంగాణ నేతలు అధిష్టానం దృష్టికి తీసుకెళ్లాయి.. ఈ క్రమంలోనే.. ఆమెను కేరళకు పరిమితం చేసి, కొత్త వారికి అవకాశం ఇవ్వడం పార్టీ వర్గాల్లో హర్షం వ్యక్తమవుతుంది. దీంతోపాటు ఏఐసీసీ పలు రాష్ట్రాలకు ఇన్‌ఛార్జ్‌లను ప్రకటించింది. హిమాచల్‌ప్రదేశ్, హర్యానా, మధ్యప్రదేశ్, తమిళనాడు, ఒడిశా, జార్ఖండ్, మణిపూర్, బీహార్ రాష్ట్రాల కాంగ్రెస్‌కు కొత్త ఇన్‌ఛార్జులు.. పంజాబ్, జమ్ము కశ్మీర్ కు కొత్త జనరల్ సెక్రటరీలను నియమించింది.

## జిల్లా ఆసుపత్రుల్లో పనిచేయాల్సిందే

అంగీకారంతో పీజీ విద్యార్థులు ఆయా ఆసుపత్రుల్లో పనిచేయవచ్చని తెలిపింది. ఈ మేరకు మెడికల్ విద్యార్థులు తప్పనిసరిగా నిబంధనలు అనుసరించాలని స్పష్టం చేసింది. నాన్-క్లినికల్ స్పెషాలిటీలలో పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు జిల్లా ఆరోగ్య అధికారి లేదా చీఫ్ మెడికల్ ఆఫీసర్ సమన్వయంతో శిక్షణ ఇస్తారని ఎన్ఎంసి పేర్కొంది. డయాగ్నస్టిక్స్, ప్రయోగశాల సేవలు, ఫార్మసీ, ఫోరెన్సిక్ సేవలు, సాధారణ క్లినికల్ విధులు, నిర్వాహక బాధ్యతలు, ప్రజారోగ్య కార్యక్రమాల్లో వీళ్లు పాల్గొనవచ్చు. అంతేకాకుండా ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్, ఇతర జాతీయ పరిశోధనా సంస్థల పరిశోధనా విభాగాలు, ప్రయోగశాలలు లేదా ఫీల్డ్ సైట్లలో కూడా పీజీ విద్యార్థులను నియమించవచ్చు. అంతర్రాష్ట్ర పోస్టింగ్‌ల కోసం అభ్యర్థనలు చాలా అరుదుగా ఉండాలని, అసాధారణమైన సందర్భాలలో మాత్రమే పరిగణించబడాలని కమిషన్ నొక్కి చెప్పింది. దీనిపై ఏదైనా రాష్ట్రం ఇలాంటి నిర్ణయం తీసుకోవల్సి వస్తే తదుపరి చర్య తీసుకునే ముందు ఎన్ఎంసి పోస్ట్-గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ బోర్డ్ నుంచి ముందస్తు అనుమతి పొందాల్సి ఉంటుందని పేర్కొంది.

## కులగణన పేరుతో కాంగ్రెస్ కుటిల రాజకీయాలు

పాల్గొనని వారిని సమాజం నుంచి బహిష్కరించాలని సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను హరీశ్‌రావు తిప్పి కొట్టారు. ఈమేరకు 'ఎక్స్' వేదికగా విమర్శలు సంధించారు. 'కేసీఆర్‌కు సమాజంలో జీవించే హక్కు లేదని రేవంత్ అంటున్నారు. తెలంగాణను ఆవిష్కరించిన కేసీఆర్‌ను బహిష్కరిస్తారా? సమాజంలో జీవించే హక్కు ఎవరికి లేదో ప్రజలను అడుగుదామా? కొడంగల్ లేదా కొండారెడ్డిపల్లిలో అడుగుదామా? రాహుల్ గాంధీ మీద కోపాన్ని కేసీఆర్ మీద చూపిస్తే ఎట్లా? తెలంగాణ గతిని మార్చిన కేసీఆర్ స్థానం ప్రజల గుండెల్లో పదిలం. రేవంత్ ఇలాగే మాట్లాడితే సమాజంలో ఉండటానికి అర్హుడు కాదు. మా బహిష్కరణ కాదు.. రేవంత్ నిష్క్రమణకు సమయం వస్తోంది. బహిష్కరించాల్సి వస్తే ప్రజలను మోసం చేసిన సీఎంను చేయాలి. ముఖ్యమంత్రిగా ఎవ్వరూ గుర్తించడం లేదని ఉనికి చాటుకోవడానికి కేసీఆర్‌పై ప్రేలాపనలా? కేసీఆర్‌ను తిడితే ఒక్క రోజు హెడ్ లైన్స్‌లో ఉంటావేమో.. కానీ తెలంగాణ చరిత్ర గతిని మార్చిన కేసీఆర్ స్థానమే ప్రజల హృదయాల్లో పదిలం' అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావుకు ఊరట

స్పష్టం చేసింది. అలాగే ఈ కేసులో సాక్షులను ప్రభావితం చేయవద్దని ఆదేశించింది. ఈ కేసులో ఇప్పటికే ఏఎస్పీలు తిరుపతన్న, భుజంగరావు, టాస్క్‌ఫోర్స్ మాజీ డీజీపీ రాధాకిషన్ రావు బెయిల్‌పై విడుదలైన విషయం తెలిసిందే. ఈ కేసులో అరెస్ట్ అయిన ప్రణీత్ రావు దాదాపు 11 నెలల పాటు రిమాండ్ ఖైదీగా ఉన్నారు. బెయిల్ మంజూరు చేయాల్సిందిగా నాంపల్లి కోర్టును ఆశ్రయించారు ఏ2 నిందితుడు ప్రణీత్‌రావు. ఈ పిటిషన్‌పై పలు మార్లు విచారణ జరిపిన న్యాయస్థానం ఎట్టకేలకు ఆయనకు బెయిల్ మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈనెల 11న ప్రణీత్ రావు తరపున న్యాయవాది ఉమామహేశ్వరరావు 1వ అదనపు జిల్లా కోర్టులో వాదనలు పూర్తి చేశారు. అయితే ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాంబశివారెడ్డి గైర్హాజరు కావడంతో పీపీ వాదనల కోసం విచారణను ఈరోజుకు వాయిదా వేస్తూ జడ్జీ రమాకాంత్ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే గత విచారణలో భాగంగా ఈ కేసులో అరెస్ట్ అయిన వారందరూ బెయిల్‌పై విడుదలయ్యారని.. ప్రణీత్ రావు ఒక్కరే జైలులో ఉన్నట్లు కోర్టుకు తెలిపారు. ఇదే కేసులో ఉన్న భుజంగరావు, మాజీ డీసీపీ ప్రభాకర్ రావుకు జగన్ 31న మధ్యంతర బెయిల్ మంజూరు చేసిందని చెప్పారు. అలాగే ఏఎస్పీ తిరుపతన్నకు కూడా సుప్రీంకోర్టు ధర్మాసనం బెయిల్ మంజూరు చేసిన విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు న్యాయవాది.

# బాధిత జర్నలిస్టు రాజశేఖర్‌కు పరామర్శ

-రూ.10 వేలు సహాయం చేసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు

పెద్దపల్లి, సాక్ష్యం ఫిబ్రవరి 14: పెద్దపల్లి జిల్లాలో ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడిన సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నాయకుడు, జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యుడు బందెల రాజశేఖర్ ను పలువురు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజే ఎఫ్) రాష్ట్ర నాయకులు పరామర్శించారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల





ఆనందం, బండి విజయ్ కుమార్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు తదితరులు శుక్రవారం పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఆయన స్వగ్రామం చిన్న రాతుపల్లికి వెళ్లి రాజశేఖర్ ను పరామర్శించారు. ప్రమాదానికి గురైన రాజశేఖర్ కుడి కాలుకు బలమైన గాయం కావడంతో వైద్యులు శస్త్ర చికిత్స చేసి కుడి కాలును 70 శాతం తొలగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో దాదాపు 15 సంవత్సరాలకు పైగా ప్రజాశక్తి, నవతెలంగాణ పత్రికల్లో పూర్తికాలం రిపోర్టర్ గా పని చేసిన బందెల రాజశేఖర్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని అన్నారు. అత్యంత పేదరికంలో ఉన్న రాజశేఖర్ ప్రస్తుతం పని చేయలేని స్థితిలో ఉన్నాడని, ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆయనను ఆర్థికంగా ఆదుకోవాలని సోమయ్య కోరారు. ఈ సందర్భంగా పలువురు ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు,కరీంనగర్ జిల్లా నాయకులు కలిసి ఇచ్చిన పదివేల రూపాయలను రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య బాధిత జర్నలిస్టు రాజశేఖర్ కు అందజేశారు.

# గద్దెలపై కొలువుదీరిన తల్లులు

మొదటిపేజీ తరువాయి..

కొలువు తీరడంతోభక్తులు అధిక సంఖ్యలో వచ్చి మొక్కులు చెల్లించుకుంటున్నారు. కన్నాయి గూడెం మండలం ఐల్లపురం మేడారంలో భక్తులతో కిటకిటలాడుతున్న వనదేవతల గద్దెల ప్రాంతాలు ముందస్తు ప్రణాళికతో పుణ్య దర్శనాలు చేసు కుంటున్న భక్తులు ఇప్పటికి 5 లక్షలకు పైగా భక్తులు అమ్మవార్లను



దర్శిందుకున్నట్లు అధికారుల చెప్పుతున్నారు. మినీ మేడారం జాతర సందర్భంగా జిల్లాలో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ వన దేవతల గద్దెల ప్రాంతాలు భక్తులతో కిటికీ టిలాడుతున్నాయి. ప్రభుత్వ సూచనలతో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ ముందస్తు ప్రణాళికతో వివిధ శాఖల అధికారులకు సూచనలు చేయడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తడం లేదు.. ఈనెల 12 నుండి 15 వరకు మినీ మేడారం జాతరను పురస్కరించుకొని మేడారం, బలాపూర్, కొండాయి, మల్యాల ప్రాంతాలలోని వనదేవతల గద్దెల ప్రాంతాలలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయడంతో జాతరలో సమస్యలు లేకుండా కొనసాగుతున్నాయి. మేడారం గ్రామంలోని గద్దెల ప్రాంతంలో భక్తులు వడదెబ్బకు గురి కాకుండా చలువ పందిర్లు ఏర్పాటు చేయడంతో పాటు గద్దెల పరిసర ప్రాంతాలలో ప్రత్యేక మ్యాట్లను ఏర్పాటు చేశారు. జంపన్న నాగులో నీటి ప్రవాహం లేకున్నప్పటికీ భక్తులు పుణ్యా స్నానాలు ఆచరించడానికి ప్రత్యేక నల్లాలు ఏర్పాటు చేయడంతో పుణ్యస్నాలను ఆచరిస్తున్నారు. మహిళలు బట్టలు మార్చుకోవడానికి ప్రత్యేక గదులను ఏర్పాటు చేయడం జరిగింది. మేడారం గ్రామానికి నాలుగు దిక్కుల దాదాపు మూడు కిలోమీటర్ల వరకు నిత్యం పారిశుధ్య పనులు చేపడుతున్న దంతో ఎలాంటి దుర్వాసన వెదబల్లడం లేదు. జిల్లా పోలీసు యంత్రాంగం ప్రత్యేకంగా వెయ్యి మంది సిబ్బందిని నియమించి ట్రాఫిక్ జామ్ కాకుండా చర్యలు తీసుకున్నడంతోపాటు గద్దెల. ప్రాంతాలలో తొక్కిసలాట జరగకుండా భక్తులకు సూచనలు చేస్తున్నారు. ఈ నెల 12న ప్రారంభమైన మినీ మేడారం జాతరలు 15 తో ముగియానున్నాయి. పలు ప్రాంతాలలో జరుగుతున్న మినీ మేడారం జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ఏర్పాట్లు చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతేక నిధుల కేటాంపు చేశారు. మేడారం గ్రామంలో దాదాపు 5 కోట్ల 30. లక్షల రూపాయలతో పలు దశాల పనులు చేపట్టగా, ఐల్లపూర్, కొండాయి, మల్యాల గ్రామాలలో లక్షల రూపాయలతో పనులను చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం మినీ మేడారం జాతర్లకు నిధులు కేటాయించడం జరిగింది మినీ మేడారం జాతర సందర్భంగా తాడ్వాయి మండలం మేడారంలో జాతర నిర్వహణ జరిగేది. చిన్న జాతరలకు ప్రాధాన్యత ఇవ్వకపోయేది తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ఆదివాసి బిడ్డ సీతక్క రాష్ట్ర మంత్రిగా బాధ్యత చేపట్టిన తర్వాత అటవీ ప్రాంతంలో ఐల్లపూర్ జాతరకు నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేయించారు. ఐల్లపూర్ మేడారం జాతరకు ప్రభుత్వం ప్రాధాన్యత కల్పించడం తో భక్తులు అధిక సంఖ్యలో వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ములుగు జిల్లాలో మేడారం తో పాటు ఐల్లపూర్ జాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి వనదేవతలు అయిన సమ్మక్క సారాలమ్మను. దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారుశుక్రవారం రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ఐల్లపూర్లోని వనదేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఐల్లపూర్ లోని మేడారం జాతరకు భక్తులు అధిక సంఖ్యలో రావడం తో ఐటిడిఏ అధికారులు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. సిఐ అనుముల శ్రీనివాస్ ఎస్సై తాజుద్దీన్. వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీసులు ఎలాంటి సంఘటనలు జరగకుండా బందోబస్త్ చర్యలు చేపట్టారు.ఐల్లాపురం అడవి గ్రామంలో మంత్రి సీతక్క పర్యటించడంతో ముందస్తుగా అటవీ గ్రామాలలో అడవులలో పోలీస్ బలగాలు భారీగా మోహరించి బందోబస్తు నిర్వహించారు. మినీ మేడారం జాతరకు విచ్చేసిన భక్తులు తమ గమ్యస్థానాలకు క్షేమంగా వెళ్లాలి వనదేవతల వారసురాలు మంత్రి సీతక్క.



ప్రజా సేవకురాలు, ప్రజల కొరకు తన జీవితాన్ని త్యాగం చేసిన యోధురాలు, వీరులు పోరాడిన ములుగు గడ్డపై పురుడు పోసుకొని, ఆదివాసి గూడెంలో వెలుగులు నింపుతున్న దేవత మంత్రి సీతక్క నాలుగు రోజులపాటు జరిగిన మినీ మేడారం జాతర. ఐల్లాపురం జాతర . ముగింపు పురస్కరించుకొని తమ తమ గమ్యస్థానాలకు క్షేమంగా బయలుదేరి వెళ్లాలని తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి. మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ 12 నుండి 15 వరకు నాలుగు రోజుల పాటు జరిగి న మినీ మేడారం జాతరకు 20 లక్షల మంది భక్తులు సరిపడ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. జరిగిన జాతర పరిసరాల్లో నిరంతరం విద్యుత్ సరఫర, నాణ్యమైన వైద్య సేవలు, 24 గంటల పాటు వైద్య శాఖ సిబ్బంది అన్ని రకాల వైద్య సామాగ్రిత సంసిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. గద్దెల ప్రాంతంలో క్యూలైన్ల వద్ద తొక్కిసలాట జరగకుండా, చోరీ సంఘటన జరగకుండా పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రస్తుతం ఎండలు మండిపోతున్న సందర్భంగా గద్దెల ప్రాంతంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా చలువ పందిర్లను ఏర్పాట్లు 5 కోట్ల 30 లక్షల రూపాయలతో వివిధ పనులను పూర్తి చేయడం జరిగిందని వివరించారు. త్రాగునీటి కొరత ఏర్పడకుండా నిరంతరం నీటిని సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. నాలుగు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరిగిన జాతరను పురస్కరించుకొని ఆర్టీసీ అధికారులు హనుమకొండ జిల్లా కేంద్రం నుండి నిరంతరం బస్సులను మేడారం నడిపించడం జరిగిందన్నారు.తెలియజేశారు. ఈ కార్యక్రమంలో , కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న. మండల అధ్యక్షులు. చిటమట రఘు. మామాజీ జడ్పిటిసి వర్యుల నామ కరం చందు గాంధీ. నాయకులు ఎండి అప్సర్. జాడి రాంబాబు. వావిలాల నరసింహారావు.వావిలాల చిన్న ఎల్లయ్య. ఎండి ఖలీల్. గౌస్. గంపల శివకుమార్. పోలబోయిన గోపాల్. సర్వ అక్షిత్ .సాయికుమార్ పడిదల హనుమంతు. నిగరకంటి ముతేష్. శ్రీను. కార్యకర్తలు సీతక్క అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు,

# అప్పులు లేనిదే కదలలేని స్థితిలో ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి..

మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేస్తుందని తెలిపారు. బీజేపీ అభ్యర్థులు గేలిస్తే ప్రశ్నించే గొంతుకగా శాసనమండలిలో ఉంటారన్నారు. బీఆర్ఎస్ పార్టీ శాసనమండలిని నిర్వీర్యం చేసిందని వ్యాఖ్యలు చేశారు. అసలు శాసనమండలి ఉందా లేదా అన్న అనుమానం కలిగేటట్టు బీఆర్ఎస్ వ్యవహరించిందన్నారు. హైదరాబాద్‌లో నిరుద్యోగుల వద్దకు వచ్చి రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కేంద్రం పీఆర్సీ ప్రకటించినా రాష్టంలో మాత్రం ఇప్పటి వరకు ప్రకటించలేదన్నారు. రాబోయే రోజైల్లో కొత్త ఇంటర్నేషనల్ స్కూల్ మాట దేవుడేరుగు ఉన్న స్కూళ్లకు రంగులు వేయలేని పరిస్థితి తెలంగాణలో ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కాంగ్రెస్, బీఆర్ఎస్ దెబ్బతీశాయని దుయ్యబట్టారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, వరంగల్ మెగా టెక్స్ టైల్ పార్క్, కరీంనగర్ యూరియా ఫ్యాక్టరీ, ఎన్టీపీసీలో విద్యుత్ ఉత్పత్తి అంతా బీజేపీ హయాం లోనే జరిగిందని తెలిపారు. రైతులకు సబ్సిడీతో ఎరువులు అందిస్తున్నది మోడీ ప్రభుత్వమని స్పష్టం చేశారు. ల్గ÷తులకు గిట్టుబాటు ధర



కల్పించింది మోడీ అని అన్నారు. 2014లో మోడీ ప్రధాని కాక ముందు 3 వేల కోట్లతో ధాన్యం కొనుగోలు చేస్తే ఇప్పుడు 26 వేల కోట్లతో తెలంగాణ రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్నామన్నారు. 'కేంద్రం ఏం చేసింది అంటూ మాట్లాడుతున్నారు. కేసీఆర్, రేవంత్ కలిసి వస్తే రండి. పదేళ్ళలో మోడీ ప్రభుత్వం ఏం చేసిందో చూపిస్తాం. గ్రామ పంచాయితీలకు రాష్టం నుంచి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. హరీష్ రావు, కేటీఆర్ కేంద్రం ఇచ్చిన నిధులపై చర్చకు సిద్ధమా' అంటూ సవాల్ విసిరారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీకి ప్రధాని మోడీ వస్తే కేసీఆర్ ఫామ్ హౌస్‌లో పడుకున్నారని మండిపడ్డారు. రాబోవు అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుండు సున్నా మాత్రమే వస్తుందన్నారు. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్‌లో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీ ఓటమి ఖాయమన్నారు. తెలంగాణలో అధికారంలో వచ్చేది డబుల్ ఇంజన్ సర్కార్ మాత్రమే అంటూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో పట్టభద్రుల ఎన్నికల నేపథ్యంలో స్థానిక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను మీడియాకి వివరించారు. ఉమ్మడి నాలుగు జిల్లాల్లో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీజేపీ అభ్యర్థిని గెలిపిస్తే కాంగ్రెస్ అరాచకాలను మండలిలో ప్రస్తావించి ఎండగడతాం అన్నారు. సమస్యల పరిష్కారం కోసం పాటు పడతారని అన్నారు. మీడియా సమావేశంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు గారు, ఓఒఅ అభ్యర్థులు చిన్నమైల్ అంజిరెడ్డి, మల్కా కొమురయ్య, జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, రాజేశ్వర్ రావు దేశ్ పాండే, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. తెలంగాణలో గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగనున్న విషయం తెలిసిందే. కాగా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన కీలక ఘట్టం నిన్నటితో ముగిసింది. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పక్రియలో నామినేషన్ల ఉపసంహారణ ఘట్టం ముగిసింది. ఈ నెల 27న పోలింగ్ జరుగనన్నది. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించనున్నారు. ఇక ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్, బీజేపీలు వ్యూహాలు రచిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.


## మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

MANAPPURAM HOME FINANCE LTD.

ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN : U65923K12010PICO39179

రిజిష్టర్డ్ కార్యాలయం: IV/470A (OLD) W/638A (కొత్త) మణప్పురం హౌస్ వలపాడ్ త్రిస్సూర్, కేరళ 680567
కార్పొరేట్ కార్యాలయం: మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, మూడవ అంతస్తు, యూనిట్ నం. 301 నుండి 315, ఎ వింగ్, 'కనాకియ వాల్ స్ట్రీట్', అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబై-400093, మహారాష్ట్ర. ఫోన్ నంబర్: 022-66211000, వెబ్ సైట్: www.manappuramhomefin.com

### డిమాండ్ నోటీసు

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, IV/470A (పాతది) w/638A (కొత్తది), మణప్పురం హౌస్, వలపాడ్, త్రిస్సూర్, కేరళ-680567లో మా రిజిస్టర్డ్ కార్యాలయం మరియు భారతదేశంలోని వివిధ ప్రదేశాలలో శాఖలు (ఇకపై "MAHOFIN" సూచించబడతాయి) కంపెనీల చట్టం, 1956 క్రింద నమోదు చేయబడిన కంపెనీ మరియు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (ఇకపై చట్టంగా సూచిస్తారు) సెక్షన్ 2లోని సబ్-సెక్షన్ (1) యొక్క క్లాజ్ (m) యొక్క సబ్-క్లాజ్ (iv) ప్రకారం ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్. నోటిఫికేషన్ నంబర్ S.O 3466 (E) తేదీ 18 డిసెంబర్, 2015 భారత ప్రభుత్వం, ఆర్థిక సేవల విభాగం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ జారీ చేసిన ప్రకారం నిర్మాణం కోసం రుణాలను అడ్వాన్సింగ్ చేసే వ్యాపారాన్ని మరియు / లేదా నివాస గృహాల కొనుగోలు నిర్వహిస్తోంది మరియు దిగువ పేర్కొన్న చార్ట్‌లోని కాలమ్ నం. 2లో పేర్కొన్న విధంగా రుణగ్రహీత / సహ-రుణగ్రహీతలు MAHOFIN నుండి రుణం పొందారు మరియు MAHOFN సెక్యూర్డ్ క్రెడిటార్ అయినందున SARFAESI చట్టం ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 2తో చదవబడిన ఈ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద అందించబడిన అధికారాలను ఉపయోగించడం ద్వారా ఈ క్రింద పేర్కొన్న విధంగా రుణగ్రహీతలు / సహ-రుణగ్రహీతలను పిలుస్తూ, నోటీసులలో పేర్కొన్న మొత్తాన్ని తదుపరి వడ్డీతో నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు తిరిగి చెల్లించమని డిమాండ్ నోటీసు జారీ చేయడం జరిగింది. కానీ వివిధ కారణాల వల్ల వారిలో కొందరికి నోటీసులు అందజేయబడలేదు. దానితో పాటు క్రింద పేర్కొనబడిన రుణగ్రహీతల సమాచారం యొక్క ప్రయోజనాల కోసం, ఈ పబ్లిక్ నోటీసు ద్వారా చెప్పబడిన రుణగ్రహీతలకు తెలియజేయబడుతోంది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీత పేరు/LAN/ బ్రాంచ్ | ఇంట్రెస్ట్ క్రియేట్ చేయబడిన సెక్యూర్డ్ అసెట్‌కు సంబంధించి వివరణ | NPA తేదీ | నోటీసు పంపిన తేదీ & బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1 | ఉప్పునూతుల ఈగొండ గౌడ్ ఉప్పునూతుల రేణుక మక్కల గోపి **/NLAP0111004223/** తిరుమల Talies X Road | ఆర్‌సిసి జిపి ఇం.నం.3-106, 2640.00 sq.fts లేదా 293.33 చ.గజాల బిల్టప్ ఏరియా 729.00 sq.fts ARP క్యాంప్ విలేజ్, ఎడపల్లి మండలం, సబ్ జిల్లా-బోధన్, పి.ఓ. అంబం ఎస్ఓ, జిల్లా-నిజామాబాద్, తెలంగాణ, పిన్: 503235. తూర్పు-జి.పి. రోడ్, పడమర- జి.పి. రోడ్, దక్షిణం: జిపి రోడ్, ఉత్తరం- శ్రీ సత్యనారాయణ గౌడ్ & నాంపల్లి ఓపెన్ ప్లేస్ | 16-01-2025 | 22-01-2025 & రూ.250428/- |

అందువల్ల, పైన పేర్కొన్న విధంగా రుణగ్రహీతలు / సహ-రుణగ్రహీతలకు ఈ నోటీసు ప్రచురించబడిన 60 రోజులలోపు సంబంధిత రుణగ్రహీత / సహ-రుణగ్రహీతకు సంబంధించి, పైన చూపిన విధంగా బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా వారిని కోరడం జరుగుతుంది.సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీత తదుపరి వడ్డీతో పాటు బకాయి మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైతే, పైన వివరించిన విధంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ అమలు చేయడం కోసం u/s 13(4)ని MAHOFIN పైన వివరించిన ఆస్తులపై చర్యలు తీసుకోవలసి ఉంటుంది. కింద సూచించిన విధంగా ఇతర పద్ధతులలో నోటీసు సేవ కోసం కూడా తదుపరి చర్యలు తీసుకోబడుతున్నాయి. SARFAESI చట్టంలోని సెక్షన్ 13(8)లో పబ్లిక్ వేలం లేదా ప్రైవేట్ ఒప్పందం ద్వారా బదిలీ చేయడానికి నోటీసును ప్రచురించే తేదీకి ముందు ఏ సమయంలోనైనా MAHOFIN ద్వారా అయ్యే ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించిన తర్వాత పేర్కొన్న తనఖా రీడీమ్ చేయబడుతుందని మీరు గమనించాలి.

SARFAESI చట్టం యొక్క S- 13 (13)ప్రకారం, మీరు సెక్యూర్డ్ ప్రాపర్టీలను ఏ పద్ధతిలోనైనా అమ్మకం, లీజు లేదా మరే ఇతర పద్ధతిలో బదిలీ చేయకుండా మరియు/లేదా వ్యవహరించకుండా నిరోధించబడ్డారని గుర్తుంచుకోండి.

తేదీ: 15 ఫిబ్రవరి 2025
ప్రదేశం: తెలంగాణ

సం/-
అధీకృత అధికారి,
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్



## మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

MANAPPURAM HOME FINANCE LTD.

ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN : U65923K12010PICO39179

రిజిష్టర్డ్ కార్యాలయం: IV/470A (OLD) W/638A (కొత్త) మణప్పురం హౌస్ వలపాడ్ త్రిస్సూర్, కేరళ 680567
కార్పొరేట్ కార్యాలయం: మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, మూడవ అంతస్తు, యూనిట్ నం. 301 నుండి 315, ఎ వింగ్, 'కనాకియ వాల్ స్ట్రీట్', అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబై-400093, మహారాష్ట్ర. ఫోన్ నంబర్: 022-66211000, వెబ్ సైట్: www.manappuramhomefin.com

### డిమాండ్ నోటీసు

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, IV/470A (పాతది) w/638A (కొత్తది), మణప్పురం హౌస్, వలపాడ్, త్రిస్సూర్, కేరళ-680567లో మా రిజిస్టర్డ్ కార్యాలయం మరియు భారతదేశంలోని వివిధ ప్రదేశాలలో శాఖలు (ఇకపై "MAHOFIN" సూచించబడతాయి) కంపెనీల చట్టం, 1956 క్రింద నమోదు చేయబడిన కంపెనీ మరియు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (ఇకపై చట్టంగా సూచిస్తారు) సెక్షన్ 2లోని సబ్-సెక్షన్ (1) యొక్క క్లాజ్ (m) యొక్క సబ్-క్లాజ్ (iv) ప్రకారం ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్. నోటిఫికేషన్ నంబర్ S.O 3466 (E) తేదీ 18 డిసెంబర్, 2015 భారత ప్రభుత్వం, ఆర్థిక సేవల విభాగం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ జారీ చేసిన ప్రకారం నిర్మాణం కోసం రుణాలను అడ్వాన్సింగ్ చేసే వ్యాపారాన్ని మరియు / లేదా నివాస గృహాల కొనుగోలు నిర్వహిస్తోంది మరియు దిగువ పేర్కొన్న చార్ట్‌లోని కాలమ్ నం. 2లో పేర్కొన్న విధంగా రుణగ్రహీత / సహ-రుణగ్రహీతలు MAHOFIN నుండి రుణం పొందారు మరియు MAHOFN సెక్యూర్డ్ క్రెడిటార్ అయినందున SARFAESI చట్టం ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 2తో చదవబడిన ఈ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద అందించబడిన అధికారాలను ఉపయోగించడం ద్వారా ఈ క్రింద పేర్కొన్న విధంగా రుణగ్రహీతలు / సహ-రుణగ్రహీతలను పిలుస్తూ, నోటీసులలో పేర్కొన్న మొత్తాన్ని తదుపరి వడ్డీతో నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు తిరిగి చెల్లించమని డిమాండ్ నోటీసు జారీ చేయడం జరిగింది. కానీ వివిధ కారణాల వల్ల వారిలో కొందరికి నోటీసులు అందజేయబడలేదు. దానితో పాటు క్రింద పేర్కొనబడిన రుణగ్రహీతల సమాచారం యొక్క ప్రయోజనాల కోసం, ఈ పబ్లిక్ నోటీసు ద్వారా చెప్పబడిన రుణగ్రహీతలకు తెలియజేయబడుతోంది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీత పేరు/LAN/ బ్రాంచ్ | ఇంట్రెస్ట్ క్రియేట్ చేయబడిన సెక్యూర్డ్ అసెట్‌కు సంబంధించి వివరణ | NPA తేదీ | నోటీసు పంపిన తేదీ & బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1 | జి భోజన్న శైలజ జి రమేష్ బి **/NLAP0111017904/** తిరుమల Talies X Road | ఇంటి నం. 1-185/1, Asst. నం. 234, మొత్తం ఏరియా విస్తీర్ణం 242.00 చ.గజాలు లేదా 2178.00 sq.ft. భాగ్యనగర్ గ్రామం, నిర్మల్ మండలం, నిర్మల్ జిల్లా, నిర్మల్, పి.ఓ. నిర్మల్, ఆదిలాబాద్, తెలంగాణ, పిన్: 504 106. తూర్పు: జి. లక్ష్మి ఇల్లు, పడమర- సంజయ్ యాదవ్ ఓపెన్ ప్లేస్, దక్షిణం- ధన్‌రాజ్ ఓపెన్ ప్లేస్, ఉత్తరం-రోడ్డు | 25-01-2025 | 27-01-2025 & రూ. 430345/- |

అందువల్ల, పైన పేర్కొన్న విధంగా రుణగ్రహీతలు / సహ-రుణగ్రహీతలకు ఈ నోటీసు ప్రచురించబడిన 60 రోజులలోపు సంబంధిత రుణగ్రహీత / సహ-రుణగ్రహీతకు సంబంధించి, పైన చూపిన విధంగా బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా వారిని కోరడం జరుగుతుంది.సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీత తదుపరి వడ్డీతో పాటు బకాయి మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైతే, పైన వివరించిన విధంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ అమలు చేయడం కోసం u/s 13(4)ని MAHOFIN పైన వివరించిన ఆస్తులపై చర్యలు తీసుకోవలసి ఉంటుంది. కింద సూచించిన విధంగా ఇతర పద్ధతులలో నోటీసు సేవ కోసం కూడా తదుపరి చర్యలు తీసుకోబడుతున్నాయి. SARFAESI చట్టంలోని సెక్షన్ 13(8)లో పబ్లిక్ వేలం లేదా ప్రైవేట్ ఒప్పందం ద్వారా బదిలీ చేయడానికి నోటీసును ప్రచురించే తేదీకి ముందు ఏ సమయంలోనైనా MAHOFIN ద్వారా అయ్యే ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించిన తర్వాత పేర్కొన్న తనఖా రీడీమ్ చేయబడుతుందని మీరు గమనించాలి.

SARFAESI చట్టం యొక్క S- 13 (13)ప్రకారం, మీరు సెక్యూర్డ్ ప్రాపర్టీలను ఏ పద్ధతిలోనైనా అమ్మకం, లీజు లేదా మరే ఇతర పద్ధతిలో బదిలీ చేయకుండా మరియు/లేదా వ్యవహరించకుండా నిరోధించబడ్డారని గుర్తుంచుకోండి.

తేదీ: 15 ఫిబ్రవరి 2025
ప్రదేశం: తెలంగాణ

సం/-
అధీకృత అధికారి,
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్



## మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

MANAPPURAM HOME FINANCE LTD.

ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN : U65923K12010PICO39179

రిజిష్టర్డ్ కార్యాలయం: IV/470A (OLD) W/638A (కొత్త) మణప్పురం హౌస్ వలపాడ్ త్రిస్సూర్, కేరళ 680567
కార్పొరేట్ కార్యాలయం: మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, మూడవ అంతస్తు, యూనిట్ నం. 301 నుండి 315, ఎ వింగ్, 'కనాకియ వాల్ స్ట్రీట్', అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబై-400093, మహారాష్ట్ర. ఫోన్ నంబర్: 022-66211000, వెబ్ సైట్: www.manappuramhomefin.com

### డిమాండ్ నోటీసు

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, IV/470A (పాతది) w/638A (కొత్తది), మణప్పురం హౌస్, వలపాడ్, త్రిస్సూర్, కేరళ-680567లో మా రిజిస్టర్డ్ కార్యాలయం మరియు భారతదేశంలోని వివిధ ప్రదేశాలలో శాఖలు (ఇకపై "MAHOFIN" సూచించబడతాయి) కంపెనీల చట్టం, 1956 క్రింద నమోదు చేయబడిన కంపెనీ మరియు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (ఇకపై చట్టంగా సూచిస్తారు) సెక్షన్ 2లోని సబ్-సెక్షన్ (1) యొక్క క్లాజ్ (m) యొక్క సబ్-క్లాజ్ (iv) ప్రకారం ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్. నోటిఫికేషన్ నంబర్ S.O 3466 (E) తేదీ 18 డిసెంబర్, 2015 భారత ప్రభుత్వం, ఆర్థిక సేవల విభాగం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ జారీ చేసిన ప్రకారం నిర్మాణం కోసం రుణాలను అడ్వాన్సింగ్ చేసే వ్యాపారాన్ని మరియు / లేదా నివాస గృహాల కొనుగోలు నిర్వహిస్తోంది మరియు దిగువ పేర్కొన్న చార్ట్‌లోని కాలమ్ నం. 2లో పేర్కొన్న విధంగా రుణగ్రహీత / సహ-రుణగ్రహీతలు MAHOFIN నుండి రుణం పొందారు మరియు MAHOFN సెక్యూర్డ్ క్రెడిటార్ అయినందున SARFAESI చట్టం ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 2తో చదవబడిన ఈ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద అందించబడిన అధికారాలను ఉపయోగించడం ద్వారా ఈ క్రింద పేర్కొన్న విధంగా రుణగ్రహీతలు / సహ-రుణగ్రహీతలను పిలుస్తూ, నోటీసులలో పేర్కొన్న మొత్తాన్ని తదుపరి వడ్డీతో నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు తిరిగి చెల్లించమని డిమాండ్ నోటీసు జారీ చేయడం జరిగింది. కానీ వివిధ కారణాల వల్ల వారిలో కొందరికి నోటీసులు అందజేయబడలేదు. దానితో పాటు క్రింద పేర్కొనబడిన రుణగ్రహీతల సమాచారం యొక్క ప్రయోజనాల కోసం, ఈ పబ్లిక్ నోటీసు ద్వారా చెప్పబడిన రుణగ్రహీతలకు తెలియజేయబడుతోంది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీత పేరు/LAN/ బ్రాంచ్ | ఇంట్రెస్ట్ క్రియేట్ చేయబడిన సెక్యూర్డ్ అసెట్‌కు సంబంధించి వివరణ | NPA తేదీ | నోటీసు పంపిన తేదీ & బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1 | భుక్యా మంజుల భుక్యా జీవన్ **/MHL01110029553/** తిరుమల Talies X Road | ఇం.నం.3-7, మొత్తం ప్లాట్ ఏరియా 240.15 చ.గజాలు, పెద్దమ్మకాడి తండా, సికింద్రాపూర్ విలేజ్, గ్రామపంచాయతీ దగ్గర, భీమ్‌గళ్ మండలం, పి.ఓ. సికింద్రాపూర్ బిఓ, జిల్లా-నిజామాబాద్. తెలంగాణ, పిన్: 503307. తూర్పు-జిపి రోడ్, పడమర- భుక్యా విఠల్ ఓపెన్ ప్లేస్, దక్షిణం: -భుక్యా మహిపాల్ ఇల్లు & ఓపెన్ ప్లేస్ ఉత్తరం- భుక్యా సంతోష్ ఇల్లు & ఓపెన్ ఓపెన్ ప్లేస్. | 08-01-2025 | 11-01-2025 & రూ. 335478/- |

అందువల్ల, పైన పేర్కొన్న విధంగా రుణగ్రహీతలు / సహ-రుణగ్రహీతలకు ఈ నోటీసు ప్రచురించబడిన 60 రోజులలోపు సంబంధిత రుణగ్రహీత / సహ-రుణగ్రహీతకు సంబంధించి, పైన చూపిన విధంగా బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా వారిని కోరడం జరుగుతుంది.సంబంధిత రుణగ్రహీత/సహ-రుణగ్రహీత తదుపరి వడ్డీతో పాటు బకాయి మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైతే, పైన వివరించిన విధంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ అమలు చేయడం కోసం u/s 13(4)ని MAHOFIN పైన వివరించిన ఆస్తులపై చర్యలు తీసుకోవలసి ఉంటుంది. కింద సూచించిన విధంగా ఇతర పద్ధతులలో నోటీసు సేవ కోసం కూడా తదుపరి చర్యలు తీసుకోబడుతున్నాయి. SARFAESI చట్టంలోని సెక్షన్ 13(8)లో పబ్లిక్ వేలం లేదా ప్రైవేట్ ఒప్పందం ద్వారా బదిలీ చేయడానికి నోటీసును ప్రచురించే తేదీకి ముందు ఏ సమయంలోనైనా MAHOFIN ద్వారా అయ్యే ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించిన తర్వాత పేర్కొన్న తనఖా రీడీమ్ చేయబడుతుందని మీరు గమనించాలి.

SARFAESI చట్టం యొక్క S- 13 (13)ప్రకారం, మీరు సెక్యూర్డ్ ప్రాపర్టీలను ఏ పద్ధతిలోనైనా అమ్మకం, లీజు లేదా మరే ఇతర పద్ధతిలో బదిలీ చేయకుండా మరియు/లేదా వ్యవహరించకుండా నిరోధించబడ్డారని గుర్తుంచుకోండి.

తేదీ: 15 ఫిబ్రవరి 2025
ప్రదేశం: తెలంగాణ

సం/-
అధీకృత అధికారి,
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్



## డెక్కన్ హెల్త్ కేర్ లిమిటెడ్

Deccan Healthcare Limited StayWoW

6-3-347/17/5/A1బ్యాక్ పొజిషన్, ద్వారకాపురి కాలనీ, పంజాగుట్ట, హైదరాబాద్ తెలంగాణ-500082
CIN L72200TG1996PLCO24351 • ఇమెయిల్: mailto@deccanhealthcare.co.in • వెబ్‌సైట్: ww.deccanhealthcare.co.in

డిసెంబర్ 31, 2024తో ముగిసిన త్రైమాసికంలో ఆడిట్ చేయని కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల ప్రకటన (EPS మినహా రూ.లక్షల్లో)

| క్ర. సం. | వివరాలు | త్రైమాసిక ముగింపు | | | సంవత్సర ముగింపు |
|---|---|---|---|---|---|
| | సంవత్సర ముగింపు | 31.12.2024 ఆడిట్ చేయని | 30.09.2024 ఆడిట్ చేసిన | 31.12.2023 ఆడిట్ చేయని | 31.03.2024 ఆడిట్ చేసిన |
| 1 | కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం | 2,042.88 | 1,882.19 | 1,534.34 | 5,974.36 |
| 2 | కాలానికి నికర లాభం / (నష్టం) (పన్నుకు ముందు మినహాయింపదగిన మరియు / లేదా అసాధారణ అంశాలు) | 19.93 | 70.96 | 78.58 | 221.38 |
| 3 | పన్నుకు ముందు కాలానికి నికర లాభం / (నష్టం) (మినహాయింపదగిన మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత) | 19.93 | 70.96 | 78.58 | 221.38 |
| 4 | పన్ను తర్వాత కాలానికి నికర లాభం / (నష్టం) (మినహాయింపదగిన అసాధారణ మరియు / లేదా అసాధారణ అంశాలు) | 14.43 | 52.85 | 52.52 | 149.26 |
| 5 | ఈ కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం [ఆ కాలానికి లాభం / (నష్టం) (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తర్వాత) | 14.41 | 52.82 | 50.95 | 149.18 |
| 6 | చెల్లించిన షేర్ క్యాపిటల్ | 2,266.58 | 2,098.05 | 2,037.62 | 2,037.62 |
| 7 | రిజర్వులు (రీవాల్యుయేషన్ రిజర్వులు మినహా) గత సంవత్సరం ఆడిట్ చేయబడిన బ్యాలెన్స్ షీట్‌లో చూపిన విధంగా | ----- | ----- | ----- | 7,653.82 |
| 8 | ఒక్కో షేరుకు సంపాదన (త్రైమాసికం / సంవత్సరం / ముగిసిన కాలానికి వార్షికం కాదు) | | | | |
| | ఎ: బేసిక్ | 0.07 | 0.26 | 0.29 | 0.80 |
| | బి: డైల్యూటెడ్ | 0.06 | 0.21 | 0.29 | 0.80 |

గమనిక: (1) పైన పేర్కొన్నది SEBI (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) నిబంధనలు, 2015 యొక్క రెగ్యులేషన్ 33 ప్రకారం స్టాక్ ఎక్స్ఛేంజీలతో డిసెంబర్ 31, 2024తో ముగిసిన త్రైమాసికానికి సంబంధించిన ఆడిట్ చేయని కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్ యొక్క సంగ్రహం. డిసెంబర్ 31, 2024తో ముగిసిన త్రైమాసికంలో ఆడిట్ చేయని కన్సాలిడేటెడ్ ఫైనాన్షియల్ ఫలితాల ఫార్మాట్ స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ అంటే **www.bseindia.com** మరియు కంపెనీ వెబ్‌సైట్ అంటే **www.deccanhealthcare.co.in**లో అందుబాటులో ఉంది. (2) ఈ కన్సాలిడేటెడ్ ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలను ఆడిట్ కమిటీ ఫిబ్రవరి 14, 2025న ముగిసిన సమావేశంలో సమీక్షించింది మరియు ఫిబ్రవరి 14, 2025న జరిగిన డైరెక్టర్ల బోర్డు సమావేశంలో ఆమోదించింది.

స్వతంత్ర ప్రాతిపదికన ఆర్థిక ఫలితాల యొక్క ముఖ్య సంఖ్యలు (రూ.లక్షల్లో)

| క్ర. సం. | వివరాలు | త్రైమాసిక ముగింపు | | | సంవత్సర ముగింపు |
|---|---|---|---|---|---|
| | | 31.12.2024 ఆడిట్ చేయని | 30.09.2024 ఆడిట్ చేసిన | 31.12.2023 ఆడిట్ చేయని | 31.03.2024 ఆడిట్ చేసిన |
| 1 | టర్నోవర్ | 2042.88 | 1882.08 | 1534.31 | 5,972.89 |
| 2 | పన్నుకు ముందు లాభం / నష్టం | 21.07 | 71.84 | 82.10 | 224.29 |
| 3 | పన్ను తర్వాత లాభం / నష్టం | 15.57 | 53.73 | 55.07 | 152.17 |

ప్రదేశం : హైదరాబాద్
తేది : 14.02.2025

డెక్కన్ హెల్త్ కేర్ లిమిటెడ్ కోసం
సం/- డా. మింటో పి గుప్తా - మేనేజింగ్ డైరెక్టర్ - DIN: 00843784



## ఆంధ్ర ప్రదేశ్ టన్నేరీస్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: లెదర్ కాంప్లెక్స్ ఏరియా, నెల్లిమర్ల, విజయనగరం జిల్లా, ఆంధ్రప్రదేశ్-535217
CIN: L19110AP1974PLC001711, Email:csaptl12@gmail.com
ఫోన్ నం. టెలి నం: 022-24934923, ఫ్యాక్స్ నం: 022-24934924, వెబ్‌సైట్: www.aptl.net.in

31.12.2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాల ప్రకటన యొక్క సంగ్రహం

స్టాండ్ అలోన్ ఫలితాలు: [రూ. లక్షల్లో EPS కాకుండా ]

| | | త్రైమాసిక ముగింపు | | | ఇయర్ టు డేట్ | | సంవత్సర ముగింపు |
|---|---|---|---|---|---|---|---|
| | | 31-Dec-24 (ఆడిట్ చేయని) | 30-Sep-24 (ఆడిట్ చేయని) | 31-Dec-23 (ఆడిట్ చేయని) | 31-Dec-24 (ఆడిట్ చేయని) | 31-Dec-23 (ఆడిట్ చేయని) | 31-Mar-24 (ఆడిట్ చేసిన) |
| 1 | కార్యకలాపాల ద్వారా మొత్తం ఆదాయం (నికరం) | 0.50 | 1.00 | - | 1.50 | - | 1.00 |
| 2 | పన్ను తర్వాత కాలానికి నికర లాభం /(నష్టం) (అసాధారణమైన మరియు/లేదా అసాధారణ అంశాల తర్వాత#) | (2.48) | (9.58) | (6.65) | (14.64) | (19.48) | (27.13) |
| 3 | ఆ కాలానికి పన్ను తర్వాత మొత్తం [సమగ్ర ఆదాయం (పన్ను తర్వాత) కాలానికి లాభం/(నష్టం) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తర్వాత)] | (2.48) | (9.58) | (6.65) | (14.64) | (19.48) | (27.13) |
| 4 | చెల్లించిన ఈక్విటీ షేర్ క్యాపిటల్ (ఒక్కొక్కటి ముఖ విలువ రూ. 10/-) | 220.84 | 220.84 | 220.84 | 220.84 | 220.84 | 220.84 |
| 5 | రిజర్వులు (రీవాల్యుయేషన్ రిజర్వ్ మినహా). గత సంవత్సరం ఆడిట్ చేయబడిన బ్యాలెన్స్ షీట్‌లో చూపిన విధంగా | (1493.02) | (1490.54) | (1470.73) | (1493.02) | (1470.73) | (1478.38) |
| 6. | ఒక్కో షేరుకు ఆదాయం (ఒక్కొక్కటి రూ. 10/-) (కొనసాగించే మరియు డిస్‌కంటిన్యూయిడ్ కార్యకలాపాల కోసం) (వార్షికమైనది కాదు) (ఎ) బేసిక్ (బి) డైల్యూటెడ్ | (0.11) | (0.43) | (0.30) | (0.66) | (0.88) | (1.23) |

గమనిక:
1. పై ఫలితాన్ని ఆడిట్ కమిటీ సమీక్షించింది మరియు 14 ఫిబ్రవరి 2025న జరిగిన సమావేశంలో డైరెక్టర్ల బోర్డు ఆమోదించింది
2. పైన పేర్కొన్నది SEBI (లిస్టింగ్ మరియు ఇతర డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 ప్రకారం స్టాక్ ఎక్స్ఛేంజీలకు దాఖలు చేసిన త్రైమాసిక/వార్షిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారం. త్రైమాసిక/ వార్షిక ఆర్థిక ఫలితాల పూర్తి ఫార్మాట్ స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్లలో (www.bseindia.com)అందుబాటులో ఉంది.

బోర్డు ఆర్డర్ ద్వారా
ఆంధ్ర ప్రదేశ్ టన్నేరీస్ లిమిటెడ్ కోసం

సం/-
నరసింహ రెడ్డి అక్కినేని
హోల్‌టైం డైరెక్టర్ అండ్ సిఎఫ్ఓ
DIN No. 09435476

ప్రదేశం: ముంబయి
తేదీ: 14 ఫిబ్రవరి 2025

## తారా కళాశాలలో పుల్వామా అమరవీరులకు నివాళి



సాక్ష్యం న్యూస్ సంగారెడ్డి జిల్లా సంగారెడ్డిలో తారా ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాలు ఎన్సిసి మరియు జువాలజీ విభాగాల ఆధ్వర్యంలో అమరవీరుల దినోత్స వాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు. 2019 ఫిబ్రవరి 14న కేంద్ర రిజర్వు బలగాలపై జై సే ఈ మహమ్మద్ అనే టెర్రరిస్ట్ గ్రూపు జరిపిన దాడిలో 40 మంది జవాన్లు వీరమరణాన్ని పొందడం జరిగిందని ఆ దాడిని ఖండిస్తూ అమరవీరులకు కళాశాలలో శ్రద్ధాంజలిని ఘటించడం జరిగిందని ప్రిన్సిపల్ తెలిపినారు. అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించే సందర్భాన్ని పురస్కరించుకొని ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ దాటికి ప్రతిగా ఫిబ్రవరి 26 న భారత వాయు సైన్యము బాలాకోట్ ఎయిర్ స్టైల్ ని నిర్వహించిందని అందులో వందల మంది తీవ్రవాదులు చనిపోయినారని తెలిపినారు. ప్రస్తుతం ప్రపంచంలో అతి శక్తివంతమైన సైనిక బలగాలను కలిగిన దేశాలలో భారతదేశం ఒకటని భవిష్యత్తులో భారతదేశంపై ఏ దేశము కూడా దాడి చేసే సాహసము చేసే స్థితిలో లేవని తెలిపినారు. ప్రస్తుతం ప్రపంచంలోనే దేశ రక్షణ వ్యవస్థ పటిష్టంగా ఉన్న దేశాలలో భారతదేశం ముందు స్థానంలో ఉంటుందని భారత సైనికులు ఎల్లవేళలా భారత మాతను కాపాడుతూ ఉంటారని ఈ భారత భూమిపై జన్మించడం మన పూర్వజన్మ సుకృతమని తెలిపినారు.

ఈ కార్యక్రమంలో ఎన్సిసి అధికారి డాక్టర్ విజ య, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ సదయకుమార్, అధ్యాపకులు డాక్టర్ విజయ, డాక్టర్ సుచిత్ర సింగ్, డాక్టర్ సుజాత, డాక్టర్ సరోజినీ, డాక్టర్ కొండయ్య, కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కామరాజ్ ఇతర అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## సదాశివపేట మండలంలో ఎంఆర్ఎఫ్ కార్మికులు నిరసన



సాక్ష్యం న్యూస్ (సదాశివపేట ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం ఎంఆర్ఎఫ్ కార్మికుల శాశ్వత ఉపాధి సమస్యపై ఆవేదనను వ్యక్తం చేశారు ఎంఆర్ఎఫ్ అంకెనపల్లి ప్లాంట్ లో ని కార్మికులు డిఆర్డిఏ ద్వారా రిక్రూట్ జరిగి మూడేళ్ల పాటు రెగ్యులర్ విధులు నిర్వహించినప్పటికీ వారిని శాశ్వత ఉద్యోగులుగా తిరస్కరించడం ద్వారా యజమాన్యం కార్మికులను దోపిడి చేస్తుందని కార్మికులు వాపోతున్నారు సుమారు 300 మంది కార్మికులు కంపెనీ యజమాన్యంవైఖరిని పర్మనెంట్ చూస్తానని నాలుగు సంవత్సరాలు కార్మికులకు ఎలాంటి స్పందించడం లేదు కార్మికులు వ్యతిరేకంగా నిరాసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాణిక్ రావు సిఐటి నాయకులు ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భారతరత్న అంబేద్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న బహుజన మేధావి డాక్టర్ ఏకుల రాజారావు



దేవరకొండ: చందంపేట; ఫిబ్రవరి 14 (సాక్ష్యం) దేవరకొండ నియోజకవర్గం చందంపేట మండలం కేంద్రంలో శుక్రవారం అంబేద్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న బహుజన మేధావి డాక్టర్ ఏకుల రాజారావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం మాట్లాడుతూ ప్రపంచ మేధావి, నవభారత నిర్మాత, భారతదేశ దిక్సూచి, సబండ వర్గాల ఆశాజ్యోతి ఆర్థిక, రాజకీయ, స్వేచ్ఛ, సమానత్వ, అసమానతలు లేని సమాజాన్ని నిర్మించాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పిన మాటల్ని గుర్తు చేశారు ప్రపంచంలోని దేశాలన్నీ అంబేద్కర్ యొక్క మేధాశక్తిని గుర్తించి ఆయా దేశాలలో అంబేద్కర్ జన్మదినం పురస్కరించుకొని ఏప్రిల్ 14 ను నాలెడ్జ్ డేగా ప్రకటించుకున్నారు అని అన్నారు మనువాద రాజకీయాలు చేస్తున్నటువంటి రాజకీయ నాయకులు రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు చేస్తున్నారన్నారు ఈ దేశంలో ఉన్న ప్రజలందరూ భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని ప్రజల్ని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు డివిజన్ అధ్యక్షులు ఏకుల సురేష్ మాల మహానాడు దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు బోయిని చంద్రమౌళి ప్రధాన కార్యదర్శి మెడ సైదులు మేడిపల్లి శేఖర్ చేపూరి మురళి బహుజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## విద్యార్థులపై ప్రైవేటు స్కూళ్ల అరాచకాలను ఆపాలి



* ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సిహెచ్ అశోక్ హెచ్చరిక..

నారాయణఖేడ్ ఫిబ్రవరి 14(సాక్ష్యం న్యూస్ ) సంగారెడ్డి జిల్లాలోని ప్రవేట్ పాఠశాలలు విద్యార్థులపై అరాచకలను ఆపాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సిహెచ్ అశోక్ డిమాండ్ చేశారు ప్రవేట్ పాఠశాల యజమాన్యం విద్యార్థులకు మానసికంగా ఒత్తిడిని గురి చేస్తున్నారు ఫీజుల విషయంలో ప్రత్యేకంగా విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడాలి కానీ విద్యార్థులకు ఇబ్బంది పెడుతున్నారు వాళ్లకు మానసికంగా ఒత్తిడిని పెంచుతున్నారు ఫీజులు కట్టకపోతే ఎండలో నిలబెడుతూ స్కూల్ నుంచి బయటకు పంపిస్తున్నారు ఇలా జరిగితే ఏ ఎస్ ఎఫ్ గా మేము స్కూల్ పై ప్రత్యేక దాడులకు వెనుకాడబోమని ఆయన మండిపడ్డారు లేదు అంటే స్కూల్ యాజమాన్యం అడ్మిషన్ కి ముందే మీ పిల్లల్ని పీస్ కట్టకపోతే బయట కూర్చోబెడతాం ఎగ్జామ్ రాయనీయం మానసికంగా ఒత్తిడి చేస్తాం అని ముందే వాళ్ల పేరెంట్స్ కు తెలియజేయాలి అడ్మిషన్ అప్పుడు రకరకాల మాటలు చెబుతూ కార్పొరేట్ సాయి విద్యను అందిస్తామని ఎన్నో మాయ మాటలు చెబుతూ అడ్మిషన్ తీసుకుంటారు తర్వాత టార్చర్ పెడతారు అని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు నిఖిల్ అఖిల్ ప్రవీణ్ వరుణ్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు..

## ఇసుక దోపిడీ



దేవరకొండ; ఫిబ్రవరి 14 (సాక్ష్యం) దేవరకొండ నియోజకవర్గం ఇసుక రావాన సాగుతుంది. అక్రమార్కులు అధికారుల కళ్ళు గప్పి అర్ధరాత్రి . తెల్లవారుజాము వేళల్లో ట్రాక్టర్లలలో తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. నెంబర్ ప్లేట్ లేని ట్రాక్టర్లను మైనర్లు నడుపుతున్నడంతో రహదారిపై ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. స్థానిక రాజకీయ నాయకుల పేర్లు చెప్పి తప్పించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికా రులు స్పందించి ఇసుక దోపిడి అరికట్టాలని. ప్రజలు కోరుకుంటున్నారు.

## డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన దేవరకొండ ఎమ్మెల్యే



దేవరకొండ: చందంపేట; ఫిబ్రవరి 14 (సాక్ష్యం) చందంపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన భారత రత్న డాక్టర్. బి ఆర్. అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై,డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రజా ప్రతినిధులు,యువకులతో కలసి ఆవిష్కరించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ.అంబేద్కర్ తండ్రికి వచ్చిన చిన్న ఆలోచన ఆయనను ప్రపంచ జ్ఞానిగా తీర్చిదిద్దిందని తెలిపారు.అణచివేత, చిన్నచూపునకు గురైనా అంబేద్కర్ ప్రపంచ దేశాలకు వెళ్లి ఎవరూ సాధించలేని ఉన్నత చదువులు చదివి భారత దేశానికి వచ్చి రాజ్యాంగాన్ని రచించి అన్ని వర్గాల మన్ననలు పొందారన్నారు.ఏ వర్గమైనా అంబేద్కర్ జీవిత పాఠాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఈ దేశంలో ప్రతి వారికి కావాల్సిన వ్యక్తి అంబేద్కర్ అని, ఒక వర్గం, కులానికి కాదని, అందరి కోసం రాజ్యాంగాన్ని రచించిన మహా మేధావని వారి సేవలను కొనియాడారు. బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా మాత్రమే కాకుండా, సామాజిక సమానత్వం . సామాజిక న్యాయం కోసం అహర్నిశలు కృషి చేసిన మహానుభావుడని పేర్కొన్నారు. ఆయన రచించిన రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ సమాన హక్కులను అందించడంలో కీలక పాత్ర పోషించిందని అన్నారు..అంబేద్కర్ చేసిన నిరంతర ప్రయత్నాల వల్ల దేశంలో బడుగు, బలహీన వర్గాల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని వివరించారు. డాక్టర్ అంబేద్కర్ జీవితం ప్రతి పౌరుడికి స్ఫూర్తిదాయకమని, నేటి యువత ఆయన త్యాగాలను స్మరించి సమాజం కోసం పాటుపడాలని సూచించారు. ఆయన చూపించిన మార్గం దేశ అభివృద్ధికి మార్గదర్శకమని అన్నారు..ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, కొంద్ర శ్రీశైలం యాదవ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ స్థాయిలో సిటి ఆప్టికల్స్ ప్రారంభం



కోదాడ ఫిబ్రవరి 14 (సాక్ష్యం) కోదాడలో సిటి ఆప్టికల్స్ మల్టీ బ్రాండ్ ఆప్టికల్ స్టోర్ ను శుక్రవారం డాక్టర్ జాస్తి సుబ్బారావు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ స్థాయిలో కోదాడ ప్రాంత ప్రజలకు రేబాన్,క్రిజాల్,ఓటు, ఫాస్ట్రాక్ తదితర అంతర్జాతీయ కళ్ల జోళ్ళ బ్రాండ్ లు అందుబాటులో తెచ్చినందుకు అభినందనలు తెలిపారు. హుజూర్ నగర్ రోడ్డు లో తమ సొంత భవనంలోని కె.కె.ప్లాజాలో షేక్ కరీం & ఖాసీం బ్రదర్స్ ఆధ్వర్యంలో మల్టీ బ్రాండ్ ఆప్టికల్ స్టోర్ లో అన్ని రకాల కళ్ళ జోళ్ళను అతి తక్కువ ధరలకు అందించే ఉద్దేశంతో సిటీ ఆప్టికల్స్ ను ఏర్పాటు చేయడం మంచి పరిణామం అన్నారు.కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్, లెఫ్ట్ కెనాల్ మాజీ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మి నారాయణ రెడ్డి, కోదాడ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, వీరారెడ్డి, బైరు భాస్కర్ గౌడ్, ఉట్కూరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పుల్వామా అమరులకు ఘన నివాళులు



చిట్యాల ఫిబ్రవరి 14(సాక్ష్యం); ఫిబ్రవరి 14, 2019 రోజున జమ్మూ శ్రీనగర్ లోని పుల్వామా జిల్లాలో జరిగిన ఉగ్ర దాడిలో మరణిం చిన 40 మంది సైనికులకు నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ లోని ఆక్స్ఫర్డ్ స్కూల్ విద్యార్థులు, ఉపాద్యాయులు శుక్రవారం నివా ళులు అర్పించారు. వారిని స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌ నం పాటించారు. తమ ప్రాణాలను పణంగా పెట్టి దేశ రక్షణ కోసం నిరంతరం శ్రమించే సైనికులు నిజమైన దేశ భక్తులని, దేశం పట్ల భక్తి, ప్రేమ, అంకిత భావాన్ని ప్రతి విద్యార్థి పెంపొందిం చుకోవాలని స్కూల్ ప్రిన్సిపాల్ ఈ సందర్భంగా విద్యార్థులకు బోధించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల సిబ్బంది బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నమ్ముల ఆనంద కు మార్, పెద్ది పద్మ, షేక్ షమీం, ఏం ధనలక్ష్మి, ఎస్ జ్యోతి, పి స్వాతి, పి రమాదేవి, ఎన్ మాధవి, జుబేదా, కే మౌనిక, సిహెచ్ ప్రసన్న, ఎస్ కీర్తి, బి స్వప్న, జె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## దాస్ సేవాసమితి ఆధ్వర్యంలో మైక్ సెట్‌లు, ప్రింటర్లు అందజేత

చిట్యాల ఫిబ్రవరి 14(సాక్ష్యం); చిట్యాల మండలంలోని పలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలకు శుక్రవారం నాడు దాస్ సేవా సమితి హైదరాబాద్ సహకారంతో గుండ్రంపల్లి, వెలిమినేడు,ఏపూరు గ్రామలా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మైక్ సెట్ లను ప్రింటర్ లను ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ వెంకట్ రెడ్డి,వై నర్సిరెడ్డి కైజర్ సబిహ ఏపూర్ ఎమ్ పి ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజయ్య లకు అందజేశారు అనంతరము పలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ దాస్ సేవా సమితి సేవలను అభినందించడం జరిగింది.

## వారిజాల వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన: సివిల్ జడ్జి శ్రీదేవి

నార్కట్ పల్లి ఫిబ్రవరి 14(సాక్ష్యం); నార్కట్ పల్లి మండలం గోపలాయపల్లి శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి క్షేత్రాన్ని చిట్యాలకు చెందిన సీనియర్ సివిల్ జడ్జి, రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికారి పొన్న శ్రీదేవి శుక్రవారం సందర్శించారు. భర్త కేమ రామ కిషన్ తో కలిసి ఆమె ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, భక్తులు, అర్చకులతో జడ్జి దంపతులు పల్లకి సేవలో పాల్గొన్నారు. ముందుగా ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి, చిట్యాల కనకదుర్గ దేవాలయ కమిటీ డైరెక్టర్ గంజి వెంకటేశం, యేళ్ళ వెంకన్న పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. మంత్రోచ్ఛారణల మధ్య వేద పండితులు ఆశీర్వచనం అందించారు. అర్చకులు, దేవాలయ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జడ్జి రాక సందర్భంగా గుట్టపై పోలీసులు భద్రతను ఏర్పాటు చేశారు.

## నిశ్చితార్థ వేడుకకు హాజరైన శాసనమండలి చైర్మన్: గుత్తా



చిట్యాల ఫిబ్రవరి 14(సాక్ష్యం); చిట్యాల పట్టణంలో న్యూ వివేరా హోటల్ లో శుక్రవారం నాడు జరిగిన తెరట్టుపల్లి హనుమంతు కూతురి నిశ్చితార్థ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం, తెలంగాణ డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా మిత్ రెడ్డి.ఈ కార్యక్రమంలో దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ,నర్రా మోహన్ రెడ్డి, పందిరి శ్రీనివాస్,గుత్తా యువసేన అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు,ఎద్దులపూరి కృష్ణ,ఉప్పల్ రెడ్డి,శీలా సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవోపేతంగా హనుమంత సేవ

* వారిజాల వేణుగోపాలస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

నార్కట్ పల్లి ఫిబ్రవరి 14(సాక్ష్యం); శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది ఉత్సవాలలో భాగంగా శుక్రవారం నాడు స్వామి వారి నిత్య కైంకర్యాలు కొనసాగుతూ హనుమంత సేవ అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది భక్తులు గోవింద నామస్మరణ చేస్తూ స్వామి అమ్మవార్లను కొలిచారు. ఆలయ ధర్మకర్త వ్యవస్థాపక చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి,ఆలయ అధికారి కే భాస్కర్ ఆధ్వర్యంలో అర్చకుల శాస్త్రోక్తంగా బ్రహ్మోత్సవాలను నిర్వహించడం జరుగుతుంది శాస్త్రోక్తంగా ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆలయ అధికారులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## లోకల్ బాడీ ఎలక్షన్ లలో సిపిఐ పోటీ చేస్తుంది




సాక్ష్యం న్యూస్ (సదాశివపేట ప్రతినిధి) సంగారెడ్డి జిల్లాసదాశివపేట మండలంలో త్వరలో జరిగే స్థానిక గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటీసీ ఎన్నికల్లో సంగారెడ్డి నియోజకవర్గం లో పార్టీ బలంగా ఉన్న చోట అభ్యర్థులు పోటీ లో ఉంటారని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు షఫీ అహ్మద్ అన్నారు. శుక్రవారం సదాశివ పేట లోనీ సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు షఫీ అహ్మద్ మాట్లాడు తూ ర్యాశన రేషన్ కార్డ్ ల కోసమ్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన లో దర్ఖఖాస్తులు తీసుకొని, మొన్న మల్లి ప్రజలనుండి రేషన్ కార్డు లకు దరఖాస్తులు స్వీకరించి ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం సరయింది కాదన్నారు. మల్లీ ఇప్పుడు మీ సేవా లో రేషన్ కార్డు అప్లికేషన్స్ మల్లీ పెట్టాలని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు తాజుద్దీన్, యాదమ్మ రమేష్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠాలు బోధించిన న్యాయవాది, రిటైర్డ్ మండల విద్యాధికారి అంజయ్య



సాక్ష్యం న్యూస్ (సదాశివపేట ప్రతినిధి) సంగారెడ్డి సంగారెడ్డి జిల్లా పోతిరెడ్డిపల్లిచౌరస్తా ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి విద్యార్థులకు డి అంజయ్య న్యాయవాది మరియు రిటైర్డ్ మండల విద్యాధికారి విద్యార్థులకు పాఠాలు చెప్పారు. విద్యార్థుల ఆర్థిక సామాజిక విషయాలు తెలుసుకొని విద్యార్థులకు చదువు విలువ తెలిపి ఉన్నత స్థానంలోకి రావాలి అని తెలిపారు. విద్యార్థులకు తెలుగు, గణితం బోధించారు. ఐదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు 90% తల్లిదండ్రులు పేద వారే మేస్త్రీలు, ఇండ్లలో పని చేయడం, కంపెనీలో పని చేయడం, వాచ్మెన్ గా చేస్తున్నారు. ఉపాధ్యాయులు బోధించిన విషయాలు రోజు బాగా చదివి ఉన్నత స్థానంలోకి వచ్చి సమాజానికి సేవలు అందించాలని డి అంజయ్య తెలిపారు. 29 సంవత్సరాలు ఉపాధ్యాయునిగా, ప్రధానోపాధ్యాయులుగా, మండల విద్యాధికారిగా సేవలందించి గత సంవత్సరం మే 31న రిటైర్డ్ కావడం జరిగింది. గత నెల నుండి సంగారెడ్డి బార్ అసోసియేషన్ లో సభ్యత్వం తీసుకొని న్యాయవాదిగా కొనసాగుతున్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మండల విద్యాధికారి విద్యాసాగర్ పోతిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడలతో శారీరక దృఢత్వం మానసిక వికాసం



కోదాడ ఫిబ్రవరి14 (సాక్ష్యం) క్రీడలతో శారీరక దృఢత్వం మానసిక ఉల్లాసం కలుగుతాయని కోదాడ రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ మండలంలోని నల్లబండగూడెం లింగమంతుల జాతర సందర్భంగా స్థానిక యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ క్రీడాకారులలో ఉన్న ప్రతిభాను వెలికి తీయడానికి క్రీడా పోటీలు దోహదం చేస్తాయన్నారు౦ మాజీ సర్పంచ్ ఎర్రమల సుశీల బెంజిమెన్, మాజీ ఎంపీటీసీ ఎర్రమల క్రాంతికుమార్, అల్స్ గాని శరభయ్య శరవయ్య ముంద్ర రంగారావు, మేకల ప్రతాప్, ముంద్ర శివరామకృష్ణ ,మాజీఉపసర్పంచ్ కొల్లూరి రామారావు, నేలవెల్లి నారాయణరావు, బట్టు కోటేశ్వరావు గోసు గోపీనాథ్, కలకొండ నాగేశ్వరరావు, ఎర్రమల శ్రీను పాల్గొన్నారు

## పార్టీ ఫిరాయింపు చట్టం చేసి అమలు చేయాలి



కోదాడ ఫిబ్రవరి 14 (సాక్ష్యం) ఎంపీటీసీ జడ్పిటిసి మున్సిపల్ ఎన్ని కలలో పార్టీ ప్రాతిపదికన గెలిచి మరో పార్టీలోకి మారితే వారి పై అనర్హత వేటు వేసే విధంగా రాష్ట్ర ప్రభు త్వం పార్టీ ఫిరా యింపుల నిరోధక చట్టం అమలు చే యాలని సామాజిక ఉద్యమ కారుడు సయ్యద్ బషీరుద్దీన్ కోరారు. శుక్రవారం ఆయన మా ట్లాడుతూ ప్రజలు స్థానిక సమస్యలు పరిష్కారానికి వారికి నచ్చిన నాయకుడిని ఎన్నుకుంటే వారిని మరచి వారి యొక్క స్వ లాభం కోసం పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతూ పంచాయ తీరాజ్ వ్యవ స్థను భ్రష్టు పట్టిస్తున్నారన్నారు. ఫిరాయింపు చట్టం అమలుచేసి ప్రజాస్వామ్యం కాపాడాలని కోరారు.

## పుల్వామా అమరులకు గ్రీన్ గ్రోవ్ విద్యార్థుల ఘన నివాళి



**చిట్యాల ఫిబ్రవరి 14(సాక్ష్యం);** నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో గ్రీన్ గ్రోవ్ విద్యార్థులు పుల్వామా అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. 2019 ఫిబ్రవరి 14న శత్రు దేశం తో పోరాడి భారత భూభాగ ఔన్నత్యాన్ని చాటించి అమరవీరులకు ప్రత్యేక నివాళులర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు భారత సైన్యం యొక్క గొప్పతనాన్ని చాటు చెప్పుకుంటూ వారికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భారత ప్రభుత్వం ఎలాంటి అధికారిక లాంచనాలతో భారత అమరులైన వీర సైనికులకు ఎలా గౌరవిస్తుందో విద్యార్థులకు వివరిస్తూ తోటి విద్యార్థులు తమ యొక్క ప్రతిభను ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి పాఠశాల ఏవో పోల గోవర్ధన్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.

## సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు ప్రకటించాలి

* సెలవుజాబితాలో చేర్పిస్తానని ప్రగల్భాలు పలికిన ఆదివాసి గిరిజన లంబాడీ ప్రజా ప్రతినిధులు ఎక్కడ?
* ధ్వజం ఎత్తిన డోర్నకల్ నియోజక వర్గ బహుజన్ సమాజ్ పార్టీ ఇన్చార్జి పార్వతి రమేష్ నాయక్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14 సాక్ష్యం న్యూస్:** తెలంగాణలో లంబాడీల ఓట్లతో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ లంబాడీ గిరిజనులను విస్మరించడం మనము గమనించవచ్చు ఎన్నో హామీలు ఇచ్చిన విధముగా సద్గురువు సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని నగరం నడిబొడ్డున పెడతాను అన్న రేవంత్ రెడ్డి దాని ఊసే లేక సెలవుల జాబితా లో ఆదివాసి గిరిజన లంబాడీల పండగలకు స్థానం కల్పిస్త అని ప్రగల్భాలు పలకడం ఇది వరకే మనం విని ఉన్నాము.కానీ ఆచరణలో ఈ హామీలు శూన్యం అని తెలిపోయాయి. దీనికి ఒక్క అడుగు ముందు వేసి డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామ చంద్రు నాయక్ ఖచ్చితముగా సద్గురువు సేవాలాల్ మహారాజ్ జయంతి ని సెలవుల జాబితాలో చేర్పిస్తాను గత సంవత్సరం పలు సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల వేదికల మీద ప్రగల్భాలు పలికిన విషయం మన అందరికి తెలిసిందే, పైగా సెలవుల జాబితాలో చేర్పించక పోగా గత ప్రభుత్వాల లాగ కనీసం ఆప్షనల్ హాలిడే కూడా ఇప్పించలేక పోయారు అని ఎద్దేవ చేశారు.కాంగ్రెస్ పార్టీ యొక్క మాటలు జూటా మాటలు అని వారి ఆరు గ్యారంటీ లో అల్లావుద్దీన్ అద్భుత దీపంలాంటి మాటలు అని వీరు అంత మాటల గారడి తో మన పేదలను మోసం చేసారు అని ఈ సందర్భముగా పార్వతి రమేష్ నాయక్ తెలియజేశారు.

## ఇసుక అక్రమ రవాణాపై ఉక్కు పాదం



* నియంత్రణకు పకడ్బందీ చర్యలు
* ఇసుక అక్రమ రవాణా పై నిరంతర పర్యవేక్షణ..
* నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు.
* ఏటూరు నాగారం ఎస్ఐ తాజుద్దీన్

**ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 14 (సాక్ష్యం):** ఇసుక అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపుతూ నియంత్రణకు పకడ్బందీ చర్యలుతీసుకుంటామని ఏటూరు నాగారం ఎస్ఐ తాజుద్దీన్ అన్నారు.ములుగు ఎస్పి డా. శబరీష్. పి ఐపీఎస్ ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు ఎస్ఐ తాజుద్దీన్ గారూ శుక్ర వారం రాత్రి అటవీ శాఖ కార్యాలయం చెక్ పోస్ట్ వద్ద పోలీసు సిబ్బంది తో నిఘా పటిష్టం చేసి ఇసుక అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపుతు. విస్తృతం గా తనిఖీ లు చేపట్టారు. ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాడం. జరుగుతుంది అన్నారు ములుగు జిల్లా పరిధిలో ఇసుక క్వారీల పై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.నిభందనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.క్వారీలో పనిచేసే సిబ్బంది ఎవరైనా ఎటువంటి అక్రమాలకు పాల్పడిన, జీరో బిల్లులు, డబుల్ ట్రిప్, అదనపు లోడ్, నకిలీ బిల్లులు, తప్పుడు వాహనంలో రవాణా, తప్పుడు గమ్యం స్దానం లాంటి ఉల్లంఘున లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. క్వారీలలో అలాగే ఇసుక తవ్వకం జరిపే అవకాశం ఉన్న నదులు, వాగుల వద్ద ఆకస్మిక తనిఖీలు, నిర్వహించడం జరుగుతుంది అన్నారు.ఎవరైనా అక్రమ రవాణాకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్దేశించిన ప్రాంతంలోనే రాయల్టీ రుసుము చెల్లించి ఇసుక తవ్వకాలు చేపట్టాలిని తెలిపారు.అక్రమ రవాణా పూర్తి స్థాయిలో నిర్మూలించడం లక్ష్యంగా చేసుకుని ముందుకు పోవడం జరుగుతుందని అన్నారు.అక్రమాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమాల్లో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మన మహబూబ్ నగర్ మహా నగరోత్సవం ప్రారంభం...

**స్టాల్స్,ఫన్ గేమ్స్,సాంస్కృతిక కార్యక్రమాలు**
**పట్టణ ప్రజల నుండి విశేష స్పందన**




**మహబూబ్ నగర్ ప్రతినిది సాక్ష్యం ఫిబ్రవరి 14:** మహబూబ్ నగర్ పట్టణం లో రెండు రోజుల పాటు నిర్వహించనున్న మన మహబూబ్ నగర్ మహా నగ రోత్సవంను మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి,జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తో కలిసి మహబూబ్ నగర్ పట్టణం లోని శిల్పారామం లో శుక్రవారం ప్రారంభించారు.మహబూబ్ నగర్ మున్సిపాలిటీ కార్పొరేషన్ గా ఏర్పాటు అయిన సందర్భంగా రెండు రోజుల పాటు మార్కెట్ స్టాల్ లు ఏర్పాటు,ప్రభుత్వ స్టాల్ లు,ఫన్ గేమ్స్,సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మార్కెట్ స్టాల్ లను మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస రెడ్డి,జిల్లా కలెక్టర్ విజయేం దిర బోయి లు పరిశీలించారు.తొలుత మున్సిపాలిటీ స్వచ్ఛ వాహనాలు ప్రారంభించారు.సాయంత్రం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఓపెన్ అడిగిరియం లో నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలను శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస రెడ్డి,జిల్లా కలెక్టర్ విజయేం దిర బోయి లు తిలకించారు.మహబూబ్ నగర్ పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.శాసన సభ్యులు యెన్నం శ్రీనివా సరెడ్డి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా మున్సిపాలిటీ గా ఉన్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కృషి తో మహబూబ్ నగర్ కార్పొరేషన్ గా ఏర్పాటు చేయడం జరిగింది. మహబూబ్ నగర్ కార్పొరేషన్ అభివృద్ధి చేసేందుకు అందరూ చేయూత నివ్వాలని అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నర్సింహ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విచారణ అధికారా ? భూ కబ్జా దారులకు సపోర్ట్ ఆ?

**బాల్కొండ ఫిబ్రవరి 14:-** పురాతన కట్టడాలు ఆక్రమణకు గురైతున్న కందకాలు, ఖిల్లా భూముల్ని విచారణ నిమిత్తం వచ్చిన అధికారి భూ కబ్జా దారుల ముందే "హల్ చల్" చేసిన సంఘటన వెలుగు లోకి వచ్చింది. నిజామాబాద్ జిల్లా బాల్కొండ లో అతి పురాతనమైన చరిత్ర గల ఖిల్లా ఉంది. బాల్కొండ లో ప్రభుత్వా,ఖిల్లా కందకం భుములన్ని భూ కబ్జా దారులు పూడ్చి వేస్తూ కబ్జాలు చేస్తున్నారని,పూర్వ కట్టడాల రక్షణ కోసం పర్యాటక కేంద్రంగా ప్రభుత్వం గుర్తించాలనే ఉద్దేశంతో అల్లకొండ ఖిల్లా పరిరక్షణ సమితిని 2020లో ఏర్పాటు చూసున్నారు.

ఇందులో భాగంగా బాల్కొండ ఖిల్లా కు సంబంది చిన భూమి ఎంత ఎకరాలు ? కందకాలు విస్తీర్ణం ఎంత ? ఖిల్లా పూర్వపు నక్ష వాటి వివరాలు కావాలని ఆర్.టీ. ఐ చట్టం ద్వారా పురావస్తు శాఖ వారికి అల్లకొండ ఖిల్లా పరిరక్షణ సమితి ద్వారా లేఖ వ్రాయగా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు కరీంనగర్ లో ఉన్న ప్రస్తుతం పని చేస్తున్న రీజినల్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్.సాగర్ వ్రాతపూర్వకంగా ముందస్తు సమాచారం లేకుండా గురువారం రోజు (13-02-25) ఉదయం 10:45 నిమిషాలకు బాల్కొండకు వచ్చి విచారణ చేస్తుండగా విలేకరులకు ఫోటోలు వీడియోలు తీయరాదని హుకుం జారీచేశారు. ఆ అధికారి ఖిల్లా వెళ్లే దారిలో మూలమలుపు వద్ద ఖిల్లా ప్రధాన ద్వారాన్ని ఆనుకొని 77 మీటర్ల దూరంలో భూ కబ్జా చేసి వెంచర్ చేయాగా సంబంధిత వారితో ఆ అధిరారి మాట్లాడినారు.సమితి సభ్యులు అధికారితో ఆర్.టీ. ఐ కింద అడిగింది ఏమిటి ? అని ప్రశ్నించగ అక్కడే ఉన్న ప్రజలు అధికారి తీరు ఏమి అర్థం కాలేదు. ఇది ఇలా ఉండగా సీనియర్ జర్నలిస్టు కలుగజేసుకొని రాష్ట్ర ఉన్నత అధికారి తో మాట్లాడాలని ఫోన్ నంబర్ ఇవ్వాలని విచారణ అధికారి తో కోరగా జరిగిన వివాదంతో విచారణ అధికారి తీరుపై జర్నలిస్టు ఫిర్యాదు చేయగా బాల్కొండ కు వచ్చిన అధికారిపై ఉన్నత అధికారుల తీవ్ర ఒత్తిడి తో అలా మాట్లాడి ఉండవచ్చని అన్నారు.ఇక వివాదం సద్దు మనగటంతో ఆర్.టీ. ఐ ఫిర్యాదు ప్రకారంగా విచారణ అధికారిని వెంట తీసుక వెల్లి ఆక్రమణకు గురైన నెహ్రూ నగర్ లో(బైపాస్ వద్ద) 30 మీటర్ల దూరంలో ఆనుకొని ఉన్న గుట్టల పై పూర్వం నిర్మించి ఉన్న భురుజుల తో పాటు ప్రక్కనే కింద ఉన్నటు వంటి కందకం పూడ్చివేసి ఇళ్లను నిర్మించిన వాటిని, ఆ తర్వాత తందకాన్ని జె.సి.బి తో పూడ్చి వేసి 10 పీట్ల పొడవుతో నాలుగు సిమెంట్ పైపులను కందకంలో వేసిన ప్రదేశాన్ని అధికారికి వివరించడం జరిగింది. మరో వైపు భూ కబ్జాదారులు భూములు అమ్మిన వారిని పిలిపించి వారి వద్ద ఉన్న రిజిస్ట్రేషన్ పట్టా నకల్లను అధికారికి చూపించడంతో ఎక్కడో ఉన్న పట్టా భూమికి "బై" నెంబర్లతో ఖిల్లా సంబంధించిన భూములపై రిజిస్ట్రేషన్ చేసుకున్నారని దీనికి పూర్తి బాధ్యులు రెవెన్యూ వాల్లెనా ? దీనిపై పూర్తి విచరణ చేయాల్సిందేనని ఖిల్లా పరిరక్షణ సమితి వారు అధికారులు వివరించారు దీంతో విచారణ అధికారి పట్టా భూముల నకళ్లను అధికారి తీసుకొని వెల్లి పోయారు.



**ఒకే శాఖదిపతులు ద్వందబి ప్రయమా?**

ఇది ఇలా ఉండగా బాల్కొండ ఖిల్లా కంధకాల కబ్జాల విషయమై తేది 06-06-2020 లో ప్రజా జ్యోతి దినపత్రికలో బాల్కొండ ఖిల్లలో అక్రమాల కబ్జా విషయమై కరీంనగర్ పురావస్తు శాఖ కు చెందిన మాజి సహాయ సంచాలకులు డా,,పీ.నాగరాజు బాల్కొండ ఖిల్లా ఆక్రమణకు గురైన కందకాలు ఖిల్లా భూముల్ని స్వయంగా తేది 17-06-2020 రోజు విచారణ చేసి లేఖ నం.27/ 2020,తేది 25-06- 2020.రిపోర్ట్ ను రాష్ట్ర పురావస్తు శాఖ హైదరాబాద్ గారికి ఇస్తూ దాని కాపీలను జిల్లా కలెక్టర్, మరియు బాల్కొండ గ్రామ పంచాయతీ గారికి పంపుతూ ఖిల్లా కు సంబందించిన కందకాలు ఖిల్లా భూములు ఆక్రమణకు గురైనాయని వీటిని సంరక్షించాలని ఖిల్లా కందకాల భూముల్లో లేదా ఖిల్లా భూముల్లో ఇంటి నిర్మాణాలు చేస్తే పురావస్తు
శాఖ కరీంనగర్ ద్వారా యన్. ఓ.సీ తీసుకున్న తర్వాతనే నిర్మాణాలు చెయ్యాలని ఇలా స్పష్టమైన ఆదేశాలు ఉంటే ఇవేవీ పట్టించు కోకుండా ప్రస్తుత పురావస్తు శాఖ కరీంనగర్ అసిస్టెంట్ డైరెక్టర్ యన్.సాగర్ 13-02-25) ఉద యం 10:45 బాల్కొండ కు వచ్చి భూ కబ్జా దారుల ముందే బాల్కొండ ఖిల్లా పరిరక్షణ సమితి బాధ్యులని తీవ్రంగా దూషించడం తో సమితి బద్యులు అవాక్కయ్యారు.

ఈ విషయం పై సీనియ ర్ జర్నలిస్టు సమితి బాధ్యుడు మరియు చరిత్ర కారులైన కంకనాల రాజేశ్వర్ బాల్కొండ కు వచ్చిన అధికారి తీరును నిరసించగా,పై అధికారి తీరును బాల్కొండ పౌరులు ప్రజలు తీవ్రంగా ఖండించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి




* అదనపు కలెక్టర్ డి.వేణు
* ఎం.సి.సి నిబంధనలను కట్టుదిట్టంగా పాటించాలి
* 36 పోలింగ్ కేంద్రాలలో పట్టభద్రుల ఎన్నికల, 14 పోలింగ్ కేంద్రాలలో ఉపాధ్యాయ ఎన్నికల నిర్వహణ
* ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటు
* ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్

**పెద్దపల్లి ప్రతినిధి , ఫిబ్రవరి 14, సాక్ష్యం:** ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసనమండలి స్థానాలకు ఎన్నికలు మన పెద్దపల్లి జిల్లాలో పారదర్శకంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.
ఈ నెల 27న జిల్లాలో నిర్వహించనున్న పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్ల పై సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో ప్రతి ఒక్కరికి అనుభవం ఉందని, ఎక్కడా తేలికగా తీసుకోకుండా ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. మన పెద్దపల్లి జిల్లాలో ఉపాధ్యాయుల కోసం 14 పోలింగ్ కేంద్రాలు, పట్టభద్రుల కోసం 36 పోలింగ్ కేంద్రాలను సిద్దం చేశామని, నిబంధనలు పాటిస్తూ పోలింగ్ సజావుగా జరపాలని అన్నారు.
నామినేషన్లు ఉపసంహరణ ముగిసిన తర్వాత ఉపాధ్యాయ పోటీలో 19 మంది అభ్యర్థులు , పట్టభద్రుల స్థానానికి 56 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని, వీటికి సంబంధించి బ్యాలెట్ పేపర్లు అవసరమైన మేర మనకు అందుబాటులోకి వస్తాయని అదనపు కలెక్టర్ తెలిపారు.జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ అధికారులకు అవసరమైన మొదటి దశ శిక్షణ అందించామని, శిక్షణకు గైర్హాజరైన సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని, రెండవ దశ శిక్షణ కార్యక్రమంలో అందరూ పాల్గొనేలా చూడాలని అదనపు కలెక్టర్ సూచించారు.ప్రతి పోలింగ్ కేంద్రానికి ఓటర్ల జాబితా ప్రకారం బ్యాలెట్ బాక్స్ లో కేటాయించాలని , అవసరమైన మేర బ్యాలెట్ బాక్సులు అందుబాటులోకి పెట్టుకోవాలని అన్నారు. ఎన్నికల నిర్వహణకు విధులు నిర్వహించే రెవెన్యూ, పోలీసు, ఇతర శాఖ సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు అవకాశం కల్పించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని తూచా తప్పకుండా పాటించాలని, ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా ఎవరు డబ్బు మద్యం, ఆభరణాలు ,ఎలక్ట్రానిక్ పరికరాలు, గ్రైండర్లు, ఇస్త్రీ పెట్టెలు, ఇతర పరికరాల పంపిణీ చేయకుండా గట్టి నిఘా పెట్టాలని అన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి అవసరమైన మేర మైక్రో అబ్జర్వర్లను కేటాయించాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ కు సూచించారు.పెద్దపల్లి అమర్ నగర్ లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ సెంటర్ ఏర్పాటు చేయాలని, అక్కడ అవసరమైన టేబుల్స్, సిబ్బంది భోజనం, పబ్లిక్ అడ్రస్ సిస్టం, కుర్చీలు, టెంట్, త్రాగు నీరు ఇతర వసతులను రెవెన్యూ డివిజన్ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం సంబంధించి బృందానికి పూర్తి స్థాయి ఎన్నికల సామాగ్రి అప్పగించాలని, ముందుగానే చెక్ లిస్ట్ తయారు చేసుకుని అవసరమైన ప్రతి ఒక్కటి అందిందో లేదో ఒకటికి రెండుసార్లు క్రాస్ చెక్ చేసుకోవాలని అన్నారు. శాసనమండలి ఎన్నికల నిర్వహణకు అవసరమైన వాహనాలను సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ రమాణాశాఖ అధికారికి సూచించారు.ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు శాసనమండలి ఎన్నికల పోలింగ్ జరుగనున్నందని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద దివ్యాంగులకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ పోలింగ్ కేంద్రాల వద్ద వైద్య బృందాలను ఏర్పాటు చేయాలని అన్నారు. పోలింగ్ నాడు ప్రతి రెండు గంటలకు ఒకసారి అంటే 10 గంటలకు, 12 గంటలకు, 2 గంటలకు, పోలింగ్ ముగిసిన తరువాత 4 గంటలకు పోలింగ్ వివరాలను ప్రకటించాలని అన్నారు. సాయంత్రం నాలుగు గంటల వరకు ఓటర్ స్లిప్పులు ఇచ్చిన ప్రతి ఒక్కరికి ఓటు వేసే అవకాశం కల్పించాలని, 3.55 గంటలకు 4 గంటలకు పోలింగ్ ముగుస్తుందని ప్రకటించాలని అన్నారు. బ్యాలెట్ బాక్స్ లో తరలింపుకు పోలీస్ ఎస్కార్ట్ ఉండాలని తెలిపారు. ఎన్నికల విధుల పట్ల ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని, శిక్షణ కార్యక్రమాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, జిల్లా అటవీ అధికారి శివయ్య, కలెక్టరేట్ సి విభాగం సూపరింటెండెంట్ ప్రకాష్, రవాణా శాఖ అధికారి రంగారావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జాడ తెలియని మాలోత్ దంజా



**సాక్ష్యం న్యూస్ ఫిబ్రవరి14** దంతాలపల్లి ప్రతినిధి దంతాలపల్లి మండలం లోని తూర్పు తండా కు చెందిన మాలోత్ దంజా అనే వ్యక్తి కనిపించక పోవడంతో అతని కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. బాధిత కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్టు ఎస్ ఐ రాజు ప్రకట నలో పేర్కొన్నారు.

## ప్రతి సబ్జెక్టులో ఉత్తమ ఫలితాలు సాధించాలి

* కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
* బద్దెనపల్లి సాంఘీక సంక్షేమ గురుకుల రెసిడెన్షియల్ విద్యాలయం ఆకస్మిక తనిఖీ



**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 14,( సాక్ష్యం) :** విద్యార్థులంతా ప్రతి సబ్జెక్టులో ఉత్తమ ఫలితాలు సాధించేలా నిత్యం సాధన చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి సాంఘీక సంక్షేమ గురుకుల రెసిడెన్షియల్ విద్యాలయాన్ని కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా కిచెన్, స్టోర్ రూంలోని బియ్యం, ఇతర ఆహార పదార్థాలను సిద్ధం చేసే సరుకుల నాణ్యతను పరిశీలించారు. అనంతరం 6వ తరగతి నుంచి 12 వ తరగతి వరకు ప్రతి తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. మొత్తం ఎందరు విద్యార్థులు ఉన్నారు? ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. విద్యాలయం ఆవరణ, పరిసరాలు శుభ్రం చేయించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా మ్యాథ్స్, బాటనీ పాఠ్యాంశాలు బోధించారు.ఆయా పాఠ్యాంశాల్లో అనుమానాలు నివృత్తి చేశారు.అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు.పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు 10 జీపీఏ సాధించేలా సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విద్యాలయం ప్రిన్సిపాల్ పద్మ, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్ల పాలనలో అంచెలంచెలుగా ఫాక్స్ అభివృద్ధి

**ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి**

**వేములవాడ, ఫిబ్రవరి 14, (సాక్ష్యం):** పాలకవర్గం ఐదేళ్ల పాలనలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అంచెలంచలుగా అభివృద్ధి చెందిందని ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి అన్నారు. పదవి కాలం ముగియడంతో వేములవాడ పట్టణంలోని ప్యాక్స్ కార్యాలయంలో శుక్రవారం ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి, డైరెక్టర్లను శాలువాతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటితో చైర్మన్ డైరెక్టర్లు పనిచేసి ఐదు సంవత్సరాలు పూర్తయిందని, ఈ ఐదు సంవత్సరాలలో రైతుల కోసం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఎంతగానో కృషి చేసామన్నారు. పాలకవర్గం ఏర్పడినప్పుడు 11 కోట్ల వ్యాపారాలు నడుస్తున్నాయని, ఐదు సంవత్సరాలల్లో 37 కోట్ల వ్యాపారాలు పెంచామన్నారు. రైతుల సహకారంతో, డైరెక్టర్ల సహకారంతో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధి పథంలో ముందుకెళ్లిందన్నారు. ఈ ప్రాంత రైతుల సహకారాలు ఎప్పటికీ మర్చిపోలేమని, పాలకవర్గంపై చూపెట్టిన మమకారాలను జీవితాంతం గుర్తుంచుకుంటామన్నారు. అధికారంతో ఉన్నా, లేకున్నా రైతుల కోసం పనిచేస్తామని, రైతులకు ఎలాంటి అవసరం ఉన్న తనని సంప్రదించాలని చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి కోరారు. సొసైటీ ఉద్యోగుల తోడ్పాటుతో సంఘం అభివృద్ధిలో ముందుకెళ్తుందని, ఐదు సంవత్సరాల కాలంలో రైతుల కోసం గోదాముల నిర్మాణం చేపట్టి అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. మరికొన్ని భవనాలు నిర్మాణంలో ఉన్నాయని, వాడిని కూడా పూర్తిస్థాయిలో నిర్మించుకొని రైతులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. సహకార సంఘం ఆధ్వర్యంలో పెట్రోల్ పంపు ఏర్పాటుకు కృషి చేసినప్పటికీ, వివిధ కారణాల ద్వారా కాలేకపోయిందని, వచ్చే పాలకవర్గమైన పెట్రోల్ పంపు ఏర్పాటుకు కృషిచేసి ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. కరోనా కష్టకాలంలో సైతం సొసైటీ ఉద్యోగులు, పాలకవర్గం కలసి పనిచేశారని, రైతన్నలకు ఎలాంటి సందర్భంలోనైనా మరిన్ని సేవలందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ లక్ష్మణ్, వైస్ చైర్మన్ లక్ష్మీ కాంతారావు, డైరెక్టర్లు తోట రాజు, ఏరువ జేసింతా, కొండ వెంకటేశం, చెర్ల అమృత, దొబ్బల మల్లేశం, నల్ల సంజీవరెడ్డి, రొక్కం లచ్చిరెడ్డి, ఉత్కూరి సురేందర్ రెడ్డి, గుగులోతు భూలవ్వ, దొంతగోని రాజయ్య గౌడ్, చిందం రమేష్,తదితరులు ఉన్నారు.



## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో కలిపోయిన విజయ కిరాణం



✻ యజమాని బోల్ల అశోక్ ని పరామర్శించిన మంత్రి సీతక్క
✻ కిరాణా సామాను మంటల్లో కాలిపోయి ఆర్థికంగా నష్టపోయిన బోల్ల అశోక్ ని ఆదుకుంటాం.

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 14 (సాక్ష్యం) ములుగు జిల్లా గోవిందరావుపేట మండల పసర గ్రామానికి చెందిన బోల్ల అశోక్ విజయ కిరాణాషాపు విద్యుదాఘాతంతో వెలువడిన మంటల్లో కాలిపోయి సుమారుగా 9 లక్షలకు పైగా నష్టపోగా అట్టి కిరాణాన్ని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖా మాత్యులు దనసరి సీతక్క మంటల్లో కాలిపోయిన విజయ కిరాణాన్ని చూసి చలించిపోయి బోల్ల అశోక్ కి అండగా ఉంటామని, ఆర్థికంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, సహకార సంఘం అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి తో పాటు జిల్లా, మండల, గ్రామ నాయకులు అందరూ పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్‌లో విద్యార్థి ప్రతిభ

**హైదరాబాద్,సాక్ష్యంన్యూస్:** నల్లగొండ పట్టణానికి చెందిన మురారి శెట్టి రుత్విక్ మని సాయి జేఈఈ మెయిన్స్ 2025 మొదటి సెషన్ ఫలితాలలో 99.97 పర్సంటేజ్ సాధించి ప్రతిభ కనబరిచాడు హైదరాబాదులోని నారాయణ కళాశాలలో అభ్యసించాడు ఇతని తల్లిదండ్రులు ఎం శ్రీనివాస్ రాధాకుమారి ప్రభుత్వ టీచర్స్ గా పనిచేయుచున్నారు త్వరలో జరిగే జేఈఈ అడ్వాన్స్ ఎగ్జామ్లో అత్యున్నతమైన ర్యాంకు సాధించాలని కళాశాల యాజమాన్యం తల్లిదండ్రులు అభినందించారు

# ఘనంగా దర్బారు సేవ, దోపోత్సవం



ముత్యాభరణ అలంకరణలో వెంకటేశ్వర స్వామి దర్శనం..



**దేవరకద్ర, సాక్ష్యం ఫిబ్రవరి 14** మన్యం కొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం రాత్రి స్వామివారి దర్బారు సేవ పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రథోత్సవం జరిగిన మరుసటి రోజు ఈ పూజా కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే స్వామివారిని గర్భగుడి నుండి శోభాయ మానంగా అలంకరించిన శేష వాహనంపై దేవస్థానం ముందున్న రథ మండపం వరకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. అనంతరం అక్కడ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆ తర్వాత స్వామివారిని మళ్లీ గర్భగుడిలోకి తీసుకెళ్లి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు ముత్యాభరణ అలంకరణలో దేవస్థానం పురవీధుల గుండా శేష వాహనంపై ఊరేగుతూ భక్తకోటికి దర్శనం ఇచ్చారు. అలాగే దేవస్థానంలో స్వామివారి దోపోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని గర్భగుడి నుండి మెట్ల మార్గం గుండా అశ్వవాహనంపై తేరు మైదానానికి తీసుకువచ్చారు. అనంతరం అక్కడ దోపోత్సవ కార్యక్రమాన్ని సాంప్రదాయ రీతిలో నిర్వహించారు. అలాగే స్వామివారి సుదర్శన పెరుమాళ్ళకు శ్రీ చక్రస్నానం పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి సుదర్శన పెరుమాళ్ళను దేవస్థానం నుండి ఊరేగింపుగా హనుమద్దాసుల కోనేరు వరకు తీసుకువచ్చారు. అనంతరం అక్కడ పురోహితులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమాన్ని సాంప్రదాయ రీతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ అళహరి మధుసూదన్ కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ. శ్రీనివాస్ రాజు, ప్రధాన పూజారులు రాజేష్ల నరసింహయ్య పాలక మండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానంద చారి లతోపాటు దేవస్థానం సిబ్బంది, వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆలస్యం.. అమృతం!

మెనోపాజ్ ఆలస్యమయ్యే మహిళల్లో.. గుండెజబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుందని తాజా అధ్యయనం ఒకటి తేల్చింది. ఇలాంటివారి రక్తనాళాలు ఆరోగ్యంగా ఉంటాయని, దాంతో వారిలో గుండెజబ్బుల ప్రమాదం తగ్గుతుందని కొలరాడో బౌల్డర్ విశ్వవిద్యాలయం నిర్వహించిన సర్వే వెల్లడించింది. అమెరికన్ హార్ట్ అసోసియేషన్ జర్నల్ సర్క్యులేషన్ రీసెర్చ్‌లో ప్రచురితమైన ఈ అధ్యయనం.. అనేక విషయాలను వెల్లడించింది. 55 ఏళ్ల వయసులో, ఆ తర్వాత రుతుచక్రం ఆగిపోయిన మహిళల్లో గుండెపోటు వచ్చే అవకాశం తగ్గుతుందని తేల్చి చెబుతున్నది. మెనోపాజ్ ఆలస్యంగా ప్రారంభం కావడం వల్ల అనేక శారీరక ప్రయోజనాలు అందుతాయని పరిశోధకులు గుర్తించారు.ఈ సర్వేలో భాగంగా పలువురు మహిళల వాస్కులర్ ఆరోగ్యాన్ని పరీక్షించారు. ఈ సందర్భంగా పలు కొత్త విషయాలను కనుగొన్నారు. మిగతావారితో పోలిస్తే.. రుతుక్రమం ఆగిపోయిన మహిళల ధమనుల పనితీరు బాగున్నట్టు చెప్పారు. వయసు పెరిగేకొద్దీ మహిళల శరీరంలో.. నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తి పెరుగుతుందనీ, ఇది రక్తనాళాలు విస్తరించడానికి సహాయపడుతుందని పరిశోధకులు చెబుతున్నారు. రక్తనాళాలు గట్టిపడకుండా నిరోధిస్తుందని వెల్లడించారు. సాధారణంగా మహిళల్లో 45 నుంచి 55 ఏళ్ల మధ్యలో రుతుచక్రం ఆగిపోతుంది. అలాకాకుండా.. 55 ఏళ్ల తర్వాత మెనోపాజ్‌కు గురైన వారిలో.. 10% మందికి గుండెజబ్బుల ప్రమాదం తగ్గుతుంది. వారి ఆరోగ్యం కూడా మెరుగుపడే అవకాశం ఉన్నదని పరిశోధకులు చెబుతున్నారు.

# అధిక బరువును తగ్గించే జీలకర్ర, అల్లం నీళ్లు..



అధిక బరువును తగ్గించుకునేందుకు చాలా మంది నానా తంటాలు పడుతుంటారు. అందులో భాగంగానే డైట్ పాటించడంతోపాటు వ్యాయామం కూడా చేస్తుంటారు. అయితే శరీరంలోని కొవ్వు కరిగి బరువు తగ్గాలంటే అందుకు పలు ఆహారాలు కూడా ఎంతో ఉపయోగపడతాయి. వాటిల్లో జీలకర్ర, అల్లం టీ ఒకటని చెప్పవచ్చు. జీలకర్ర, అల్లం వేసి మరిగించిన నీళ్లను రోజూ తాగుతుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. ఈ రెండింటి కాంబినేషన్ అధిక బరువును తగ్గిస్తుంది. శరీరంలోని కొవ్వును కరిగిస్తుంది. జీలకర్ర, అల్లం నీళ్లను రోజూ తాగితే ఎన్నో లాభాలు కలుగుతాయని ఆయుర్వేదం సైతం చెబుతోంది. ఇది అత్యుత్తమ ఫ్యాట్ బర్నింగ్ డ్రింక్ అని పోషకాహార నిపుణులు కూడా చెబుతున్నారు. ఈ డ్రింక్ వల్ల ఎన్నో వ్యాధులు సైతం నయం అవుతాయని కూడా అంటున్నారు.

**కొవ్వు చేరదు..**

జీలకర్ర, అల్లం నీళ్లను తాగితే శరీర మెటబాలిజం పెరుగుతుంది. జీలకర్రలో యాంటీ ఆక్సిడెంట్లు, మినరల్స్ అధికంగా ఉంటాయి. ఇవి జీర్ణాశయ ఎంజైమ్‌లను యాక్టివేట్ చేస్తాయి. అల్లం వల్ల థర్మోజెనెసిస్ అనే ప్రక్రియ వేగవంతం అవుతుంది. దీంతో శరీరంలో వేడి పుడుతుంది. అందువల్ల ఈ రెండింటినీ కలిపి తీసుకుంటే శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. కొవ్వు కరిగిపోతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు నియంత్రణలో ఉంటుంది. జీలకర్ర, అల్లం రెండూ కూడా జీర్ణ వ్యవస్థ పనితీరుకు ఎంతో సహాయం చేస్తాయి. జీర్ణాశయ ఎంజైమ్‌లు ఉత్పత్తి అయ్యేందుకు సహాయం చేస్తాయి. దీంతో జీర్ణాశయంలో ఆమ్లత్వం తగ్గుతుంది. కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. జీర్ణక్రియ మెరుగు పడుతుంది. మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. కొవ్వు పేరుకుపోకుండా ఉంటుంది.

**ఆకలి నియంత్రణలో..**

అల్లంలో ఆకలిని నియంత్రించే గుణాలు ఉంటాయి. జీలకర్ర వల్ల కూడా ఆకలికి సంబంధించిన హార్మోన్లు నియంత్రించబడతాయి. అందువల్ల జీలకర్ర, అల్లం నీళ్లను సేవిస్తుంటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది అధిక బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. జీలకర్ర, అల్లం నీళ్ల మిశ్రమం సహజసిద్ధమైన డైయురెటిక్‌గా పనిచేస్తుంది. అందువల్ల శరీరంలో అధికంగా ఉన్న నీరు మూత్రం ద్వారా బయటకు పోతుంది. పాదాల వాపులు తగ్గుతాయి. జీలకర్ర మన శరీరంలో చేరిన వ్యర్థాలు, టాక్సిన్లను బయటకు పంపడంలో సహాయం చేస్తుంది. అల్లం వల్ల జీర్ణ వ్యవస్థ క్లీన్ అవుతుంది. దీంతో పొట్ట లైట్‌గా ఉన్న ఫీలింగ్ కలుగుతుంది.

**లివర్ క్లీనింగ్‌కు..**

జీలకర్ర, అల్లం రెండింటిలోనూ డిటాక్సిఫయింగ్ గుణాలు ఉంటాయి. ఇవి లివర్‌లో ఉండే వ్యర్థాలు, టాక్సిన్లను బయటకు పంపుతాయి. దీంతో లివర్ క్లీన్ అవుతుంది. లివర్‌లో ఉన్న కొవ్వు కరుగుతుంది. బరువు తగ్గడంలో ఈ మిశ్రమం సహాయం చేస్తుంది. లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీలకర్ర వల్ల మనం తిన్న ఆహారంలో ఉండే కొవ్వులు సులభంగా జీర్ణం అవుతాయి. మనం తిన్న ఆహారంలో ఉండే ఇతర పోషకాలను శరీరం శోషించుకునేందుకు అల్లం సహాయ పడుతుంది. దీని వల్ల శరీరంలో కొవ్వు చేరకుండా చూసుకోవచ్చు. బరువు నియంత్రణలో ఉంటుంది. ఇలా జీలకర్ర, అల్లం నీళ్లు మనకు ఎంతగానో ఉపయోగపడతాయి. కనుక ఈ నీళ్లను రోజూ ఒకసారి ఉదయం తాగితే ఎంతో మేలు జరుగుతుంది. ఆరోగ్యంగా ఉండవచ్చు.

# రోజూ ఈ గింజలు తింటే కొవ్వు ఐస్‌లా కరిగిపోతుంది


ఈ మధ్య కాలంలో చాలామంది హై కొలెస్ట్రాల్ సమస్యను ఎదుర్కొంటున్నారు. చాలామంది రక్తంలో కొవ్వు సమస్యతో బాధపడుతున్నారు. మారిన జీవన విధానం, ఆహారపు అలవాట్లే ఇందుకు కారణమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అధిక కొలెస్ట్రాల్ కారణంగా గుండె జబ్బుల బారినపడే ప్రమాదం ఉంది. కొలెస్టరాల్ తగ్గడానికి కొన్ని రకాల గింజలుమేలు చేస్తాయి. వాటిలో ఫైబర్‌తోపాటు మన శరీరానికి అవసరమయ్యే ఎన్నో పోషకాలు ఉంటాయి. ఆ గింజలను ఆహారంగా తీసుకోవడంవల్ల కొవ్వు సమస్య నుంచి ఈజీగా బయటపడొచ్చు. మరి ఆ గింజలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం..అవిసె గింజలుగుండె ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. వీటినే లీన్ సీడ్స్ అని కూడా అంటారు. ఈ గింజల్లో ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉంటాయి. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇవి తోడ్పడుతాయి. కొలెస్ట్రాల్ సమస్యను తగ్గించడంలో చియా విత్తనాలు కూడా దోహదపడతాయి. వీటిలో కూడా ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇవి దోహదపడతాయి.అదేవిధంగా జనపనార విత్తనాలను తీసుకోవడంవల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. వీటిలో ప్రోటీన్‌తోపాటు గామా లినోలెనిక్ యాసిడ్ ఉంటుంది. కొలెస్టరాల్‌ను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇవి చక్కగా పనిచేస్తాయి. గుమ్మడి గింజలు కూడా కొవ్వును తగ్గించడంలో బాగా పనిచేస్తాయి. ఈ గింజలల్లో ఒమెగా-6 ఫ్యాటీ యాసిడ్స్, మోనో శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. నువ్వులకు కూడా కొవ్వును తగ్గించే గుణం ఉంది. వీటిలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. కడుపులో మంటను తగ్గించడంలో, కొవ్వును కరిగించడంలో ఇవి సాయపడతాయి.రక్తంలో కొవ్వు సమస్యతో బాధపడేవారు పొద్దుతిరుగుడు గింజలను తీసుకోవడంవల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. వీటిలో విటమిన్ ‘ఇ’ తోపాటు మోనో శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో ఇవి సాయపడుతాయి. నల్ల నువ్వులను తీసుకోవడం వల్ల కూడా చెడు కొవ్వు తగ్గుతుంది. వీటితో రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు క్యాన్సర్ ముప్పు కూడా తగ్గుతుంది.



# బొడ్డులో ఆముదం వేయడం వల్ల ఏం జరుగుతుందో తెలుసా..?

పూర్వం రోజుల్లో మన పెద్దలు ఆముదాన్ని ఎక్కువగా ఉపయోగించేవారు. దీన్ని వంటల్లో వాడడంతోపాటు ఆరోగ్యం కోసం కూడా ఉపయోగించే వారు. ఆముదంతో శరీరాన్ని మసాజ్ చేసి కాసేపు ఆగి స్నానం చేసేవారు. అప్పట్లో చిన్నారులకు కూడా ఆముదంతో మర్దనా చేసేవారు. ఆముదాన్ని జుట్టుకు కూడా ఎక్కువగా రాసుకు నేవారు. అందుకనే అప్పట్లో వారికి అసలు జుట్టు సమస్యలు ఉండేవి కావు. అయితే మీకు తెలుసా.. ఆముదాన్ని బొడ్డులో వేసు కుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేదం చెబుతోంది. ఇప్పటికీ ఈ పద్ధతిని ప్రపంచ వ్యాప్తంగా పలు జాతు లకు చెందిన వారు ఉపయోగిస్తుంటారు. ఆముదాన్ని బొడ్డులో వేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని ఆరో గ్య నిపుణులు అంటున్నారు. అనేక రోగాలకు ఇది ఔషధంగా పనిచేస్తుందని వారు అంటున్నారు.

**జీర్ణ వ్యవస్థ పనితీరుకు..:** మన శరీరంలో నాభి (బొడ్డు)ని కేంద్ర స్థానంగా చెబుతారు. బొడ్డు నుంచి అనేక నాడులు శరీరంలోని అన్ని అవయవాలకు అనుసంధానం అయి ఉంటాయి. ఈ క్రమంలో బొడ్డులో ఆముదం వేస్తే దాన్ని నాడులు గ్రహించి అవయవాలకు చేరవేస్తాయి. దీని వల్ల అవయవాలకు మేలు జరుగుతుంది. అవయవాలు ఉత్తేజం చెందుతాయి. యాక్టివ్‌గా పనిచేస్తాయి. అందుకనే బొడ్డులో ఆముదాన్ని వేయమని అనేక రకాల వైద్య విధానాల్లోనూ చెబుతుంటారు. ఈ విధంగా చేస్తే పలు వ్యాధులను నయం చేసుకోవచ్చని అంటున్నారు. ఆముదంలో సహజసిద్ధమైన లాక్సేటివ్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ నూనెను బొడ్డులో వేస్తే జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. విరేచనం సాఫీగా జరుగుతుంది. మలబద్ధకం తగ్గుతుంది. గ్యాస్, అసిడిటీ, అజీర్తి సమస్యల నుంచి బయట పడవచ్చు.



## విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేసిన ఎస్బిఐ మేనేజర్ నాగేందర్

సదాశివపేట ప్రతినిధి(సాక్ష్యం న్యూస్): సంగారెడ్డి జిల్లాసదాశివపేట మండల పరిధిలోని ఆత్మకూరు గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సదాశివపేట ఎస్బిఐ ఆధ్వర్యంలో ఎస్బిఐ మేనేజర్ నాగేందర్ విద్యార్థులకు 10 సైకిళ్లు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో విద్యార్థులందరికీ జీరో అకౌంట్లు మరియు ఉచిత



గొడుగులు అందజేయడం జరిగింది. విద్యార్థులు బాగా చదివి మంచి ఉన్నతమైన శిఖరాలు అధిరోహించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఐఏఎస్,ఐపీయస్ లుగా రాణిస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చేసినటువంటి సదాశివపేట మండల విద్యాధికారి శంకర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఈ విధంగా సహాయ సహకారాలు అందించిన ఎస్బిఐ మేనేజర్ మరియు ఎస్బిఐ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. ఇటువంటి సహాయ సహకారం ప్రభుత్వ పాఠశాల చదవే విద్యార్థులకు అందించడం శుభ పరిణామం అని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రామకోటయ్య, ఉపాధ్యాయులు సందీప్ కుమార్, జ్యోతిర్మయి, సుమలత, శ్రీనివాస్ రావు, సంతోష్ , నరేందర్ రాజు, తాజుద్దీన్,నవీన్ చంద్ ,గోపాల్ మరియు ఆత్మ కమిటీ చైర్మన్ అమృతమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యా హెర్బల్ కారం మిల్లు మాకు వద్దు

- ఫ్యాక్టరీ నుండి విషవాయువుల వ్యాప్తి
- అవస్థలు పడ్డ మరిపెడ మున్సిపాలిటీ ప్రజలు
- ఇప్పటికైనా ఉన్నంత అధికారులు స్పందించాలి
- మరిపెడ మున్సిపాలిటీ ప్రజల ఆవేదన

మహబూబాబాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 14(సాక్ష్యం న్యూస్): మహబూబాబాబాద్ జిల్లామరిపెడ మున్సిపాలిటీలో విషవాయువుల వ్యాప్తి కారం ఘాటు ధూళితో అవస్థలు పడ్డ మరిపెడ జనం గ్రామంలోని కారం మిల్లు వద్ద నుండి వ్యాపించిన కారం ఘాటు గాలులు... పిల్లలు వృద్దులు మధ్య వయసుకులతో పాటు పాడి పశు వులు తెల్లవార్లు అవస్థ పడుతున్న వైనం మరిపెడమున్సిపల్ కేంద్రంలో నెలకొల్పిన విద్యా హెర్బల్ ప్రైవేట్ లిమిటెడ్ కారం




మిల్లు ఫ్యాక్టరీ వద్దనుండి గురువారం రాత్రి ఆకస్మికంగా వ్యాపించిన విషపు గాలుల వల్ల గ్రామంలో ఒక్కసారిగా ఆకస్మిక దగ్గు తుమ్ములతో జనం అవస్థలు పడ్డారు. అసలే వేసవి ఆపై ఇవ్వకపోతే దీనికి తోడు ఘాటుగా వ్యాపిస్తున్న గాలులతో జనం పడ్డ అవస్థలు అన్నీ ఇన్ని కావు. సదరు కార్మికులు జరిగిన టెక్నికల్ తప్పుల వల్ల విషపు గాలులు ఒక్కసారిగా మరిపెడను చుట్టుముట్టినట్లు పలువురు చర్చించుకుంటున్నారు. దీంతోపాటు ఫ్యాక్టరీలోని వ్యర్థపు నీటిని బయటకు వదలడంతో ఒక్కసారిగా ఘాటు వ్యాపించి ఉండవచ్చని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. గ్రామ పెద్దలు , వివిధ పార్టీల రాజకీయ నాయకులు, విద్యా హెర్బల్ ప్రైవేట్ లిమిటెడ్ కారం మిల్లు పై చర్య తీసుకోవాలని గ్రామస్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## బయ్యక్కపేటలో సమ్మక్క సారలమ్మ జాతర

### వన దేవతలకు మొక్కులు చెల్లింపు

### రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 14(సాక్ష్యం) మినీ సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా తాడ్వాయి మండలం బయ్యక్క పేట గ్రామములో జరిగిన సమ్మక్క సారలమ్మ వన దేవతల





జాతరకు హాజరై తల్లులకు మొక్కులు చెల్లించుకున్నా రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదివాసుల ఆరాధ్య దైవంగా పూజించే సమ్మక్క సారలమ్మ జాతర వైభవంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలని చిన్న జాతరలకు రాష్ట్ర ప్రభుత్వం కావలసిన నిధులు ఇవ్వడం జరుగుతుంది అని వచ్చే జాతర వరకు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది అని మంత్రి అన్నారు. మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.

## కేయూ ఓఎస్‌డి పోస్ట్ నుంచి మల్లారెడ్డిని తొలగించాలి

### విద్యార్థి సంఘాల డిమాండ్

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) : కాకతీయ యూనివర్సిటీలో ని ఓ ఎస్ డి పోస్ట్ నుంచి మల్లారెడ్డి ని తొలగించాలనియూనివర్సిటీ పరిశోధక విద్యార్థి కలకోట్ల సుమన్ డిమాండ్ చేశారు. కాకతీయ యూనివర్సిటీ లోని వివిధ విద్యార్థి సంఘాల నాయకులు ఆధ్వర్యములో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలోహా యూనివర్సిటీ పరిశోధక విద్యార్థి కలకోట్ల సుమన్ హాజరై మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీలో ఓఎస్డీహాపోస్ట్ నుండిహామల్లారెడ్డి నీ తొలగించాలని డిమాండ్ చేశారు.ఎంతో మంది పేద విద్యార్థులకు పీహెచ్ డీ నోటిఫికేషన్ లో తీవ్రమైన అన్యాయం చేసి,ప్రశ్నించిన విద్యార్థుల పై అక్రమ కేసులు పెట్టి ,బంగారు భవిష్యత్తును అంధకారంలోకి నెట్టివేసిన చరిత్ర మల్లారెడ్డిదని విమర్శించారు. గత సంవత్సరం రిజిస్ట్రార్ పదవిలో ఉండి కాకతీయ యూనివర్సిటీ పరిధిలో చదువుతున్నది ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద విద్యార్థులు అని తెలిసికూడా అట్టి విద్యార్థుల వద్ద అధిక ఫీజులు వసూలు చేసి,పేద విద్యార్థుల పట్ల మొండివైఖరి అవలంభించాడని ఆరోపించారు. కాకతీయహా యూనివర్సిటీలో



ఓఎస్డీ పోస్ట్ నుండి తక్షణమే మల్లారెడ్డి ని తొలగించాలని,లేని యెడల దశల వారీగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మట్టెడ కుమార్ ఎంఎస్ఎఫ్ కాకతీయ యూనివర్సిటీ ఇన్చార్జ్ వడ్డేపల్లి మధు లంక రాజగోపాల్ రెడ్డి బీఆర్ ఎస్ వి హన్మకొండ జిల్లా కో ఆర్డినేటర్ ఎస్ ఎస్ యు హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయి కుమార్ స్వేరో మంద శ్యామ్ కంతరపల్లి కదినద్ ఎం ఎస్ ఎఫ్హాకాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు కుమ్మరి శ్రీనాథ్ ఎస్ ఎస్ బి ఎం వి ఎం కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జ్ బోస్కా నాగరాజు అడ్డూరి గణేష్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జీవితంలో ఎదురయ్యే ఒత్తిళ్ళను సమర్ధంగా ఏదుర్కోవాలి

### వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా

ఉమ్మడి వరంగల్ బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) : పోలీసులు విధి నిర్వహణలో గాని వ్యక్తిగత విషయాలలో గాని ఎదురయ్యేహాఒత్తిళ్ళను సమర్ధంగా ఏదుర్కోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్హాఅంబర్ కిషోర్ ఝా అన్నారు. విధి నిర్వహణతో పాటు వ్యక్తి గతంగా ఎదురయ్యే మానసిక ఒత్తిళ్లను నియంత్రించడం ఎలా అనే అంశంపై అవగాహన సదస్సు శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ లోని రుద్రమదేవి ప్రాంగణంలో నిర్వహించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న అధికారులుహాపరిపాలనా విభాగం అధికారులు సిబ్బంది పాల్గోన్న ఈ సదస్సును ఉద్దేశించి వరంగల్ పోలీస్ కమిషనర్హాఅంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ నిరంతరం విధులు నిర్వహించే పోలీస్ ఉద్యోగులు విధి నిర్వహణలో ఎన్నో పని ఒత్తిళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుందని, క్రమ శిక్షణ, ప్రణాళికబద్ధంగా విధులు నిర్వహించడంతో వాటిని అధిగమించవచ్చని సూచించారు.విధి నిర్వహణలో కానీ లేదా ఏదైనా వ్యక్తిగత సమస్యలతో ఒత్తిళ్లకు



గురవుతుంటే మీ శ్రేయోభిలాషులకు, స్నేహితులకు తెలియజేయాలన్నారు.కానీ వ్యక్తిగత కారణాలతో ఎదురయ్యే మానసిక ఒత్తిళ్లు చాలా ప్రమాదకరమన్నారు. కొన్ని సందర్భాల్లోఈ ఒత్తిళ్ల కారణంగా ఆరోగ్య సమస్యలుఎదుర్కోవాల్సి ఉంటుందని అన్నారు. కొన్నిసందర్భాల్లో ఒత్తిళ్లు తట్టుకోలేక క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలతో కుటుంబం రోడ్డున పడుతుందని పేర్కొన్నారు. ఆ సమయంలో మీకుటుంబం గురించి ఆలోచించాలని సూచించారు. ఒత్తిళ్లు అధిగమించేందుకు గాను రోజూ కొద్ది సేపు వ్యాయామం లేదా యోగాకు సమయాన్ని కేటాయించాలని కోరారు. ఆరోగ్యానికి హానీ కలిగించే అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు.అంతకు ముందుగా నగరానికి చెందిన మనస్తత్వవేత్తలు డా. జ్యోతి , స్వరూప , బెన్సన్ మానసిక ఒత్తిళ్లను ఏవిధంగా నియంత్రించుకోవాలో తెలియజేశారు. ఈకార్యక్రమంలో డీసీపీలు షేక్ సలీమా, రవీందర్ ,అదనపు డీసీపీలు రవి , సురేష్ కుమార్ , ఏసీపీలు జితేందర్ , మధుసూదన్ , నాగయ్య , అనంతయ్య , ఏఓ రామకృష్ణతో పాటు ఆర్.ఐలు , ఇన్స్పెక్టర్లు ,ఆర్.ఎస్.ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు సౌకర్యాల కల్పన

### భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) : విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు సౌకర్యాలు కల్పన ఎంతో ముఖ్యమని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పన , మరమ్మతులు తదితర అంశాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ , విద్యా పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ ప్రణాళిక ఎస్సి , బిసి , మైనారిటీ , కెజిబివి , సాంఘిక సంక్షేమ, జ్యోతిబా పూలే సంక్షేమశాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఆయా శాఖల వసతి గృహాల్లో సౌకర్యాలు కల్పనపై ఇచ్చిన అధికారులు అందచేసిన ప్రతిపాదనలు వివరాలు అడిగి తెలుసుకున్నారు.మరమ్మతులు, సౌకర్యాలు కల్పనపై అందచేసిన ప్రతిపాదనలకు సమగ్ర నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. వసతిగృహాల్లోని విద్యార్థులకు మెరుగైన వసతులుకల్పనకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకోవడానికి అవసరమైన వసతి, సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. వసతి గృహాల్లో త్రాగునీరు, శౌచాలయాలు, మరమ్మతులు, ప్రహరీ నిర్మాణం, హై మాస్ట్ విద్యుత్తు లైట్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. అన్ని వసతి గృహాల్లో ఫుడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు



చేశామని, కమిటీలు క్రమం తప్పక ఆహార నాణ్యతను పరిశీలించాలని సూచించారు. అలాగే మండల ప్రత్యేక అధికారులు, సంక్షేమ శాఖల అధికారులు క్రమం తప్పక వసతి గృహాలల్లో మెనూ అమలును తనిఖీలు చేస్తూ విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని స్పష్టం చేశారు.విద్యార్థులు వెలకట్టలేని సంపద అని తెలిపారు. నిల్వ ఉన్న ఆహార పదార్థాలు పెట్టొద్దని, వేసవిలో త్వరగా పాడై పోయే అవకాశం ఉందని ఎప్పటికపుడు తాజా ఆహారాన్ని పెట్టాలని సూచించారు. సౌకర్యాలు, మరమ్మతులు ప్రతిపాదనలు సిపిఓకు అందచేయాలని తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, విద్యాశాఖ అధికారి రాజేందర్, సిపిఓ బాబురావు, పంచాయతీరాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, బీసీ,ఎస్సి సంక్షేమ అధికారులు శైలజ, సునీత, గిరిజన సంక్షేమ శాఖ అకడమిక్ మోనిటర్ రాజరత్నం తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రతిష్టాత్మకంగా పనులు వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ పిబ్రవరి 14(సాక్ష్యం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు



చేయనున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా గత నెల 26న పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిన గ్రామాలలో ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై అవగాహన నిమిత్తం శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయావరణంలోని ఉదయాదిత్య భవన్లో సంబంధిత గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, మేస్త్రీలకు సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యంగా గత నెల 26 న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించిన గ్రామాలలో ఇండ్ల నిర్మాణానికి తీసుకోవాల్సిన చర్యలపై ఆమె అవగాహన కల్పించారు. ఇంటి నిర్మాణానికి తీసుకోవాల్సిన విస్తీర్ణం, చెల్లింపులు, వాడవలసిన సాంకేతిక అంశాలపై తెలియజేశారు. కొత్తగా నిర్మించిన ఇండ్లకు మాత్రమే ప్రభుత్వ నిబంధనల ప్రకారం చెల్లింపులు చేయడం జరుగుతుందని, పాత ఇండ్లకు ఎలాంటి నిధులు ఇవ్వడం జరగదని ,అంతేకాక ఉన్న ఇంటికి కొనసాగింపుగా ఇల్లు నిర్మించినా బిల్లులు ఇవ్వడం జరగదని స్పష్టం చేశారు. వివిధ దశలలో చెల్లింపుల విధానాన్ని, అయా ఇంటి నిర్మాణంలో వాడాల్సిన సామాగ్రి,ఇతర సాంకేతిక సమస్యలు తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ రాజకుమార్, ఆర్డిఓ, ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా లయన్ పఠాన్ ఉమ్మర్ ఖాన్ జన్మదిన వేడుకలు

హైదరాబాద్,ఫిబ్రవరి 14(సాక్ష్యం): హెలెన్ కెల్లర్స్ గ్రూప్ అఫ్ ఇన్స్టిట్యూట్ ఫౌండర్ చైర్మన్ లయన్ పఠాన్ ఉమ్మర్ ఖాన్ ఎంజేఎఫ్ జన్మదిన వేడుకలు పఠాన్ సమ్మి ఉల్లా ఖాన్, హెలెన్ కెల్లర్స్ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా






నిర్వయించారు. ఈ జన్మదిన వేడుకలలో హెలెన్ కెల్లర్స్ స్కూల్, జాన్ పీటర్ మెమోరియల్ జూనియర్ కాలేజీ, హెలెన్ కెల్లర్స్ ఇన్స్టిట్యూట్ బధిర విద్యార్థులు నృత్యాలతో అలరించారు. లయన్ పఠాన్ ఉమ్మర్ ఖాన్ మాట్లాడుతూ బధిరు లు సకలాంగులకు సమానంగా ఉన్నారని అన్నారు. బదిర విద్యార్థులు అన్ని విధాలుగా సర్వతోముఖభివృద్ధి చెందాలని కోరారు.

## కొమురవేల్లి మల్లన్న ఉత్సవల పోస్ట్ నూ ఆవిష్కరించిన మంత్రి సీతక్క

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 14 (సాక్ష్యం) ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలోని



అంబేద్కర్ నగర్ కాలనీలో ఈనెల 26 మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కొమురవెల్లి మల్లన్న ఆలయ నిర్మాణ కమిటీ వ్యవస్థాపకులు గోగు మల్లయ్య జ్యోతి. లు కొమురవేల్లి మల్లన్న పట్నాలు కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది ఉత్సవాల గోడ పత్రికలను శుక్రవారం రాష్ట్ర పంచాయతీరాజ్ స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.
కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అద్యక్షులు ఇర్స వడ్ల వెంకన్న. జిల్లా మహిళా అధ్యక్షురాలు రేగ కళ్యాణి. జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్. మండల అధ్యక్షుడు చిటమట రఘు. మాజీ జెడ్పిటిసి నామకరం చందు గాంధీ. నాయకులు. జాడి రాంబాబు. ఖలీల్. వావిలాల నరసింహారావు. వావిలాల చిన్న ఎల్లయ్య. గద్దల నవీన్. ఎండి అప్సర్. సర్వా ఆక్షిత్. పోలబోయిన గోపాల్. సాయి. గంపల శివకుమార్. గద్దల నవీన్. రమేష్. ముతేష్. హనుమంతు. గౌస్. శ్రీను. తదితరులు పాల్గొన్నారు.

## కోటగిరిలో ఆరోగ్య వైద్య శిబిరం

కోటగిరి, ఫిబ్రవరి 14, సాక్ష్యం న్యూస్.
కోటగిరి మండల కేంద్రంలో శుక్రవారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు మండల కేంద్రంలోని మీది గల్లి హనుమాన్ మందిరం వద్ద తెల రవికుమార్ యువసేన ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు బోధన్ అభయ ఆసుపత్రి లైన్స్ కంటి ఆసుపత్రి సిబ్బంది ఆధ్వర్యంలో వైద్య శిబిరం



కొనసాగింది బిపి షుగర్ సామాన్య వ్యాధులతోపాటు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు సుమారు 200 మందికి వైద్య పరీక్షలను జరిపి ఉచితంగా మందులను అందజేశారు లైన్స్ కంటి ఆసుపత్రి మొబైల్ స్క్రీనింగ్ వాహనంలో కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు మోతి బిందు ఆపరేషన్లు కాటరాక్ట్ ఆపరేషన్లు అవసరం ఉన్నవారికి బోధన్ కంటి ఆసుపత్రికి పంపడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆప్తమాలజిస్ట్ అజయ్ పూజిత ఉదయచంద్రిక వర్ష సిబ్బంది సురేష్ క్యాంప్ ఇంచార్జ్ హనుమంతరావు పటేల్ తెల్ల రవికుమార్ బాబు పటేల్ తెల్ల శ్యామ్ మామిడి శ్రీనివాస్ మామిడి సుధాకర్ మామిడి నవీన్ మామిడి కిషన్ ఎడ్డెడి గంగన్న బుజ్జన్న మహ్మద్ అలీ తెల్ల చిన్న అరవింద్ కాసుల శ్రీకాంత్ కోయగూరు శ్రీకాంత్ కుమ్మరి హనుమాన్లు కుమ్మరి గంగాధర్ ఎడ్డడి డాన్ రాజు అంబటి గంగా ప్రసాద్ గౌడ్ కుమ్మరి చింటూ బర్ల అర్పిత్ వర్షిత్ మారుతి వడ్ల ఉమాకాంత్ తదితరులు పాల్గొన్నారు

## రాజ్యాంగ ఆదర్శాలను బడ్జెట్ కేటాయింపుల్లో ఆవిష్కరించాలి

డిచ్‌పల్లి సాక్ష్యం ఫిబ్రవరి 14: భారత రాజ్యాంగ ఆదర్శాలైన పేదరిక నిర్మూలన, ఆర్థిక సమానతలు రూపుమాపడం, నిరుద్యోగం నిర్మూలించడం, అక్షరాస్యత శాతాన్ని పెంచడం, సాంకేతిక నైపుణ్యాన్ని అభివృద్ధి చేసి సమ సమాజాన్ని స్థాపించడం కోసం బడ్జెట్లో కేటాయింపులు ఉండాలని తెలంగాణ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య.యం యాదగిరి పేర్కొన్నారు.శుక్రవారం తెలంగాణ విశ్వవిద్యాలయంలో అప్లైడ్ ఎకనామిక్స్ విభాగాధిపతి డాక్టర్ ఏ పున్నయ్య అధ్యక్షత 2025-26 కేంద్ర బడ్జెట్ పై జరిగిన చర్చలో భారత ఆర్థిక వ్యవస్థ పై కేంద్ర బడ్జెట్ యొక్క ప్రభావం అనే అంశంపై రిజిస్ట్రార్ ప్రసంగించారు.ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ భారత ఆర్థిక వ్యవస్థ అనేక అడ్డంకులను అధిరోహించుకుంటూ అభివృద్ధి




పథంలో ముందుకు పోతుందని పేర్కొన్నారు.ప్రభుత్వాలు ఒకవైపు వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత నిస్తూనే, పారిశ్రామిక, సేవల రంగాలను వేగంగా అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్నాయన్నారు.రెవెన్యూ రాబడి కంటే రెవెన్యూ వ్యయం అధికంగా ఉన్నదని దీనిని తగ్గించుకోవాలని సూచించారు. మూలధన వ్యయం ఏ దేశంలోనైతే అధికంగా ఉంటుందో ఆ దేశం ప్రగతి పథంలో ముందుకు దూసుకుపోతుందని పేర్కొన్నారు.ఖాయిలా పడిన పరిశ్రమల సమస్యలను డిజ్ ఇన్వెస్ట్మెంట్ ప్రక్రియ ద్వారానో, పబ్లిక్, ప్రైవేట్ పార్ట్నర్షిపుద్వారానో పరిష్కరించి దేశాభివృద్ధికి దారులు పడే నిర్ణయాలు తీసుకోవాలన్నారు.భవిష్యత్తులో పన్నుల వ్యవస్థలో సంపూర్ణమైన సంస్కరణలు తీసుకురావాలన్నారు. అనేకమంది పన్ను చెల్లింపు దారులు తమ ఆదాయాలను చూపకపోవడం ద్వారా చట్టబద్ధంగా ప్రభుత్వానికి రావలసిన ఆదాయాలు ప్రభుత్వానికి దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు, ఆచార్య సిహెచ్ ఆరతి, కామర్స్ డీన్, ఆచార్య రాంబాబు గోపిశెట్టి, మేనేజ్మెంట్ డిపార్ట్మెంట్ విభాగాధిపతి ఆచార్య సిహెచ్ ఆంజనేయులు, అప్లై ఎకనామిక్స్ ఆచార్యులు కే రవీందర్ రెడ్డి, డాక్టర్ స్వప్న, డాక్టర్ సంపత్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ఫ్యాకల్టీ మెంబర్స్ డాక్టర్ రామలింగం డాక్టర్ నరసయ్య వివిధ విభాగాల విద్యార్థినే విద్యార్థులు పాల్గొన్నారు.

## రెంజల్‌లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

### బాలికల మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ ఆకస్మిక తనిఖీ

నిజామాబాద్, ఫిబ్రవరి 14 : సాక్ష్యం న్యూస్ నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాలతో కూడిన శాసన మండలి ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలను పురస్కరించుకుని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం రెంజల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ స్టేషన్లలో అందుబాటులో ఉన్న వసతులను తనిఖీ చేశారు. ర్యాంప్, టాయిలెట్స్, విద్యుత్ సరఫరా, నీటి వసతి ఇత్యాది సదుపాయాలను పరిశీలించారు. ప్రతిపాదిత పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా సాఫీగా పోలింగ్ ప్రక్రియ జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాలకు వేర్వేరుగా పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయగా, లోటుపాట్లు లేకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన ఊరు - మన బడి కింద ఇటీవలే నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను పరిశీలించారు.

అనంతరం కలెక్టర్ రెంజల్ బాలికల మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్, డైనింగ్ హాల్, స్టోర్ రూం లను పరిశీలించి సదుపాయాలను గమనించారు. బియ్యం నిల్వలు, కూరగాయల నాణ్యత, సరుకుల స్టాక్ ను పరిశీలించారు. కాగా, పాఠశాలలో 418 మంది విద్యార్థినులు కొనసాగుతున్నారని, పాఠశాలకు కొత్త బియ్యం నిల్వలు కేటాయించినందున వండిన సమయంలో అన్నం కొంత మెత్తగా అవుతోందని పాఠశాల ప్రిన్సిపాల్ అర్షియా నజమ్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీంతో స్పందించిన కలెక్టర్ సివిల్ సప్లైస్ డీ.ఎం కు ఫోన్ చేసి పాఠశాలలు, వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూళ్లకు ఎంఎల్ఎస్ పాయింట్ల ద్వారా పాత బియ్యం నిల్వలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తాజా కూరగాయలు వినియోగించాలని, ఈగలు, దోమల బెడద లేకుండా పాఠశాల సముదాయాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆహార పదార్థాలు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మెనూ పట్టికను పరిశీలించి, విద్యార్థినులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు.

# మినీ మేడారం జాతర అన్ని ఏర్పాట్లతో అద్భుతంగా జరుగుతుంది

### అన్ని శాఖల అధికారులతో కుశలంగ మాట్లాడిన అనంతరమే జాతర ఏర్పాటు చేసాం

### జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్



ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 14(సాక్ష్యం): జిల్లాలోని మేడారం, ఐలాపూర్, కొండాయి, మల్యాల గ్రామాల్లో జరుగుతున్న మినీ మేడారం జాతరను జిల్లా అధికారుల సమన్వయంతో విజయవంతం చేశామని, రానున్న మేడారం మహా జాతరకు ఇదే తరహాలో ఏర్పాట్లు చేసి భక్తులకు ఇబ్బందులు కలగ కుండా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శుక్రవారం ఎస్.ఎస్. తాడువాయి మండలం మేడారం గ్రామంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. దర్శించుకోగా ఆలయ పూజార్లు గిరిజన సంప్రదాయ పద్ధతిలో కలెక్టర్ ఆహ్వానం పలికి గద్దెల ప్రాంతంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఐటిడిఏ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మినీ మేడారం జాతర ను పురస్కరించుకొని ఇప్పటివరకు ఐదు లక్షల మందికి పైగా భక్తులు అమ్మ వాళ్ళని దర్శించుకున్నారని, మినీ మేడారం జరిగే ప్రదేశాలలో మూడు లక్షలకు పైగా మంది భక్తులు అమ్మ వాళ్ళని దర్శించుకున్నారని తెలిపారు.




మినీ మేడారం జాతర సందర్భంగా వచ్చే భక్తులతో పాటు ప్రతి శనివారం, ఆదివారం రోజులలో భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారని, రానున్న ఆదివారాన్ని దృష్టిలో ఉంచుకొని అధిక సంఖ్యలో వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు కలుగకుండా ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయడంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉందని, ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి ఉదయం 9 గంటల వరకు, సాయంకాలం 6:00 నుండి రాత్రి 9:00 వరకు అధిక సంఖ్యలో భక్తులు అమ్మ వాళ్ళని దర్శించుకుంటున్నారని వివరించారు. మినీ మేడారం జరిగే గ్రామాలలో సైతం భక్తులకు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సమావేశంలో మేడారం ఈవో రాజేందర్, జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ఎం.డి. రఫీక్, డిడబ్లూఓ శిరీష, ఐటి డి ఏ ఎస్ ఓ రాజ్ కుమార్, తహసీల్దార్లు జగదీశ్వర్, రవీందర్, సృజన్ కుమార్, పాల్గొన్నారు.

## గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

ఇల్లందు,ఫిబ్రవరి 14(సాక్ష్యం): ఇల్లందు మండలం రొంపేడు గ్రామం గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ జితేష్ వి



పాటిల్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీలతో ముచ్చటిస్తూ వారికి అందుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. డైనింగ్ హాల్, క్లాస్ రూమ్లు, పరిసరాలు, స్టోర్స్, వంట గదులను తనిఖీ చేసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలు భాగంగా తరగతి గదిలో విద్యార్థినీలతో మమేకమై విద్యార్థులు ఎలా చదువుతున్నారు టీచర్లు పాఠాలు ఎలా చెపుతున్నారు పాఠ్యాంశాల బోధన పట్ల అవగాహన కలుగుతుందా మీరు ఎంచుకున్న లక్ష్యాలు ఏమిటి మోనూ ఎలా ఉంది అని తదితర విషయాలపై ముచ్చటించారు. విద్యార్థినిలు చదువుపై శ్రద్ధ చూపి ఉన్నత శిఖరాలను అవరోధించాలని, వసతి గృహంలో కానీ పాఠశాలలో కానీ ఏదైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. అనంతరం ఆయన ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులకు పరిశుభ్రమైన, ఆహారం అందించాలని ఆహారం వన్డే సిబ్బంది పరిశుభ్రంగా చేతులు కడుక్కొని ఆహార పదార్థాలను సిద్ధం చేసావా చూడాలని సూచించారు.స్వచ్ఛమైన త్రాగు నీరు అందించాలని, నిరంతరం విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, ప్రతి విద్యార్థినీకు వ్యక్తిగత, పరిశుభ్రత, మానసిక వికాసం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిని గమనిస్తూ అవగాహన కల్పించాలన్నారు. షెడ్యూల్



ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రతి సబ్జెక్టు పై ఎలాంటి సందేహాలు ఉన్న సమాధానాలు చెబుతూ విద్య బోధనలు అందించాలని సూచించారు. వసతి గృహాలలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వార్డెన్లు, ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు నిత్యం గమనిస్తూ ఉండాలని ఆదేశించారు. విద్యార్థులు సౌకర్యవంతంగా చదువుకోవటానికి అన్ని సదుపాయాలు కల్పించాలని, దానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఇల్లందు తాసిల్దార్ రవికుమార్, హాస్టల్ వార్డెన్ నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ మోడల్ హౌస్ కు మార్కింగ్..

ధర్పల్లి (సాక్ష్యం) ఫిబ్రవరి 14: మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్హౌ ఆదేశం మేరకు శుక్రవారముహౌసాదుహౌ మండల ప్రజా పరిషత్ కార్యాలయము వెనుక భాగంలో జిల్లా గృహ నిర్మాణ సంస్థ డిప్యూటీ



ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ ప్రభు మరియు అసిస్టెంట్ ఇంజనీర్ సత్యనారాయణ ఇందిరమ్మ నమూనా గృహం నిర్మాణమునకు కొలతలు సేకరించారు. తెలంగాణ లో నిర్మించే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం,హౌఈ నమూనా ప్రకారమే ఉంటుందండని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ ప్రభు తెలిపారు. ఈ కార్యక్రమములో ఎంపీడీవో బాలకృష్ణ, ఎంపీవో రాజేష్, సిబ్బంది తదితరులు పా.హౌల్గొన్నారు.

## వినియోదారుల సమస్యలను పరిష్కరిస్తాము

ముప్కాల్,ఫిబ్రవరి 14(సాక్ష్యం): ముప్కాల్ సబ్ స్టేషన్ లో శుక్రవారం రోజు విద్యుత్ వినియోగదారుల సమస్యలపై చర్చ వేదిక నిర్వహించారు. నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల నుండి ప్రత్యేక అధికారులు



హాజరై వివిధ సమస్యలపై చర్చించడం జరిగిందని స్థానిక ఏఈ శ్రీనివాస్ తెలిపారు. చర్చా వేదిక సీజీఆర్ఎఫ్ చైర్మన్-□□ ఎరుకల నారాయణ, మెంబర్ టెక్నికల్స్ సలంద్ర రామకృష్ణ, లకావత్ కిషన్ ల సమక్షంలో జరిగింది. విద్యుత్ వినియోగదారుల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో మెంబర్స్ ఆఫ్ ఫైనాన్స్ సభ్యులు-□□ మర్రిం□ల్లి రాజా గౌడ్, మెంబర్ ఆఫ్ సీజీఆర్ఎఫ్, ఏడీఈ రాజేశ్వర్, ఆర్మూర్ డివిజనల్ ఇంజనీర్ ఆపరేషన్ పి.వి రాజేశ్వరరావు, ఆర్మూర్ సబ్ డివిజన్ ఏడీఈ కృష్ణ, పెర్కిట్ ఏడీఈ శ్రీనివాస్, ముప్కాల్ ఏఈ శ్రీనివాస్, సబ్ ఇంజనీర్ కాంతారావు, విద్యుత్ సిబ్బంది కిషోర్, వసంత్ రావ్, విద్యుత్ వినియోదారులు తదితరులు పాల్గొన్నారు.

# నేరగాళ్ల హింసలు సహించం..

### బార్ అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్ హెచ్చరిక

నిజామాబాదు ఫిబ్రవరి 14 (సాక్ష్యం న్యూస్ ): నేరాలలో నేర నిరూపణ అయిన దోషులు న్యాయమూర్తుల పట్ల హింస ప్రవృత్తితో ప్రవర్తించడాన్ని సహించబోమని నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ హెచ్చరించారు.రంగారెడ్డి జిల్లాకోర్టులో అదనపు జిల్లా న్యాయమూర్తిగా విధులు నిర్వహిస్తున్న హరిష పై ఒక కేసులో నేర నిర్ధారణ అయిన దోషి ఒక వస్తువుతో దాడికి పాల్పడడం ఆందోళనకరమని ఆయన అన్నారు.సదరు నేర ఘటనను నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్ పిలుపు మేరకు జిల్లాకోర్టు ప్రాంగణంలోని బార్ సమావేశపు హాల్ లో నిర్వహించిన అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడారు. భవిష్యత్ లో ఇలాంటి నేరపూరిత ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళ న్యాయమూర్తి పై




దాడి న్యాయవ్యవస్థ పై దాడిగా ఆయన అభివర్ణించారు. న్యాయమూర్తులకు అండగా న్యాయవాద సమాజం ఉంటుందని అన్నారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు తమ పరిధిలో న్యాయం సమపాళ్ళలో అందే విదంగా శ్రమిస్తారని పేర్కొన్నారు. న్యాయస్థానాలలో నేర న్యాయ విచారణకు హాజరయ్యే నేర చరితగల ముద్దాయిల పట్ల కోర్టు భద్రత సిబ్బంది తగు జాగ్రతలతో వ్యవహరించాలని జగన్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు మంథని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ నేరమయ ముద్దాయిల పట్ల ముందస్తుగా సమాచారం తీసుకుని కోర్టులోకి భద్రత సిబ్బంది అనుమతించాలని తెలిపారు. సీనియర్ న్యాయవాదులు ఎర్రం గణపతి, తుల గంగాధర్,గంగ ప్రసాద్,ఆశ నారాయణ, మద్దెపల్లి శంకర్ లు మాట్లాడుతు న్యాయమూర్తులు తమ విధినిర్వహణలో చట్ట ప్రకారమే వ్యవహరిస్తారని తెలిపారు.సమావేశంలో పాల్గొన్న న్యాయవాదుల ఏకాభిప్రాయం మేరకు శుక్రవారం కోర్టుల విధులకు హాజరుకాకుండా నిరసన వ్యక్తం చేశారు.సమావేశంలో బార్ ఉపాధ్యక్షుడు పెండెమ్ రాజు,కార్యదర్శి సురేష్ దొన్పల్, న్యాయవాదులు దీపక్ మానిక్ రాజు, , బాగిర్తి సాయిరెడ్డి, సదానంద్ గౌడ్,రత్నాకర్ రెడ్డి, విగ్నేష్,తదితరులు పాల్గొన్నారు.
ఇంచార్జ్ జిల్లాజడ్జికి వినతిపత్రం జిల్లాకోర్టు ప్రాంగణంలోని రెండవ అంతస్తులోని ఒక కోర్టు గది వద్ద అపరిచిత వ్యక్తుల చర్యలు అపాయకరంగా ఉన్నాయని,న్యాయమూర్తిని లక్ష్యంగా చేసుకొని జరుగుతున్న నిమ్మకాయలు,పసుపు, కుంకుమ చల్లే చర్యలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని బార్ అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్ ఇంచార్జి జిల్లాజడ్జి కనక దుర్గ కు వినతి పత్రం అందజేశారు

## ఎమ్మెల్సీ ఎన్నికలు సక్రమంగా జరగట్లేదు

### పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సర్దార్ రవీందర్ సింగ్

కరీంనగర్, ఫిబ్రవరి 14,( సాక్ష్యం ) : కరీంనగర్ జిల్లా తారక్ హోటల్ లో నేడు మాజీ మేయర్, రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ , కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ గారు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా అధికారులు ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు.స్క్రూటినీ లో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి పేరు వుట్కూరి నరేందర్ రెడ్డి గా ప్రకటించిన రిటర్నింగ్ అధికారి తర్వాత అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గా పేరును



మార్చేయడం ఏమిటని ప్రశ్నించారు.కేవలం తన పేరు సీరియల్ నెంబర్ లో ముందు వరుసలో రావాలని కుట్రలు చేసి నరేందర్ రెడ్డి పేరును అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గా మార్పులు చేశారని అన్నారు.అల్ఫోర్స్ అనేది ఒక సైంటిస్ట్ కి సంబంధించిన పేరు అని ఎన్నికల క్రమ సంఖ్యలో ఎలా పరిగణించారాని ప్రశ్నించారు. స్క్రుటీని జరిపిన తర్వాత జిల్లా కలెక్టర్, నరేందర్ రెడ్డి, పేరును ఎలా మార్చాలని సర్దార్ రవీందర్ సింగ్ ప్రశ్నించారు.మేము ముందు నుండే మీడియా సాక్షిగా చెప్తూనే ఉన్నాం మాపై కుట్రలు చేస్తున్నారని నా పేరు క్రమసంఖ్యలో కిందికి తీసుకువెళ్లని ఉద్దేశంతోనే చేస్తున్నారని ధ్వజమెత్తారు. అన్ని పార్టీలతో కలిపి మొత్తం ఎమ్మెల్సీ ఎన్నికల బీఫామ్ లు పది మాత్రమే వచ్చియి , కానీ రాత్రికి రాత్రి 11వ బి ఫామ్ శ్రీకాంత్ అనే ఇండిపెండెంట్ అభ్యర్థికి ఇచ్చారు.ఇండిపెండెంట్గా డిక్లేర్ చేసిన అభ్యర్థికి బి ఫాం ఎలా వచ్చిందో చెప్పాలని అన్నారు.నామినేషన్ సమయంలో కూడా మా వాహనాలను అడ్డగించి మంత్రుల వాహనాలను లోపలికి అనుమతించడం ఎన్నికల నిబంధనలు పాటించని వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేసిన ఇంతవరకు పట్టించుకోలేదని అన్నారు.సెక్షన్ 15 ప్రకారం పోటీ చేస్తున్న అభ్యర్థి పేరు మార్చుకోవాలనుకుంటే ఫామ్ నంబర్ 4 సమర్పించక ముందే మార్చుకోవాలి.ఈ విషయంపై అధికారులను ప్రశ్నిస్తే క్లారిఫికేషన్ తప్పులని చెప్తున్నారని అన్నారు.గాంధీ భవన్ ఎన్నికల లేక భారత ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఎన్నికల అంటూ మండిపడ్డారు.నేడు రాష్ట్ర కేంద్ర ఎన్నికల కమిషన్ కు దరఖాస్తులు సమర్పించిన సర్దార్ రవీందర్ సింగ్,దీనిపై వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో న్యాయవాది తేజ్ దీప్ రెడ్డి కోమటిరెడ్డి , పెండ్యాల మహేష్, కెంసరం తిరుపతి, రామ్ యాదవ్ , కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## మాజీ సర్పంచ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా పండ్లు పంపిణీ..

ధర్పల్లి: ఫిబ్రవరి 14,(సాక్ష్యం): ధర్పల్లి మాజీ సర్పంచ్ ఆర్మూర్ పెద్ద బాల్ రాజ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్ రాజ్ , గౌడ కులస్తులు మరియు ఆయన



అభిమానులు ప్రభుత్వ ఆసుపత్రిలో గల రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్మూర్ చిన్న బాల్ రాజ్ మాట్లాడుతూ.. ధర్పల్లి మాజీ సర్పంచ్ గా ఎలలేని సేవలు అందించిన ఆర్మూర్ పెద్ద బాల్ రాజ్ ధర్పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా రెండు సార్లు సర్పంచ్ ఎన్నికై పదవి బాధ్యతలు స్వీకరించి గ్రామ ప్రజలకు ఎంతో మేలు చేశారనీ, ఆయన చేసిన సేవలు మరువరానివని ఆయన కొనియాడారు. ఆయన వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మౌనిక, చెలిమెల శ్రీనివాస్, నిమ్మల గంగాధర్ గౌడ్, లాలా గౌడ్ శ్రీను,రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## న్యాయమూర్తిపై దాడి న్యాయ వ్యవస్థను అవమానించినట్టే

**న్యాయాన్ని పరిరక్షించే వాళ్ల పై దాడులు సమాజానికి చేటు**

**న్యాయాన్ని కాపాడే న్యాయవాదులు, న్యాయమూర్తుల దాడులు జరుగుతుంటే ప్రభుత్వాలు ఏమి చేస్తున్నట్టు**

**కరీంనగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి ఆవేదన**

హైదరాబాద్,ఫిబ్రవరి 14(సాక్ష్యం):
రాష్ట్రంలో, దేశంలో నిత్యం ఏదో ఒక చోట న్యాయవాదుల పై, న్యాయమూర్తుల దాడులు జరగడం బాధాకరమని, ఈ దాడులు న్యాయ వ్యవస్థ పైనే నమ్మకం కోల్పోయేలా చేయడమే కాకుండా న్యాయ వ్యవస్థనే అవమానించేలా నేరప్రవృత్తి ఉన్న కొంతమంది ప్రవర్తిస్తున్నారని, ఈ దాడులను అరికట్టాలంటే కఠినమైన న్యాయవాదుల




రక్షణ చట్టాన్ని అమలు చేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి కేంద్రీకరించాలని కరీంనగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి కోరారు. రంగ రెడ్డి జిల్లా కోర్టులో 9వ అదనపు డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు మహిళ న్యాయమూర్తి పై గురువారం రోజు కరణ్ సింగ్ అనే కరడుగట్టిన నేరస్థుడు దాడి చేయడాన్ని నిరసిస్తూ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కోర్టు న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి కోర్టు ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ న్యాయాన్ని పరిరక్షించే వాళ్ల పై నిత్యం దాడులు చేయడం సమయానికి మంచిది కాదని, సమాజంలో ఏ వ్యవస్థ పైన నమ్మకం ఉంది అనుకుంటే అది ఒక న్యాయవ్యవస్థ పైనే ఉందనే విషయం ప్రభుత్వాలు గమనించాలని, లేనిపక్షంలో ఈ దాడులు ఇలాగే జరుగుతుంటే న్యాయ వ్యవస్థ పై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని వమ్ము చేసే విధంగా కొంతమంది వ్యవహరిస్తున్న తీరును ప్రభుత్వాలు గమనించి అరికట్టే విధంగా న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావాల్సిందేనని బేతి మహేందర్ రెడ్డి ప్రభుత్వాలను డిమాండ్ చేసారు. ఈ నిరసన కార్యక్రమంలో ఉపాధ్యక్షులు టి.రఘువీర్, లైబ్రరీ సెక్రటరీ కే. రాజేందర్, సీనియర్, జూనియర్ కార్యవర్గ సభ్యులు సుంకే దేవకిషన్, బెజ్జంకి శ్రీకాంత్ తో పాటు పెంచాల ప్రభాకర్ రావు, సిరికొండ శ్రీధర్ రావు, బలరాం, సంపత్, రమేష్, శ్రీనివాస్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటమి భయంతో ప్రతిపక్షాలు విష ప్రచారం

- ప్రభుత్వానికి పట్టభద్రులకు వారధినవుతా
- కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

జగిత్యాల, ఫిబ్రవరి 14,( సాక్ష్యం) :
రానున్న కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తమ ఓటమిని ముందే అంగీకరించాయని భయంతోనే తనపై ప్రతిపక్షాలు సోషల్ మీడియా ద్వారా వ్యక్తిగతంగా విష ప్రచారం చేస్తున్నాయని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఘాటుగా స్పందించారు..శుక్రవారం జగిత్యాల జిల్లాలో విస్తృతంగా పర్యటించారు.ధర్మపురి,జగిత్యాల, కోరుట్ల,నియోజకవర్గాల్లో పట్టభద్రులు కాంగ్రెస్ శ్రేణులతో ఆత్మీయ



సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈనెల 27న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు స్థానిక సంస్థల ఎన్నికలకు రిహాల్సర్ లాంటివని కాంగ్రెస్ శ్రేణులంతా కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ఉద్యోగ నిరుద్యోగ పట్టభద్రుల సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రభుత్వానికి



పట్టభద్రులకు వారధిగా ఉండి వారి సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని వెల్లడించారు.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే 55 వేల ఉద్యోగాలు ప్రకటించి నిరుద్యోగ యువతకు భరోసా కల్పించిందని అన్నారు.ఎన్ ఎస్ యు ఐ యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతిపక్షాలు సోషల్ మీడియా ద్వారా చేసే విష ప్రచారాలను తిప్పికొట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను గడపగడపకు వెళ్లి ప్రతి పట్టభద్రుని కలిసి వివరించాలని తెలిపారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరు లక్ష్మణ్ కుమార్.. ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి, కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నరసింగ రావు పలువురు మండల అధ్యక్షులు మార్కెట్ కమిటీ చైర్మన్ లు నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదల దేవుడు పండుగ సాయన్న ఆశయాలను కొనసాగిద్దాం

### శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్

మహబూబ్ నగర్ ప్రతినిది
సాక్ష్యం ఫిబ్రవరి 14:
నిరుపేద ప్రజల దేవుడు పండుగ సాయన్న కొనసాగిద్దామని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ అన్నారు.శుక్రవారం మహబూబ్నగర్ మండల పరిధిలోని ధర్మపురం గ్రామంలో పండుగ సాయన్న విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించిన అనంతరం ప్రసంగించారు. పాలమూరు వీరుడు పండుగ సాయన్న ఆశయాలను కొనసాగిస్తమని పేదల కోసం రాబిన్ హుడ్ గా అవతారం ఎత్తి బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవ చేశారని ఆయన తెలిపారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ముచ్చటగా ముదిరాజులకు మూడు సీట్లు ఇచ్చి గెలిచిన ఒకే ఒక అభ్యర్థి వాకిడి శ్రీహరికి మంత్రి పదవి ఇస్తానని ఇంకా ఊరిస్తోందని దీని భావమేందో తెలంగాణ ముదిరాజులు అర్థం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు బిసి కులగణలో బీసీలను 20 లక్షలకు పైగా తక్కువ చూసి కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక తప్పిదం చేసిందని రాబోయే రిసర్వ్ అనే తప్పులు సర్దుకుని న్యాయం చేయకపోతే బీసీల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు మహబూబ్నగర్



ఎమ్మెల్యే ఎన్నో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ లో అధికారంలోకి రాగానే అందేశ్రీ రచించిన తెలంగాణ రాష్ట్ర గీతం లో పాలమూరు వీరుడు రాబిన్ హుడ్ పండుగ సాయన్న వీర గాథ ను పొందుపరిచామని, ప్రతి రోజూ ప్రతి పాఠశాలలో ఆయనను స్మరించుకుంటున్నామని ఆయన తెలిపారు. అంతే కాకుండా తెలంగాణ యుద్ధ వీరుల చరిత్రను ఈ రాష్ట్ర గీతంలో పొందుపరచుకోవడం జరిగిందని, ప్రతి రోజూ మన రాష్ట్రంలోని పాఠశాలల్లో ఆ మహా వీరుల చరిత్రను గుర్తు చేసుకుంటూ వారిని స్ఫూర్తిని పొందుతున్నారని ఆయన స్పష్టం చేశారు. బిసిలకు 42% రిజర్వేషన్ లు కల్పించడానికి మళ్ళీ ఒకసారి కులగణన చేయటాన్ని ఆహ్వానిస్తున్నామని కుల ఘననలో బీసీలకు రాజ్యాంగపరంగా రిజర్వేషన్



బిల్లు కల్పించాలని రిజర్వేషన్ లను కోర్టులు ఆమోదించాలంటే చట్టబద్ధత కల్పించాలని ఆయన స్పష్టం చేశారు. కాబట్టి గతంలో సర్వే లో ఎవరైనా తమ వివరాలను ఇవ్వకపోయినా ఈసారి సర్వేలో పాల్గొని సర్వేకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బెక్కెం జనార్ధన్ రచించిన పండుగ సాయన్న పుస్తకాన్ని ముఖ్య అతిథులతో కలిసి ఆయన ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు ఎన్ పి వెంకటేష్, బెక్కెం జనార్ధన్, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహా సభ జిల్లా అధ్యక్షులు మెట్టుకాడి ప్రభాకర్, టివి కృష్ణ, మైత్రి యాదయ్య, నాగరాజు , లక్ష్మి నారాయణ, ధర్మాపూర్ నర్సింహారెడ్డి, రాజు గౌడ్, చంద్రమౌళి, బోల యాదయ్య, జి.యాదయ్య, తిరుపతయ్య , రవీందర్ రెడ్డి, అశోక్ తిమ్మాపూర్ నరసింహ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయం ఎదుట జర్నలిస్టుల ధర్నా

**కోర్టు కేసు బాధితులకు న్యాయం చేయాలి**

**ఎమ్మెల్యే చెప్పిన స్పందన కరువు**

**కలెక్టర్ నివేదిక అడిగినా మీనమేషాలు లెక్కిస్తున్న రెవిన్యూ సిబ్బంది**

మహబూబ్ నగర్ ప్రతినిది
సాక్ష్యం ఫిబ్రవరి 14:
సర్వే నెంబర్ 25లో నష్టపోయిన సీనియర్ జర్నలిస్టులకు న్యాయం చేయాలని కోరుతూ బాధిత జర్నలిస్టులు మహబూబ్ నగర్ అర్బన్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారంనాడు నిరసన వ్యక్తం చేశారు. బాధిత జర్నలిస్టులు తెలిపిన వివరాల ప్రకారం నష్టపోయిన జర్నలిస్టులకు న్యాయం చేయాలని ఓవైపు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి చెప్పినా కూడా మండల రెవిన్యూ అధికారులు మాత్రం మినమేశాలు లెక్కిస్తున్నారు. వివరాల ప్రకారం 2014కు ముందు అప్పటి ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టులకు సర్వే నెం 25లో ఇంటి స్థలాలు కేటాయించడం జరిగింది. కానీ అనంతరం ఏర్పడిన గత బీఆరెస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్రూమ్ ఇంటి నిర్మాణం పేరుతో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ జర్నలిస్టులకు ఇళ్ళు నిర్మించి ఇస్తామని చెప్పి ఇంటి పట్టాలు తీసుకోవడం జరిగింది. తీరా మూడు సంవత్సరాల తరువాత మాజీ మంత్రి నిబంధనల పేరుతో ఆయనకు నచ్చిన జర్నలిస్టులకు, స్థానికేతురులకు,



అనుచరులకు పట్టాలు ఇచ్చారు. దింతో పాత పట్టాలు ఉన్న సుమారు 12మంది జర్నలిస్టులకు అన్యాయం జరిగిందని రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టును ఆశ్రయించారు. దింతో కోర్టు కూడా బాధితుల పక్షన స్టేటస్ కో రావడంతో పాటు రెవెన్యూ అధికారులను దీనికి బాధ్యులను చేస్తూ నివేదిక ఇవ్వాలని అడిగారు. విషయంలో స్పందించిన రెవిన్యూ సిబ్బంది కేసులు ఉపసంహరించుకుంటే అందరికీ న్యాయం చేస్తామని చెప్పి చెప్పడం జరిగింది. అదేసమయంలో బాధిత జర్నలిస్టులు విషయాన్ని నూతన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు లేఖను వ్రాసారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కూడా దీని పై సమగ్ర నివేదిక ఇవ్వాలని, ఎక్కడ ఖాళీ స్థలాలు ఉన్నాయి అనే విషయాన్ని తెలియజేయాలని తహసీల్దార్ కార్యాలయం నుండి వివరాలు ఇవ్వాలని కోరడం జరిగింది. అయితే జిల్లా కలెక్టర్ నివేదిక అడిగి రెండు మాసాలు అయినా కూడా రెవిన్యూ అధికారులు మాత్రం ఇంత వరకు నివేదిక పంపకపోవడం గమనార్హం. నిరసన తెలుపుతున్న జర్నలిస్ట్ లకు తహసీల్దార్ ఫోన్ ద్వారా సంప్రదించి రోజుల్లో సమస్యను పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు.

## గొల్లగట్టు (పెద్దగట్టు)జాతరకు ప్రత్యేక బస్సులు

**ఉమ్మడి నల్లగొండ జిల్లా రీజినల్ మేనేజర్ జానీరెడ్డి**

నల్లగొండ ఫిబ్రవరి14 సాక్ష్యం:
తెలంగాణ రాష్ట్రం లో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే రెండవ అతిపెద్దహగొల్లగట్టు (పెద్దగట్టు) జాతరకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు ఉమ్మడి నల్లగొండ జిల్లా



రీజనల్ మేనేజర్ జానీరెడ్డి ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 16వ తేదీ నుండి 20 వ తేదీ వరకు జరిగే లింగమంతుల జాతర(పెద్దగట్టు)కు వివిధ రాష్ట్రాల నుంచి లక్షల సంఖ్యలో భక్తులు వస్తుంటారు. భక్తుల ప్రయాణ సౌకర్యార్థం ఈ జాతరకు సూర్యాపేట డిపో నుండి 60 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. రెండేండ్లకు ఒకసారి జరిగే ఈ జాతరకు టి.జి.ఎస్.ఆర్.టి.సి. ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసి భక్తులను సురక్షిత ప్రాంతాలకు చేర్చడంలో ముఖ్యపాత్ర పోషిస్తుందని అన్నారు. భక్తుల రద్దీని బట్టి బస్సులు పెంచే అవకాశం ఉందని తెలిపారు.ఇట్టి అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అవస్తవాలు ప్రచురించకండి

**పత్రిక స్వేచ్ఛ విలువలను కాపాడండి**

**వీర వనిత ఆదివాసి ముద్దుబిడ్డ సీతక్కను బదనం చేస్తే ఊరుకునేది లేదు**

**కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దేవేందర్**

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 14(సాక్ష్యం)
వాస్తవ అవాస్తవాలు నిర్ధారించుకొని పత్రికల్లో ప్రచురించాలని రాజకీయ కుట్రలో భాగంగా వీర వనిత ఆదివాసి ముద్దుబిడ్డ మంత్రివర్యులు సీతక్కను అబ్బాస్ పాలు చేయడానికి పనిగట్టుకొని కొన్ని పత్రికలు కొన్ని చానల్స్ అవస్తవాలు ప్రచురిస్తున్నారని. వాస్తవాలు ప్రచురించి పత్రిక విలువలను కాపాడాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బుల్లు దేవేందర్ అన్నారు. ములుగు జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క కుటుంబ సభ్యులతో మేడారం సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శనం చేసుకోగ , భక్తులను ఎంతసేపు ఆపుతారని , సీతక్క నీ మహిళలు నీలాదీసారని .ఓ పత్రికలో ప్రచురితం కాగా దీని వెనుకాల రాజకీయ కుట్ర ఉందని , ఇలాంటి తప్పుడు వార్తలు రాసి పత్రిక విలువలు తీస్తున్నారని సాక్ష్యం పత్రిక కాదు. అట్టి న్యూస్ పత్రిక.చానల్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క మీద తప్పుడు వార్తలు రాసిన నమస్తే తెలంగాణ పత్రిక , తెలుగు స్క్రైబ్ అనే ఛానెల్ కు సవాలు చేసిన తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. పత్రిక తెలంగాణ సెంటిమెంట్ పేరు పెట్టుకొని తప్పుడు వార్తలు రాసి చిల్లర వేషాలు వేస్తూ శునకానందం పొందుతున్నారు. అన్నారు ములుగు జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు సమావేశం ఏర్పాటు చేయగా మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క మేడారం మినీ జాతరలో 3 :00 గంటలు భక్తులను నిలిపివేశారు అని తప్పుడు వార్తలు రాయడం సరైంది కాదు. యాజమాన్యం వాస్తవాలు తెలుసుకోకుండా వార్తలు రాయడం సరైంది కాదని మీకు దమ్ము ఉంటే మహిళలు ఎవరు అన్నారో




నిరూపించాలని వారు డిమాండ్ చేశారు. మేడారం లో మంత్రి సీతక్క నీ నీలదీసిన భక్తులు అని తప్పుడు వార్తలు రాయడం సిగ్గుచేటు. భక్తులు అక్క మీద ఉన్న అభిమానం తో సెల్ఫీ లు కూడా దిగారు. మినీ జాతర విజయవంతం అయినందుకు ఓర్చుకోలేక కావాలని బద్నామ్ చేయడానికి కుట్రలు చేస్తే సహించం ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ , మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరేం లచ్చుపటేల్ , సహకార సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్ , బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండి ముజఫర్ , మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు రేగ కళ్యాణి , తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర , సింగిల్ విండో డైరెక్టర్ రంగరబోయిన జగన్, గ్రామ కమిటీ అధ్యక్షులు పాక రాజేందర్ , మండల నాయకులు బండారి చంద్రయ్య , ఆలేటి జైపాల్ రెడ్డి ,, జాజ శివ , తదితర నాయకులు పాల్గొన్నారు.

భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా మూడు రోజులుగా మేడారంలో ఉంటూ ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేస్తు అలాగే బయ్యక్కపేట , ఐలాపూర్ లో జరిగే సమ్మక్క సారక్క జాతరలను సందర్శిస్తూ పోలీస్ యంత్రాంగాన్ని మరియు అన్ని శాఖల వారిని అప్రమత్తం చేస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకుంటున్నారు. సమ్మక్క సారక్క గద్దెల వద్ద భక్తుల రద్దీ అనేది లేదు , జాతర కాబట్టి దర్శనం 5 నుండి 10 నిముషాలు సమయం కచ్చితంగా పడుతుంది ఎందుకంటే అమ్మవార్లకు చీరే సారే , బెల్లం , పసుపు , కుంకుమ సమర్పిస్తారు కాబట్టి సమయం పడుతుందని అన్నారు.

ఆదివాసీ ముద్దు బిడ్డ స్థానిక ఎమ్మెల్యే , రాష్ట్ర మంత్రి సీతక్క శుక్రవారం కుటుంబ సభ్యులతో అమ్మవార్ల దర్శనం చేసుకోవడం జరిగింది. ఆ సమయంలో భక్తులను 5 నిముషాలు ఆపడం జరిగింది వాస్తవమే కానీ

## చల్లూరు ఇసుక యార్డులో ప్రత్యేక బృందం తనిఖీ

కరీంనగర్, ఫిబ్రవరి 14,( సాక్ష్యం ) :
వీణవంక మండలం చల్లూరు లోని ఇసుక స్టాక్ యార్డ్, రీచ్ పాయింట్ వద్ద ప్రత్యేక బృందం శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేపట్టింది.రెవిన్యూ, మైన్స్, పోలీస్, రవాణా శాఖ అధికారుల బృందం ఇసుక స్టాక్ యార్డులోని నిల్వలను



పరిశీలించింది.రాయల్టీ ఇన్ స్పెక్టర్ నమోదు చేసిన ఇసుక రవాణా వివరాల రిజిస్టర్లు తనిఖీ చేసింది.ఈ సందర్భంగా మైనింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాఘవరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక బృందాలను నియమించినట్లు తెలిపారు.చల్లూరు రోడ్డులో చెక్ పోస్ట్ ఏర్పాటు చేశామని, పోలీస్, రెవెన్యూ, మైన్స్, రవాణా ఉద్యోగులతో ఏర్పాటు చేసిన బృందం నిరంతరం తనిఖీలు నిర్వహిస్తుందని తెలిపారు.ఈ తనిఖీల్లో అసిస్టెంట్ జియాలజిస్ట్ వెంకటేశ్వరరావు, వీణవంక పోలీస్ ఇన్స్పెక్టర్, తహసిల్దార్, రెవిన్యూ, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ అభివృద్ధిపైనే దృష్టి

### ప్రైవేటీకరణ ఆలోచన కేంద్రానికి లేదు
### మరోమారు స్పష్టం చేసిన కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ

ఒంగోలు,ఫిబ్రవరి14(సాక్ష్యం): విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేసే ఆలోచన కేంద్రానికి లేదని కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి శ్రీనివాసవర్మ మరోమారు స్పష్టం చేశారు. దీనిని పునరుద్దరించేందుకే నిధులు విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు. శుక్రవారం ప్రకాశం జిల్లాలో పర్యటించిన సందర్భంగా మాట్లాడుతూ.. విశాఖ స్టీల్ ప్లాంట్ కొన్ని కారణాల వల్ల నష్టాల్లో ఉందన్నారు. దేశంలో అత్యున్నతమైనది విశాఖ స్టీల్ ప్లాంట్ అని ఆయన అభివర్ణించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణపై ఆంధ్రప్రదేశ్ ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రజల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని విశాఖ స్టీల్ ప్లాంట్‌కి రూ.11,400 కోట్లు ఆర్థిక ప్యాకేజీని కేంద్రం కేటాయించిందని గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృషితోనే ప్రత్యేక ప్యాకేజీ వచ్చిందని పేర్కొన్నారు. భవిష్యత్‌లో విశాఖ స్టీల్ అభివృద్ధికి కేంద్రం సహకరిస్తుందని చెప్పారు. స్టీల్ ప్లాంట్‌ని నష్టాల్లో నుంచి లాభాల్లోకి తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ వివరించారు. మరోవైపు కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్ డి కుమారస్వామి ఇటీవల విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో పర్యటించారు. ఆ క్రమంలో సిబ్బందితో ఆయన సమావేశమయ్యారు. ఈ సంస్థ ప్రైవేటీ కరణ జరగదని ఆయన ఈ సందర్భంగా సిబ్బందికి భరోసా ఇచ్చారు. కేంద్ర మంత్రి హెచ్ డి కుమారస్వామి విశాఖపట్నం పర్యటనలో ఆయన వెంట శ్రీనివాస వర్మ ఉన్నారు. అలాగే ఈ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం భారీగా నిధులు సైతం కేటాయిస్తుందన్న సంగతి తెలిసిందే. గత వైకాపా ప్రభుత్వం సంస్థ ప్రైవేటీకరణను అడ్డుకోలేకపోయింది. అంతేకాకుండా.. కేంద్రంతో ఈ అంశంపై వైసీపీ ఎంపీలు సైతం కనీసం ఎప్పుడు చర్చించలేదు. ఇటువంటి పరిస్థితుల్లో స్టీల్ ఉద్యోగులు ఆందోళనలకు దిగారు. చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరాక కూటమిలో బీజేపీ సైతం భాగస్వామ్యం కావడంతో.. ఆంధ్రప్రదేశ్‌పై కేంద్రం ప్రత్యేక దృష్టి సారించింది. అందులోభాగంగా రాజధాని అమరావతి నిర్మాణం, రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి భారీగా కేటాయింపులు జరుపుతోంది. ఆ క్రమంలో విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను నిలుపుదల చేసేందుకు కేంద్రం ముందుకు వచ్చింది. ఈ క్రమంలో మంత్రి వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఇకపై ప్లాంట్ ప్రైవేటీకరణ అన్నది ఉండదని అన్నారు.

## యువతిపై యాసిడ్ దాడి కేసు

### మెరుగైన వైద్యం అదించాలని సిఎం ఆదేశం
### నిందితుడిని కఠినంగా శిక్షించాలని సూచన
### ఇలాంటి ఘటనలు సహించబోమన్న మంత్రులు

అమరావతి,ఫిబ్రవరి14(సాక్ష్యం):
అన్నమయ్య జిల్లాలో యువతిపై ప్రేమోన్మాది యాసిడ్ దాడి ఘటనను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రంగా ఖండించారు. నిందితునిపై కఠిన చర్యలకు ఆదేశించారు. ఘటన వివరాలు తెలుసుకుని తగిన ఆదేశాలు ఇచ్చారు. ఇలాంటి వారిపట్ల ప్రభుత్వం కఠినంగా ఉంటుందని హెచ్చరించారు. అన్నమయ్య జిల్లా గుర్రంకొండ మండలం ప్యారంప్లలె గ్రామంలో యువతిపై ప్రేమోన్మాది యాసిడ్ దాడి చేశారు. దీనిపై సీఎం స్పందిస్తూ నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బాధిత యువతికి మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే బాధిత యువతికి, ఆమె కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భరోసా ఇచ్చారు. అలాగే యాసిడ్ దాడి ఘటనపై మంత్రి లోకేష్ స్పందించారు. బాధితురాలికి మెరుగైన వైద్యం అందించి అండగా నిలుస్తామని తెలిపారు. యాసిడ్ దాడికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షిస్తామని అన్నారు. యాసిడ్ బాధితురాలి తండ్రి జనార్ధన్‌కు మంత్రి లోకేష్ ఫోన్ చేశారు. బాధితురాలి ఆరోగ్యంపై వాకబు చేశారు. 'చెల్లి కోలుకోవడానికి అత్యంత మెరుగైన వైద్యం అందిస్తాం. ఆమెను నా సొంత చెల్లిగా భావించి అండగా నిలుస్తా. యాసిడ్ దాడి ఘటన నన్ను తీవ్ర ఆందోళనకు గురి చేసింది. దాడి చేసిన ఉన్మాదిని కఠినంగా శిక్షిస్తాం. అలాంటి సైకోలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించం. అధైర్య పడొద్దు, మీ వెంట నేనున్నాను' అని మంత్రి భరోసా ఇచ్చారు. అక్కడే ఉన్న మంత్రి మండుపల్లి రాంప్రసాద్‌తో కూడా లోకేష్ మాట్లాడారు. గౌతమి కోలుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఆమె వైద్యానికి సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించాల్సిందిగా మంత్రి రాంప్రసాద్‌కు మంత్రి లోకేష్ సూచనలు చేశారు. యువతిపై యాసిడ్ దాడి ఘటనపై హోంమంత్రి వంగలపూడి అనిత స్పందించారు. ప్యారంప్లలెకు చెందిన బాధితురాలి ఆరోగ్యపరిస్థితిపై ఆరా తీశారు. యువతి కుటుంబసభ్యులతో వీడియో కాల్‌లో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. యాసిడ్ దాడికి పాల్పడిన ఉన్మాదిని వెంటనే అరెస్టు చేయాలని పోలీసు అధికారులకు హోంమంత్రి అనిత ఆదేశించారు. కాగా..ప్రేమించలేదనే కారణంగా యువతిపై ప్రేమోన్మాది యాసిడ్‌తో దాడికి పాల్పడటం రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది. బ్యూటిషియన్‌గా చేస్తున్న గౌతమి అనే యువతిపై యాసిడ్‌తో దాడి చేశాడు. ముందుగా యువతికి బలవంతంగా యాసిడ్ తాగించిన ప్రేమోన్మాది.. ఆపై ఆమె మొహంపై యాసిడ్ పోశాడు. తీవ్రంగా గాయపడిన యువతిని మదనపల్లి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అయితే పరిస్థితి విషమంగా ఉండటంతో బెంగూరుకు తరలిస్తున్నారు. యువతిపై యాసిడ్ దాడి చేసిన యువకుడు ప్రీప్లాన్డ్‌గా పురుగులు మందు తాగి మదనపల్లి ఆస్పత్రికిలో చేరాడు. దీంతో నిందితుడు తప్పించుకోకుండా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

## చేసిన తప్పలకు శిక్ష అనుభవిచాల్సిందే

అమరావతి,ఫిబ్రవరి14(సాక్ష్యం): చట్టం తనపని తాను చేసుకుపోతుందంటూ వైసీపీ మాజీ ఎమ్మెల్యే వంశీ అరెస్టుపై మంత్రి సవిత,హోంమంత్రి అనితలు స్పందించారు. ఎవరు చేసిన తప్పులకు వారు శిక్ష అనుభవించాల్సిందేనని అన్నారు. టీడీపీ పార్టీ ఆఫీసుపై దాడి చేయడం, కేసుపెట్టిన వారిని బెదిరించడం వంటి చర్యలు దారుణం అని మండిపడ్డారు. దేవాలయం లాంటి అసెంబ్లీలో నందమూరి తారక రామారావు కూతురు, అప్పటి మాజీ ముఖ్యమంత్రి భార్యను ఘోరంగా అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ట్రస్టు ద్వారా ఎంతో మందికి విద్యాదానం చేస్తూ, ఉపాధి చూపుతూ, వైద్యం అందిస్తూన్న భువనమ్మను నానా మాటలు అన్నారని ఫైర్ అయ్యారు. ఎక్కడయినా కరవు వస్తే చాలు ముందుండి ఆదుకునే భువనమ్మను అసెంబ్లీ సాక్షిగా అసభ్యకరంగా మాట్లాడారని, రాజకీయ భవిష్యత్తు ఇచ్చారనే కనీస కృతజ్ఞత లేకుండా, అలాంటి వారి కుటుంభంలోని మహిళలను వంశీ ఎంతో అవమానించారని, టీవీ చూస్తుంటే వారి అరాచకాలు ఇప్పుడు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని విషయాలు కూడా బయటపడతాయన్నారు. అసెంబ్లీలో నాటి సీఎం పైసాచిక ఆనందం పోందారని, మహిళలను అవమానించిన రాజ్యాలు కూలిపోయాయని.. దీనికి మన పురాణాలే సాక్ష్యం అని చెప్పుకొచ్చారు. చెల్లిని, తల్లిని ఎన్నికల్లో వాడుకోని వదిలేసాడు, బాబాయికి గొడ్డలి వేటు వేశారని కామెంట్స్ చేశారు. అమరావతి మహాళలకు సైతం నాడు అన్యాయం చేశారన్నారు. వంశీ అరెస్ట్ విషయంలో కర్మ సిద్దాంతం కనిపిస్తోందన్నారు హోం మంత్రి వంగలపూడి అనిత. వంశీ అరెస్ట్ అక్రమం అంటూ వైసీపీ నేతలు ఆందోళన చేస్తున్నారని, అయితే వంశీ అరెస్ట్ సక్రమమేని కామెంట్స్ చేశారు. అందుకు అన్ని ఆధారాలు ఉన్నాయని వివరించారు. అన్ని ఆధారాలు ఉన్నాకే కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నట్లు తెలిపారు. కాగా, మంత్రి గుమ్మడి సంధ్యారాణి పీఎస్‌ఓ బ్యాగ్ మిస్ అవ్వడం దురదృష్టకరమని, నిర్లక్ష్యం వల్లనే బ్యాగ్ పోయిందని అన్నారు. అయినప్పటికీ ఈ అంశంపై ఎంక్వయిరీ జరుగుతుందని స్పష్టం చేశారు. బ్జడెట్‌కు సంబంధించి కేటాయింపు లపై ఆర్థిక శాఖకు నివేదికను ఇచ్చామని, పోలిస్ శాఖలో వివిధ కేటాయింపు లపై ఆర్థిక మంత్రితో చర్చ జరిగిందని, ఇలాంటి మిటింగ్ లు గత ప్రభుత్వంలో ఎప్పుడూ జరగలేదని పేర్కొన్నారు.

# బీసీ విద్యార్థుల డైట్ బకాయిలు చెల్లించండి

### రెసిడెన్షియల్ కాలేజీలుగా రెండు బీసీ సంక్షేమ బాలికల పాఠశాలలు
### అప్‌గ్రేడ్‌సబ్ కమిటీ నివేదిక రాగానే బీసీ రక్షణ చట్టం
### అవసరమైన మేర మరిన్ని దోభీఘాట్ల నిర్మాణం
### బీసీ సంక్షేమ శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు

అమరావతి,ఫిబ్రవరి14(సాక్ష్యం):
బీసీ విద్యార్థుల కోసం ప్రభుత్వం తీసుకునే చర్యలతో స్పష్టమైన మార్పులు రావాలని, ప్రభుత్వం చేసే ఖర్చుకు జవాబుదారీతనం కనిపించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సచివాలయంలో శుక్రవారం బీసీ సంక్షేమ శాఖపై సీఎం సమీక్ష చేశారు. రాష్ట్రంలోని 660 గవర్నమెంట్ హాస్టల్స్‌లో రూ.13.10 కోట్లతో చేపట్టిన మరమ్మతులు మరో ఆరు వారాల్లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు గత ప్రభుత్వం ట్రంక్ పె÷-టటెలు, ప్లేట్లు, గ్లాసులు, కిచెన్ ఐటెమ్స్ అందించ లేదని, రూ.18 కోట్లతో వాటి పంపిణీకి చర్యలు తీసుకున్నామని అధికారులు వివరించగా, ఈ ప్రక్రియ కూడా మార్చి మూడవ వారం నాటికి పూర్తవ్వాలన్నారు. బకాయిల విడుదలకు గ్రీన్ సిగ్నల్‌పెండింగ్ ట్యూటర్స్ హానరోరియంకు సంబంధించి 485 హాస్టళ్లలో 2024 మార్చి వరకు గత ప్రభుత్వం పెట్టిన రూ.2.02 కోట్ల బకాయిలు, ఈ ఏడాది ఫిబ్రవరి వరకు చెల్లించాల్సి ఉన్న రూ.2.33 కోట్ల



బకాయిలు మొత్తం కలిపి రూ.4.35 కోట్లు చెల్లించాల్సి ఉందని అధికారులు సీఎం దృష్టికి తీసుకురాగా, వెంటనే చెల్లించేందుకు అనుమతి ఇచ్చారు. డైట్ ఛా÷-జర్గ÷స్‌కు సంబంధించి రూ.185.27 కోట్లు పెండింగులో ఉన్నాయని అధికారులు వివరించగా ప్రస్తుతం రూ.110.52 కోట్ల చెల్లింపునకు సీఎం అంగీకారం తెలిపారు. అదే విధంగా కాస్మోటిక్ బిల్లులు రూ.29 కోట్లు చెల్లించాలని ఆదేశించారు. అలాగే హాస్టళ్ల విద్యుత్ సరఫరాకు సంబంధించిన పెండింగ్ బిల్లులు కూడా వెంటనే చెల్లించాలని సూచించారు. సత్యసాయి జిల్లాలోని నసనకోట, ఆత్మకూరు బీసీ సంక్షేమ బాలికల పాఠశాలలను రెసిడెన్షియల్ బీసీ గర్ల్స్ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు సీఎం సుముఖత వ్యక్తం చేశారు.
కుప్పంలోనూ బీసీ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దామాషా ప్రకారం కార్పొరేషన్లకు నిధులుబీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు పునరుద్ధరిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కేబినెట్లో కూడా ఆమోదం తెలిపామని, ఈ మేరకు అవసరమైతే న్యాయపోరాటం చేయాల్సి ఉందని తెలిపారు.
అలాగే ప్రతి కార్పొరేషన్‌కు దామాషా ప్రకారం నిధులు కేటాయించాలన్నారు. చేనేత వస్త్రాలపై జీఎస్టీ రద్దు చేస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి కట్టుబడి ఉన్నామని, దీనిపై ఇప్పటికే విధివిధానాలు రూపొందించామని తెలిపారు. రజకులకు మేలు చేకూరేలా రాష్ట్రంలో 2014-19 మధ్య నిర్మించిన దోబీ ఘాట్ల మరమ్మతులు, అవసరమైన చోట కొత్తవి నిర్మించడంపై దృష్టి పెట్టాలని సీఎం అన్నారు. రానున్న బ్జడెట్ లో కేటాయించే నిధులతో రాష్ట్రంలో బీసీ భవనాలు పూర్తి చేయాలని ఆదేశించారు. 2014 నుంచి బీసీ కార్పొరేషన్ ద్వారా లబ్ధిపొందిన వారి సమాచారాన్ని సేకరించాలని, వృత్తి ప్రామాణికంగా రుణాలు తీసుకున్న వారు ప్రస్తుతం ఎంతమంది కొనసాగిస్తున్నారో ఆడిట్ చేయాలని ఆదేశించారు. బీసీలను హత్య చేసిన వారికి శిక్ష పడాలివైసీపీ హయాంలో బీసీలను ఊచకోత కోశారని, వారి హత్యలపైనా విచారణ వేగవంతం చేసి నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ అంశం మేనిఫెస్టోలో కూడా పొందుపరిచామని, అవసరమైతే ప్రత్యేక కమిషన్ ను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. బీసీ రక్షణ చట్టాన్ని సబ్ కమిటీ నివేదిక రాగానే అమల్లోకి తెస్తామన్నారు. రాష్ట్రంలో 2014-19 మధ్య నాటి టీడీపీ ప్రభుత్వం జిల్లా కేంద్రాల్లో 13 కాపు భవనాలను మంజూరు చేసింది. అందులో 5 భవనాల నిర్మాణాలను ప్రారంభించగా, గత ప్రభుత్వం నిలిపేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిర్మాణాలను పూర్తి చేసేందుకు నిధులు విడుదల చేసింది. అవి త్వరలోనే వినియోగంలోకి రానున్నాయని అధికారులు వివరించారు. నిర్మాణంలో ఉన్న 42 కాపు కమ్యూనిటీ హాళ్లు కూడా వేగంగా పూర్తి చేయాలని చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ సమీక్షలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, అధికారులు పాల్గొన్నారు.

# క్రీడాంధ్రప్రదేశ్‌గా ఎపి అభివృద్ధి

### క్రీడా స్టేడియాలకు నిధులు ఇవ్వాలి
### రాయచోటిలో క్రీడా స్టేడియంకు నిధులు ఇవ్వండి
### కేంద్రమంత్రి మన్‌సుఖ్ మాండవీయకు మంత్రి రాంప్రసాద్ వినతి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి14(సాక్ష్యం):
సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యం లో క్రీడాంధ్రప్రదేశ్ సాకారం దిశగా అడుగులు పడుతున్నాయని డిల్లీ పర్యటనలో రాష్ట్ర రవాణా యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. కేంద్ర కార్మిక ఉపాధి క్రీడ యువజన సర్వీసుల శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయతో మంత్రి రాంప్రసాద్ రెడ్డి భేటీ అయ్యారు. ఏప్రిల్ నెలలో ఏపిలో పర్యటించనున్న కేంద్ర మంత్రి మన్‌సుఖ్ మాండవీయ రాష్ట్రంలో ఇ-స్పోర్ట్స్ ఎకోసిస్టమ్ అభివృద్ధికి మద్దతు కోరినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో అన్ని నగరాలలో క్రీడ మౌలిక సదుపాయాల నిర్మాణానికి రూ 280.9 కోట్ల రూపాయలు కేటాయించాలని కేంద్రానికి మంత్రి రాంప్రసాద్ రెడ్డి విన్నవించారు. రాయచోటిలో క్రీడా సముదాయ నిర్మాణం కోసం కేంద్రం నుండి రూ 42.62 కోట్ల రూపాయల ప్రాజెక్టు సహకారం అందించాలని మంత్రి ప్రతిపాదన చేశారు. రాయచోటిలో జిల్లా స్థాయి ఖేలో ఇండియా హాకీ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరిన మంత్రి, రాయచోటిలో క్రీడా సముదాయ నిర్మాణానికి మంత్రి ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలో క్రీడాంధ్రప్రదేశ్ సాకారం దిశగా అడుగులు వేస్తున్నామని, ఇప్పటికే అత్యుత్తమ నూతన క్రీడా పాలసీ, క్రీడా యాప్ ఆవిష్కరణ వంటి అంశాలు కూటమి ప్రభుత్వం హయంలో జరిగాయని మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో నూతనంగా నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ రాష్ట్ర స్థాయి ఖేలో ఇండియా సెంటర్, జిల్లా స్థాయిలో ఖేలో ఇండియా కేంద్రాలు ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రికి రాంప్రసాద్ రెడ్డి వినతి పత్రం సమర్పించారు. యువతకు కావాల్సిన మౌలిక సదుపాయాలు అందించడానికి కేంద్ర ప్రభుత్వం



పూర్తిస్థాయిలో సహకారాలు అందించాలని కోరారు. రాష్ట్రంలో క్రీడా సముదాయం ఏర్పాటు ద్వారా, 'మల్టీపర్పస్ హాల్, అథ్లెటిక్స్ ట్రాక్, ఫుట్‌బాల్ ఫీల్డ్, స్విమ్మింగ్ పూల్' వంటి సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని. ఈ మౌలిక సదుపాయాలు కేవలం క్రీడా ప్రతిభను ప్రోత్సహించడమే కాకుండా, యువత అభివృద్ధి సమాజంతో అనుసంధానం చేస్తూ అవకాశాలను అందిస్తాయని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చాలా పట్టణాలు/నగరాలలో ప్రాథమిక క్రీడా మౌలిక సదుపాయాలు లేవని, కొన్ని ప్రతిపాదనలు సమర్పించారు. రాష్ట్రంలో ప్రాథమిక క్రీడా మౌలిక సదుపాయాల స్థాపన కోసం ప్రతిపాదన బ్జడెట్ ను మంజూరు చేయాలని మంత్రి రాంప్రసాద్ రెడ్డి కోరారు. రాష్ట్రంలో అన్ని నగరాలలో క్రీడ మౌలిక సదుపాయాల నిర్మాణానికి 280.9 కోట్ల రూపాయల బ్జడెట్ కేటాయించాలని, రాయచోటిలో క్రీడా సముదాయ నిర్మాణం కోసం కేంద్రం నుండి 42.62 కోట్ల రూపాయల ప్రాజెక్టు కు సహకారం అందించాలని, రాయచోటిలో జిల్లా స్థాయి ఖేలో ఇండియా హాకీ కేంద్రాన్ని ఏర్పాటుకు చేసి రాయచోటి లో క్రీడా సముదాయ నిర్మాణానికి ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రంలో నూతనంగా నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ రాష్ట్ర స్థాయి ఖేలో ఇండియా సెంటర్, జిల్లా స్థాయిలో ఖేలో ఇండియా కేంద్రాలు ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి ఆంధ్రప్రదేశ్ కు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని, ఏప్రిల్ నెలలో ఏపీలో పర్యటించనున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. రాయచోటిలో క్రీడా సముదాయ నిర్మాణం కోసం కేంద్రం నుండి 42.62 కోట్ల రూపాయల ప్రాజెక్టు సహకారం అందించాలని, రాయచోటిలో రాష్ట్రస్థాయి ఖేలో ఇండియా హాకీ కేంద్రాన్ని ఏర్పాటుకు చేసి రాయచోటిలో క్రీడా సముదాయ నిర్మాణానికి ప్రత్యేక దృష్టి సారించాలని కేంద్ర మంత్రిని ప్రత్యేకంగా కోరారు. దేశంలోనే ఇ-స్పోర్ట్స్‌కు కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ ఆంధ్రప్రదేశ్‌లో ఇ-స్పోర్ట్స్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం నుండి సహాయాన్ని మంత్రి రాంప్రసాద్ రెడ్డి కోరారు.- రాష్ట్రంలో స్థిరమైన ఇ - స్పోర్ట్స్ వ్యవస్థను నెలకొల్పడానికి రాబోయే నాలుగు సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం నుండి ?255 కోట్లు ఆర్థిక సహాయం అందించాలని మంత్రి కోరారు. తద్వారా దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ను ఇ-స్పోర్ట్స్‌కు కేంద్రంగా చేయాలనే లక్ష్యంగా పని చేయడానికి వెసులుబాటు ఉంటుందని తెలిపారు.- క్రీడల జాబితాలో ఇ-స్పోర్ట్స్ చేర్చబడిందని, ఇ స్పోర్ట్స్ ద్వారా అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సాహకాలు అందుతున్నాయని తెలిపారు.

## ఉత్తమ ముఖ్యమంత్రుల జాబితాలో బాబు

### అభినందనలు తెలిపిన మంత్రి పార్థసారథి

విజయవాడ,ఫిబ్రవరి14(సాక్ష్యం):
దేశంలోని ఉత్తమ ముఖ్యమంత్రుల జాబితాలో నాలుగో స్థానంలో నిలిచిన ఏపీ సీఎం చంద్రబాబుకు.. గృహ నిర్మాణ, సమాచారశాఖ మంత్రి కొలుసు పార్థసారథి అభినందనలు తెలిపారు. ఇండియాటుడే సర్వేలో చంద్రబాబు నాలుగో స్థానంలో నిలవడం తమకు గర్వకారణమని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన 8 నెలల్లోనే ఐదో స్థానం నుంచి నాలుగో స్థానానికి చేరుకోవడం



సంక్షేమం కోసం ఆయన పడుతున్న శ్రమ, పట్టుదలతో పనిచేస్తున్న తీరుకు నిదర్శనమన్నారు. కొద్ది నెలల్లోనే రూ.6.5 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించడం ప్రజలకు, పెట్టుబడి దారులకు ఆయన మీద ఉన్న నమ్మకాన్ని ప్రతిబింబిస్తోందన్నారు. ఐదేళ్లపాటు అన్ని రంగాల్లో విధ్వంసాన్ని చవిచూసిన రాష్ట్రాన్ని మళ్లీ ప్రగతి పట్టా లెక్కించేందుకు ముఖ్యమంత్రి నిరంతరం శ్రమించడం అందరికీ మార్గదర్శకమని తెలిపారు. ప్రజలకు వాగ్దానం చేసిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయటానికి, యువతకు ఉద్యోగ.. ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వ యంత్రాంగాన్ని సీఎం ముందుండి నడిపిస్తున్నారన్నారు. సీఎం మార్గదర్శకత్వంలో తాము కూడా అన్ని విధాలుగా కష్టపడుతున్నామని తెలిపారు. ఎన్నికల హామీల మేరకు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి 20 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఆశయాన్ని ప్రభుత్వం త్వరలోనే చేరుకుంటుందని మంత్రి పార్థసారథి వెల్లడించారు.

## వంటమనిషితో అసభ్య ప్రవర్తన

### స్తంభానికి కట్టేసి చితకబాదిన గ్రామస్థులు

ఒంగోలు,ఫిబ్రవరి14(సాక్ష్యం):
వంట మనిషితో అసభ్యంగా ప్రవర్తించి, ఆమెపై చెప్పుతో దాడి చేసిన ఓ ఉపాధ్యాయుడికి శాస్తి చెప్పారు. అదే గ్రామానికి చెందిన కొందరు పట్టుకుని దేహశుద్ధి చేశారు. విద్యుత్ స్తంభానికి కట్టేసి పోలీసులకు అప్పగించారు. ఈ ఘటన ప్రకాశం జిల్లా కురిచేడు మండలం పడమర నాయుడుపాలెం పంచాయతీలోని వీవై కాలనీలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వేముల వెంకట రవికుమార్ స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. అదే పాఠశాలలో వంట మనిషిగా పనిచేస్తున్న మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా చెప్పుతో కొట్టాడు. విషయం తెలుసుకున్న ఆ గ్రామ పెద్దలు ఉపాధ్యాయుడిని నిలదీయగా.. 'మీరేంటి నాకు చెప్పేది..' అంటూ వారిపై ఎదురుదాడికి దిగాడు. రవికుమార్ ఎంతకూ వినకపోవడంతో స్థానికులు విద్యుత్ స్తంభానికి కట్టేసి దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఉపాధ్యాయుడిని పీఎస్‌కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న మండల విద్యాశాఖ అధికారి నాయక్ పాఠశాలకు వెళ్లి ఘటనపై ఆరా తీశారు. ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వనున్నట్లు తెలిపారు.

## వివరాలు సేకరించడం.. రెక్కీతో చోరీ చేయడం

### ఎలక్ట్రానిక్ పరికరాల ఘరానా దొంగల పట్టివేత
### రూ.2.5కోట్ల విలువైన ఐ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు స్వాధీనం
### వివరాలు వెల్లడించిన విజయవాడ సీపీ రాజశేఖర్‌బాబు

విజయవాడ,ఫిబ్రవరి14(సాక్ష్యం):
వాళ్లంతా చూడ్డానికి చిన్న చిన్న పనులు చేసుకునే రోజువారీ కూలీలే అయినా..దేశ వ్యాప్తంగా ఎక్కడ ఎలక్ట్రానిక్ వేర్‌హౌస్‌లు ఉన్నాయో వివరాలు సేకరిస్తారు. ముందుగా రెక్కీ నిర్వహించి.. ఎవరికీ దొరక్కుండా ఉండేందుకు పక్కా ప్లాన్‌తో దోపిడీ చేస్తారు. తాజాగా విజయవాడ నగరంలో సంచలనం రేపిన రూ.2.5కోట్ల విలువైన ఐ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాల చోరీ కేసులో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. విజయవాడ పోలీసులు ఏర్పాటు చేసిన సురక్ష పథకం నిందితులను పట్టించింది. వారి నుంచి రూ.2.5కోట్ల విలువైన ఐ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు స్వాధీనం చేసుకున్నారు.కేసు వివరాలను విజయవాడ సీపీ రాజశేఖర్‌బాబు శుక్రవారం మీడియాకు వెల్లడించారు. ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన డీప్ చంద్ ప్రజాపతి కార్ ట్రావెల్స్ నిర్వహిస్తున్నాడు. అతని స్నేహితులైన సునీల్ కుమార్, జయప్రకాష్‌లు విజయవాడలోని వేర్ హౌసింగ్‌లో ఐఫోన్లు చోరీ చేద్దామని చర్చించారు. ఈనెల 5న చోరీ చేసేందుకు విజయవాడకు చేరుకున్నారు. మొత్తం ఆరుగురు కలిసి దోపిడీ చేసేందుకు స్కెచ్ వేశారు. ముందుగా రెక్కీ నిర్వహించారు. మొదట గోడౌన్ రేకులు కట్ చేశారు. ఆ తర్వాత పోలీసులకు దొరక్కుండా ఉండేందుకు సీసీ కెమెరా వైరును కట్ చేశారు. దర్జాగా రూ.2.5కోట్ల విలువ చేసే సరుకును దోచేశారు. వేర్ హౌస్ యజమాని ఇచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసిన పటమట పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఆ ప్రాంతంలో ఉన్న సీసీ కెమెరాల ద్వారా నిందితుల కారును గుర్తించి.. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా కారు బిహార్‌లో ఉన్నట్లు గుర్తించి.. అక్కడి పోలీసులకు సమాచారం అందించారు. బిహార్ పోలీసుల సాయంతో నిందితులను అరెస్ట్ చేశారు. రెండు గంటలు ఆలస్యమైతే నిందితులు సెల్ ఫోన్లను నేపాల్‌లో విక్రయించే వారని సీపీ రాజశేఖర బాబు తెలిపారు. రంజిత్ అనే వ్యక్తి నిందితులకు గోడౌన్ల వివరాలు అందిస్తారని పోలీసులు గుర్తించారు. విజయవాడ సిటీ పరిధిలో సురక్ష పథకంలో భాగంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయటంతో నిందితులను సులువుగా గుర్తించగలిగామని సీపీ తెలిపారు.

## రాజకీయ ముసుగులో నేరస్థుల రాక

### ఎంత ప్రమాదమో గత ఐదేళ్లలో చూశాం
### పార్టీ నేతలతో చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

అమరావతి,ఫిబ్రవరి14(సాక్ష్యం):
నేరస్థులు రాజకీయ ముసుగులో ఉంటే ప్రజాస్వామ్యానికి పెనుముప్పు అని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో గత ఐదేళ్లు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన వారు ఇప్పుడు కొత్త దారులు వెతుక్కుంటున్నారన్నారని జగన్‌ను, వైకాపాను ఉద్దేశించి అన్నారు. ఒక అబద్దాన్ని పదే పదే చెప్పి నిజమని నమ్మించాలన్నది వారి తాపత్రయమని మండిపడ్డారు. స్వార్థ ప్రయోజనాల కోసం ఎంతటివారినైనా ముంచేందుకు వారు వెనుకాడరని స్పష్టం చేశారు. నా దళితులు.. నా దళితులు అంటూనే వారిని నట్టేట ముంచే రకాలని వెల్లడించారు. ఆటవిక రాజ్యంలోనే దాడులు, ఊచకోతలు, విధ్వంసాలు, హత్యలు జరుగుతాయని.. మనది ప్రజాస్వామ్యం, ఇక్కడంతా చట్టపరంగానే పరిపాలన సమర్థంగా నడుస్తుందని పేర్కొన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో అందుబాటులో ఉన్న నేతలతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికలు, కార్యకర్తల సంక్షేమంపై ప్రధానంగా చర్చించారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎవరికి మద్దతు ఇవ్వాలనే అంశంపై త్రిసభ్య కమిటీ ఏర్పాటుకు సమావేశంలో చంద్రబాబు నిర్ణయించారు. ఎంపీ భరత్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, ఏఎస్



రామకృష్ణలతో కమిటీ ఏర్పాటు చేయనున్నారు. ఉమ్మడి ఉభయగోదావరి, కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను సీరియస్‌గా తీసుకుని పనిచేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు. భారీ మెజారిటీతో ఆలపాటి రాజా, పేరాబత్తుల రాజశేఖర్‌లను గెలిపించాలని తెలిపారు. ఈ భేటీలో నిమ్మల రామానాయుడు, పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ అశోక్ బాబు, చింతమనేని ప్రభాకర్, జవహర్ తదితరులు పాల్గొన్నారు.

# ఛాంపియన్‌గా నిలిచిన జట్టుకు 20కోట్లు

## 53 శాతం పెరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ప్రైజ్ మనీ
## ప్రకటించిన ప్రైజ్ మనీ మొత్తాన్ని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్

2025 ఛాంపియన్స్ ట్రోఫీకి కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్



ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభం కానుంది. ఇదిలా ఉండగా, అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ప్రైజ్ మనీని ప్రకటించింది. 8 జట్ల మధ్య జరిగే ఈ టోర్నమెంట్ కోసం ఐసీసీ భారీ ప్రైజ్ మనీని అందించనుంది. విశేషమేమిటంటే, గత ఛాంపియన్స్ ట్రోఫీతో పోలిస్తే ప్రైజ్ మనీని 53% పెంచారు. అదే సమయంలో, గ్రూప్ దశలో మ్యాచ్‌లు గెలిచినందుకు జట్లకు ప్రత్యేకంగా డబ్బు అందనుంది. టోర్నమెంట్‌లో చివరి స్థానంలో నిలిచిన జట్టు కూడా ఖాళీ చేతులతో తిరిగి రాదన్నమాట. 8 సంవత్సరాల తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీ తిరిగి రాబోతోంది. ఈ టోర్నమెంట్ ఇంతకు ముందు 2017 సంవత్సరంలో జరిగింది. ఈసారి ప్రైజ్ మనీ మునుపటి ఎడిషన్‌తో పోలిస్తే 53% పెంచారు. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ మొత్తం ప్రైజ్ మనీ %ఖావి%6.9 మిలియన్లు. ఈసారి ఛాంపియన్‌గా నిలిచిన జట్టుకు 2.24 మిలియన్ అమెరికన్ డాలర్లు అంటే దాదాపు 20 కోట్ల రూపాయలు అందనున్నాయి. అదే సమయంలో, రన్నరప్ జట్టుకు 1.12 మిలియన్ డాలర్లు అంటే దాదాపు 10 కోట్ల రూపాయలు లభిస్తాయి. దీనితో పాటు, సెమీ-ఫైనల్లో ఓడిన రెండు జట్లకు కూడా దాదాపు రూ.5 కోట్ల ప్రైజ్ మనీ దక్కనున్నాయి.
ప్రత్యేకత ఏమిటంటే గ్రూప్ దశలో ఎలిమినేట్ అయ్యే జట్లు కూడా ఖాళీ చేతులతో వెళ్లవు. ఐదవ లేదా ఆరవ స్థానంలో నిలిచిన జట్లకు 3.5 లక్షల డాలర్లు, అంటే దాదాపు 3 కోట్ల రూపాయలు లభిస్తాయి. అదే సమయంలో, 7వ, 8వ స్థానాల్లో నిలిచిన జట్లకు 1 లక్ష 40 వేల డాలర్లు అంటే 1 కోటి 20 లక్షల రూపాయలు అందనున్నాయి. ఇది కాకుండా, గ్రూప్ దశలో ప్రతి విజయానికి 34 వేల డాలర్లు అంటే సుమారు 30 లక్షల రూపాయలు దక్కనున్నాయి. మరోవైపు, ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్నందుకు ఎనిమిది జట్లకు %వి%125,000 అంటే విడివిడిగా సుమారు రూ.1 కోటి ఇవ్వనున్నారు.




## బుమ్రా అత్యుత్తమ బౌలర్లలో ఒకడు

### బుమ్రా లేకుండా గెలవడం నేర్చుకోండి
### ఛాంపియన్స్ ట్రోఫీలో టీమ్‌ఇండియానే ఫేవరెట్
### టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్

2025 ఛాంపియన్స్ ట్రోఫీకి భారత స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా దూరం అవ్వడం అభిమానులను ఆందోళనకు గురిచేస్తోంది. పలువురు మాజీలు కూడా బుమ్రా లేకపోతే భారత్ కష్టపడాల్సి వస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ ఇంట్రెస్టింగ్ స్టేట్‌మెంట్ ఇచ్చాడు. బుమ్రా లేకపోయినా కూడా టీమ్‌ఇండియా మ్యాచ్ ఆడడం నేర్చుకోవాలని అన్నాడు. 'ఛాంపియన్స్ ట్రోఫీలో ఇప్పటికీ టీమ్‌ఇండియానే ఫేవరెట్ అని నమ్ముతున్నాను. బుమ్రా అత్యుత్తమ బౌలర్లలో ఒకడు. మ్యాచ్‌ను గెలిపించగల సత్తా అతడికి ఉంది. అయితే బుమ్రా లేకపోయినా, జట్టులో జడేజా, షమీ, అర్షదీప్, కుల్దీప్‌లాంటి అనుభవజ్ఞులు ఉన్నారు. టీమ్‌ఇండియా ఫేవరెటే, అందుకే ఫేవరెట్‌లాగే మాదిరిగానే ఆడాల్సి ఉంటుంది. మనం టోర్నీ గెలవాలని అనుకుంటే, బుమ్రా లేకపోయినా సరే మ్యాచ్ ఆడడం నేర్చుకోవాలి' అని హర్భజన్ తన యూట్యూబ్ ఛానెల్ చిట్‌చాట్‌లో అభిప్రాయపడ్డాడు. 'భారత్ జట్టు సామర్థ్యం చూసి తర్వాతే టీమ్‌ఇండియా ఫేవరెట్ అని అంటున్నా. రోహిత్, విరాట్ ఫామ్‌లోకి వచ్చారు. శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్ నిలకడగా పరుగులు సాధిస్తున్నారు. ఓవరాల్‌గా బ్యాటింగ్, బౌలింగ్ రెండు విభాగాల్లో మనోళ్లు అద్భుతంగా రాణిస్తున్నారు. అయితే డెత్ ఓవర్లలో ప్రత్యర్థి జట్లకు స్వల్ప పరుగులు అవసరమైనప్పుడు మాత్రం బుమ్రా గుర్తొస్తాడు' అని భజ్జీ పేర్కొన్నాడు.గతనెల ఆస్ట్రేలియా పర్యటనలో సిడ్నీలో జరిగిన చివరి టెస్ట్ సందర్భంగా బుమ్రాకు వెన్నునొప్పి వచ్చింది. ఆ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో బౌలింగ్ చేయలేదు. అప్పటి నుంచి బుమ్రా ఆటకు దూరంగా ఉన్నాడు. బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ)లో వైద్య బృందం పర్యవేక్షణలో ఉన్నాడు. ప్రస్తుతం అతడి మెడికల్ రిపోర్ట్ బాగానే ఉన్నా, రిస్క్ తీసుకోవడం ఇష్టం లేని సెలక్షన్ టీమ్ బుమ్రాకు రెస్ట్ ఇచ్చింది.

## ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి
# కౌంట్‌డౌన్ ప్రారంభం

### టోర్నమెంట్ కు ఆతిథ్యం ఇస్తున్న పాకిస్తాన్
### గాయం కారణంగా పలు జట్ల కీలక ఆటగాళ్లు దూరం



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. ఇప్పుడు ఈ టోర్నమెంట్ ప్రారంభానికి సరిగ్గా 4 రోజులు మిగిలి ఉన్నాయి. హైబ్రిడ్ మోడల్ కింద పాకిస్తాన్ ఆతిథ్యం ఇస్తున్న ఈ టోర్నమెంట్ ప్రయాణం ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభం కానుంది. దీని కోసం అన్ని జట్లు పూర్తిగా సిద్ధంగా ఉన్నాయి. ఐసీసీ గడువు నాటికి అన్ని జట్లు తమ స్క్వాడ్‌లను సిద్ధం చేశాయి. ఈ సంవత్సరం ఛాంపియన్స్ ట్రోఫీలో చాలా మంది గొప్ప ఆటగాళ్ళు ఆడుతున్నారు. కానీ, కొంతమంది స్టార్ ఆటగాళ్ళు అనుకోకుండా తప్పుకున్నారు. ఈ టోర్నమెంట్‌లో భాగం కావడం లేదు. వారిలో కొందరు గాయం కారణంగా దూరంగా ఉండగా, మరికొందరు వ్యక్తిగత కారణాల వల్ల తమ పేర్లను ఉపసంహరించుకున్నారు. ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో తొలిసారి ఆడబోతున్న అఫ్గానిస్తాన్ జట్టు కూడా భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఈ జట్టు యువ స్పిన్ బౌలర్, అల్లా గజన్‌ఫర్ ఛాంపియన్స్ ట్రోఫీకి జట్టులోకి ఎంపికయ్యాడు. కానీ, అతను ఇప్పుడు బయటపడ్డాడు ప్రపంచ క్రికెట్‌లోని ప్రధాన టోర్నమెంట్లలో దక్షిణాఫ్రికా జట్టు తరచుగా అద్భుతమైన ప్రదర్శనను ఇస్తుంది. దక్షిణాఫ్రికాలో అతిపెద్ద ఎక్స్-ఫ్యాక్టర్ ఈ టోర్నమెంట్ మొదటి ఎడిషన్ విజేత అన్రిచ్ నార్జే నిష్క్రమించాడు. అతను గాయం కారణంగా దూరమయ్యాడు. ఇది ప్రోటీస్‌కు పెద్ద దెబ్బ. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో డిఫెండింగ్ ఛాంపియన్ అయిన పాకిస్తాన్ ఈసారి ఆతిథ్యమిస్తోంది. కానీ, దక్షిణాఫ్రికా పర్యటనలో ఆతిథ్య జట్టుకు పెద్ద దెబ్బ తగిలింది. ఆ జట్టు స్టార్ బ్యాట్స్‌మన్ సామ్ అయూబ్ గాయం కారణంగా చాలా కాలం ఆటకు దూరంగా ఉన్నాడు. క్రికెట్‌కు పుట్టినిల్లు అయిన ఇంగ్లాండ్ ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్‌ను గెలుచుకోవాలని చూస్తోంది. కానీ, ఈ జట్టు ఫామ్ ప్రస్తుతం తీవ్రంగా ప్రభావితమైంది. జట్టు పేలవమైన ప్రదర్శనతో పాటు, యువ ఆల్ రౌండర్ జాకబ్ బెథెల్‌ను జట్టులోకి తీసుకోకపోవడం పెద్ద దెబ్బగా మారింది.

## ఐసీసీ ప్రవర్తన నియమావళి ఉల్లంఘన..

### ముగ్గురు పాక్ ప్లేయర్లపై జరిమానా విధింపు

ముక్కోణపు వన్డే సిరీస్ లో ఓవర్ యాక్షన్ చేసినందుకు గాను ముగ్గురు పాకిస్థాన్ క్రికెటర్లపై ఐసీసీ కన్నెర్ర చేసింది. ఐసీసీ ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించినందుకుగాను ముగ్గురు క్రికెటర్లు షాషిన్ షా అఫ్రిది, సౌద్ షకీల్, సబ్ స్టిట్యూట్ ఫీల్డర్ కమ్రాన్ గులామ్ లపై కొరడా ఝుళిపించింది. ఆర్టికల్ 2.12 ను ఉల్లంఘించినందుకుగాను షాషిన్ పై 25 శాతం జరిమానా విధించింది. సౌతాఫ్రికాతో మ్యాచ్ సందర్భంగా ఆ జట్టు బ్యాటింగ్ చేస్తున్నప్పుడు 28వ ఓవర్లో బ్యాటర్ మథ్యూ బ్రిట్జ్కె ను అడ్డుకున్నందుకు గాను ఐసీసీ జరిమానా విధించింది. ఇక షకీల్, గులామ్ .. ఆర్టికల్ 2.5 ఉల్లంఘించినందుకుగాను వారి మ్యాచ్ ఫీజులో 10 శాతం కోత విధించింది. సౌతాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమా రనౌట్ అయిన సందర్భంగా అనుచితంగా సంబరాలు చేసినందుకుగాను వీరిద్దరిపై కొరఢా ఝులిపించింది. అలాగే ఈ ముగ్గురికి ఒక డీ మెరిట్ పాయింట్ కేటాయించింది. గత 24 నెలల్లో వీళ్లు ఒక్క డీ మెరిట్ పాయింట్ కూడా లేకపోవడంతో ప్రస్తుతానికి నిషేధం లాంటి ముప్పులేదు. మరోవైపు తమకు విధించిన శిక్షలను ఆటగాళ్లు అంగీకరించారని ఐసీసీ ఒక ప్రకటనలో తెలిపింది. దీంతో శిక్షపై అప్పీలు లాంటివేమీ లేదని వ్యాఖ్యానించింది. ఇక ఈ మ్యాచ్ లో పాక్ ప్లేయర్ల ఓవరాక్షన్ పై సోషల్ మీడియాలో క్రికెట్ ప్రేమికులు ట్రోల్ చేస్తున్నారు. ముఖ్యంగా సౌతాఫ్రికా బ్యాటర్ మథ్యూను మొరటుగా అడ్డుకున్న షాహిన్ వ్యవహార శైలిని తప్పుపడుతున్నారు.

## ఆర్‌సీబీ అభిమానులు డైహార్డ్ ఫ్యాన్స్

### వారికి ప్రేమ, కోపం రెండు ఎక్కువే
### ఆర్‌సీబీ మహిళా టీమ్ కెప్టెన్ స్మృతి మంధాన

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) అభిమానులను ఉద్దేశించి ఆ ఫ్రాంచైజీ మహిళా టీమ్ కెప్టెన్ స్మృతి మంధాన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆర్‌సీబీ అభిమానులు డైహార్డ్ ఫ్యాన్స్ అని, వారికి ప్రేమ, కోపం రెండు ఎక్కువేనని తెలిపారు. బాగా ఆడితే వారే ప్రశంసిస్తారని, విఫలమైతే మాత్రం గట్టిగానే విమర్శిస్తారని అభిప్రాయపడ్డారు. వుమెన్స్ ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపీఎల్) 2025 సీజన్‌కు రంగం సిద్ధమైంది. శుక్రవారం ఈ క్యాష్ రిచ్ లీగ్‌కు తెరలేవనుండగా.. తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్స్ ఆర్‌సీబీ, గుజరాత్ జెయింట్స్ తలపడుతున్నాయి. ఈ మ్యాచ్ నేపథ్యంలో మాట్లాడిన స్మృతి మంధాన ఆర్‌సీబీ ఫ్యాన్ బేస్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'బయట ఏం జరుగుతుందనేది మాకు అనవసరం. టీమ్‌గా క్వాలిటీ క్రికెట్ ఆడేందుకు ప్రయత్నిస్తాం. ఆర్‌సీబీకి ఫ్యాన్స్ బేస్ భారీ స్థాయిలో ఉంటుంది. మిగతా జట్లతో పోల్చితే మాపై వచ్చే ప్రశంసలు, విమర్శలు కాస్త ఎక్కువగానే ఉంటాయి. ఇలా ఉండటం వల్ల మైదానంలో సమష్టిగా పోరాడుతాం. ఎక్కడికెళ్లినా అభిమానులు ఆర్‌సీబీ అంటూ గట్టిగా నినాదాలు చేయడం బాగుంటుంది. వారి స్లోగన్స్‌ను మేం పాజిటీవ్‌గా తీసుకుంటాం. డబ్ల్యూపీఎల్ వేలం తర్వాత మా జట్టులోని ఆటగాళ్లు చాలా మంది గాయపడ్డారు. దాంతోనే గత సీజన్ విన్నింగ్ టీమ్‌లోని చాలా మంది ఆటగాళ్లు అందుబాటులో లేకుండా పోయారు. మా ఆల్‌రౌండర్ సోఫీ డివైన్ లేకపోవడం మాకు తీవ్రమైన లోటే. గత పదేళ్లుగా ఆమె అంతర్జాతీయ క్రికెట్‌లో అద్భుతంగా రాణించింది. అయితే ఆమె నిర్ణయాన్ని మేం గౌరవిస్తాం. ఆటగాళ్లకు గాయాలు కావడంపై ఇప్పటికే జట్టులో చర్చించాం. అయినా, మా బ్రాండ్ క్రికెట్‌ను ఆడేందుకు ప్రయత్నిస్తాం. మెరుగైన ప్రదర్శన చేసి టైటిల్ నిలబెట్టుకునేందుకు పోరాడుతాం.'అని చెప్పుకొచ్చింది.



# భారత జట్టులో ఐదుగురు స్పిన్నర్లు

### స్పిన్ బలగంతో చాంపియన్స్ ట్రోఫీ బరిలోకి భారత్

ఈసారి టోర్నీలో భారత్ ముందడుగు వేయాలంటే స్పిన్నర్లు అంచనాలను అందుకోవాలిసిందే. మెగాటోర్నీ పాకిస్థాన్ లో జరుగుతున్నప్పటికీ, భారత్ ఆడే మ్యాచ్ లు మాత్రం దుబాయ్ లో జరుగుతాయి. అయితే దుబాయ్ పిచ్ స్పిన్ కు మరీ అంతగా సహకరించక పోయినా ఓ మోస్తరుగా యూజ్ అవుతాయి. ఇటీవలే ఐఎల్ టీ20 టోర్నీ జరగడంతో పిచ్ కాస్త స్పిన్ కు అనుకూలించే అవకాశముందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. మూడు లీగ్ మ్యాచ్ లతో పాటు అన్నీ అనుకున్నట్లు జరిగితే సెమీస్, ఫైనల్ లాంటి మరో రెండు నాకౌట్ మ్యాచ్ లు ఇక్కడ జరిగే అవకాశముంది. ఈ పిచ్ ను అంచనా వేసే ఐదుగురు స్పిన్నర్లను స్క్వాడ్ లోకి తీసుకున్నారని తెలుస్తోంది.
హెడ్ కోచ్ గా బాధ్యతలు స్వీకరించాక, వీలైనంత ఎక్కువ మంది ఆల్ రౌండర్లను తుది జట్టులో ఆడించేందుకే గౌతం గంభీర్ మొగ్గు చూపుతున్నాడు. తాను బాధ్యతలు స్వీకరించిన కొత్తలో స్పెషలిస్టు బ్యాటర్లను కూడా బౌలింగ్ నేర్చుకోమని సూచించాడు. తాజాగా ఎదురైన ఓటముల నేపథ్యంలో తన దూకుడు కాస్త తగ్గింది. అయితే జట్టులో ఆల్ రౌండర్లు ఉండాలనే తన విధానానికే సై అంటున్నాడు. అటు బ్యాటింగ్ లోనూ, ఇటు బౌలింగ్ లోనూ భారత్ కు అనేక ప్రయోజనాలు ఆల్ రౌండర్ల వల్ల సిద్ధిస్తాయి. డీప్ బ్యాటింగ్ లైనప్ తోపాటు ఆనేక బౌలింగ్ ఆప్షన్లు కనిపిస్తాయి. ఇంగ్లాండ్ తో ఇటీవల జరిగిన రెండు వైట్ బాల్ సిరీస్ ల్లోనూ మనం ఈ తేడాను గమనించవచ్చు. సీమ్ ఆల్ రౌండర్ల కొరత ఉండటంతోనే స్పిన్ ఆల్ రౌండర్ల వైపు గంభీర మొగ్గు చూపాడని తెలుస్తోంది. నిజానికి నాన్ ట్రావెలింగ్ రిజర్వ్ కేటగిరీలో సీమ్ ఆల్ రౌండర్ శివమ్ దూబేను కూడా రెడీ చేసినట్లు సమాచారం.
తురుపు ముక్క జస్ ప్రీత్ బుమ్రా గాయంతో టోర్నీకి దూరం కావడం, గాయం నుంచి కోలుకున్న మహ్మద్ షమీ అంతగా ప్రభావం చూపించకపోవడంతో కొత్త పేసర్లు హర్షిత్ రానా, అర్షదీప్ లను కూడా స్క్వాడ్ లోకి తీసుకున్నారు. ఒకవేళ షమీ గాయం తిరగబెడితే వీరిద్దరే పేస్ భారాన్ని మోయాలి. దీంతో అనుభవజ్ఞులైన స్పిన్నర్లకు పెద్ద పీట వేశారని తెలుస్తోంది. పిచ్, ప్రత్యర్థిని బట్టి ఇద్దరు ఫ్రంట్ లైన్ స్పిన్నర్లు వరుణ్ యాదవ్, కుల్దీప్ యాదవ్ లకు తుదిజట్టులో చోటు కల్పించే అవకాశం ఉంది. వీరితోపాటు అక్షర్ పటేల్, రవీంద్ర జడేజాలకు తుదిజట్టులో చోటు ఖాయమని చెప్పవచ్చు. న్యూజిలాండ్ వంటి జట్టుపై వాషింగ్టన్ సుందర్ ఎఫెక్టివ్ గా పని చేస్తాడు. ఇలా పలు ప్రత్యమ్నాయాలను టీమ్ మేనేజ్మెంట్ పరిశీలిస్తోంది. ఇక దుబాయ్ లో పిచ్ పొడి బారి క్రాక్స్ రాకుండా గడ్డితో కప్పి ఉంచడంతో స్పిన్నర్లకు ఏ మేరకు సహకరిస్తుందోనని పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఏదేమైనా టీమిండియా నాకౌట్ చేరుకోవడం స్పిన్నర్లపైనే ఆధారపడి ఉందని చెప్పుకోవచ్చు.



ఈనెల 19 నుంచి ప్రారంభమయ్యే ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీకి భారత్ స్పిన్ బలగంతో సిద్ధమైంది. ఎన్నడూ లేని విధంగా జట్టులో ఐదుగురు స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా రూపంలో అందుబాటులో ఉన్నారు.

# ఈడెన్ గార్డెన్స్‌లో 2025 ఐపీఎల్ ఫైనల్?

### త్వరలోనే ఐపీఎల్ 2025 పూర్తి షెడ్యూల్ విడుదల
### మార్చి 21న ఇండియన్ ప్రీమియర్ లీగ్ మొదలు

క్రికెట్ ఫ్యాన్స్‌కు కిక్ ఇచ్చే టోర్నమెంట్లు వరుసగా వస్తున్నాయి. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ, ఆ తర్వాత ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఒకదాని తర్వాత ఒకటి జరగనున్నాయి. దీంతో ఈ ఫిబ్రవరి నుంచి దాదాపు మే వరకు ఫ్యాన్స్‌కి అన్‌లిమిటెడ్ క్రికెట్



ఎంటర్‌టైన్‌మెంట్ లభించనుంది. ఈ నెల 19న ప్రారంభమయ్యే ఛాంపియన్స్ ట్రోఫీ మార్చి 9న ముగుస్తుంది. ఆ వెంటనే మార్చి 21న 2025 ఇండియన్ ప్రీమియర్ లీగ్2025 సీజన్ ప్రారంభమవుతుందని భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు స్పష్టం చేసింది. అయితే ఐపీఎల్ 18వ ఎడిషన్ మొత్తం షెడ్యూల్ ఇంకా విడుదల కాలేదు. కేవలం 38 రోజుల్లో టోర్నమెంట్ ప్రారంభం కానుంది. దీంతో త్వరలోనే బీసీసీఐ ఐపీఎల్ పూర్తి షెడ్యూల్ విడుదల చేస్తుందని కొన్ని నివేదికలు సూచిస్తున్నాయి. స్పోర్ట్స్ టాక్ రిపోర్ట్ ప్రకారం, ఒక వారంలో, బీసీసీఐ 2025 సీజన్ పూర్తి షెడ్యూల్‌ను ప్రకటించనుంది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభమయ్యే ముందే ఈడెన్ గార్డెన్స్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్)తో ఎవరు తలపడుతారో తెలిసిపోతుంది. డిఫెండింగ్ ఛాంపియన్ ఈవెంట్‌ను ప్రారంభించడం ఐపీఎల్ ట్రెడిషన్. కాబట్టి మార్చి 21న కేకేఆర్‌తో మొదటి మ్యాచ్ ఎవరు ఆడతారో వేచి చూడాలి. ఈసారి ఈడెన్ గార్డెన్స్ ఐపీఎల్ 18వ ఎడిషన్ చివరి మ్యాచ్‌కి ఆతిథ్యం ఇస్తుందని భావిస్తున్నారు. ప్లేఆఫ్ 2 కూడా కోల్‌కతాలో ఆడే అవకాశాలు ఉన్నట్లు భావిస్తున్నారు. ప్లేఆఫ్ 1, ఎలిమినేటర్ మ్యాచ్‌ల విషయానికొస్తే, అవి సన్‌రైజర్స్ హైదరాబాద్ హోమ్ గ్రౌండ్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరుగుతాయని సమాచారం. ఈ సీజన్‌లో మొత్తం 74 మ్యాచ్‌లకు 10 జట్లకు 11 వేదికలను ఉపయోగించనున్నట్లు గతంలో నిర్ధారించారు. దీంతో రాజస్థాన్ రాయల్స్ న్యూట్రల్ వెన్యూలో రెండు హోమ్ మ్యాచ్‌లు ఆడుతుంది. అంటే రాజస్థాన్ జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో ఐదు మ్యాచ్‌లు, అస్సాంలోని బర్సాపరా క్రికెట్ స్టేడియంలో రెండు మ్యాచ్‌లు ఆడనుంది.
అలానే ఢిల్లీ క్యాపిటల్స్ , గత సంవత్సరం మాదిరిగానే, వైజాగ్ స్టేడియంలో తమ రెండు హోమ్ మ్యాచ్‌లను ఆడనుంది. మిగిలిన హోమ్ గేమ్‌లు (ఐదు) ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరుగుతాయి. పిచ్ క్వాలిటీని మెయింటైన్ చేయడానికి.. లోకల్ మ్యాచ్‌లు, ప్రాక్టీస్ సెషన్లు లేదా సీజన్‌కు ముందు ఏదైనా అనధికారిక ఈవెంట్లకు ఐపీఎల్ వెన్యూలను ఉపయోగించకూడదని స్టేట్ అసోసియేషన్లకు బీసీసీఐ స్పష్టం చేసింది. అలానే మొదటి సారి 2025లో ఐసీసీ ప్లేయర్స్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు చేస్తున్నారు. క్రికెటర్లు చేసే తప్పులకు ఐసీసీ రూల్స్ ప్రకారం చర్యలు ఉంటాయి. ఈ నిబంధనలతో, స్లో ఓవర్ రేట్ల కారణంగా కెప్టెన్లు, జట్లపై భారీ జరిమానాలు ఉండవచ్చు. కొన్ని గత ఎడిషన్ల మాదిరిగా, 2025లో మిడ్-సీజన్ ట్రాన్స్‌ఫర్ విండో ఉండదు. దీని వలన జట్లు తమ స్క్వాడ్‌లను ప్రారంభం నుంచి కచ్చితంగా ప్లాన్ చేసుకోవాలి. మార్చి 21కి ముందే తమ స్క్వాడ్‌లతో ఆయా ఫ్రాంచైజీలు ప్రీ-సీజన్ శిక్షణా శిబిరాలకు సిద్ధమవుతున్నాయి. గతంలో కొన్ని ఐపీఎల్ మ్యాచ్‌లను నిర్వహించిన గౌహతి, ధర్మశాలకు మళ్లీ అవకాశం ఇవ్వనున్నారు. గత సీజన్‌లో వివాదాస్పదంగా మారిన ఇంపాక్ట్ ప్లేయర్ రూల్, 2025 లో కూడా అమల్లో ఉంది.



# ZEE5లో ఫిబ్రవరి 15 నుంచి స్ట్రీమింగ్ కానున్న 'మ్యాక్స్'

2024లో కన్నడలో అత్యధిక గ్రాసర్‌గా నిలిచిన మ్యాక్స్ డిజిటల్ ప్రీమియర్ ప్రకటన.. కన్నడ, తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ మాస్ ఎంటర్‌టైనర్ ఆఫ్ ది ఇయర్ అయిన 'మ్యాక్స్' డిజిటల్ ప్రీమియర్‌ను ZEE5 ప్రకటించింది, కన్నడ బాద్ షా రీసెంట్ బ్లాక్ బస్టర్ 'మ్యాక్స్' మూవీ ఫిబ్రవరి 15న రాత్రి 7:30 గంటలకు జీ5లో స్ట్రీమింగ్ కానుంది. నూతన దర్శకుడు విజయ్ కార్తికేయ డైరెక్షన్‌లో వచ్చిన ఈ హై ఆక్టేన్, హార్ట్ రేసింగ్ రోలర్‌కోస్టర్ మూవీకి థియేటర్లో మంచి రెస్పాన్స్ వచ్చింది. మాస్ అవతార్‌లో కిచ్చా సుదీప్ చాలా కొత్తగా కనిపించారు. కన్నడ బాక్సాఫీస్ వద్ద మ్యాక్స్ రికార్డులు సృష్టించింది. కన్నడతో పాటు తెలుగు, తమిళం, మలయాళంలోనూ మంచి ఆదరణను దక్కించుకుంది. కిచ్చా సుదీప్‌తో పాటుగా ఈ చిత్రంలో వరలక్ష్మి శరత్‌కుమార్, సంయుక్త హోర్నాడ్, సుకృతా వాగ్లే, సునీల్, అనిరుద్ భట్ వంటి వారి నటించి మెప్పించారు. కలైపులి ఎస్. థాను (వి క్రియేషన్స్), కిచ్చా సుదీప (కిచ్చా క్రియేషన్స్) నిర్మించిన ఈ థ్రిల్లింగ్ చిత్రం ఇప్పటికే 2024లో అత్యధిక వసూళ్లు సాధించిన కన్నడ చిత్రంగా నిలిచింది. ఇక ఈ మ్యాక్స్ ZEE5లోకి వచ్చే సమయం ఆసన్నమైంది.పోలీసు ఇన్‌స్పెక్టర్ అర్జున్ మహాక్షయ్ (కిచ్చా సుదీప్)గా మ్యాక్స్‌లో కిచ్చా సుదీప్ అదరగొట్టేశారు. పోలీస్ ఆఫీసర్ పవర్, గ్యాంగ్ స్టర్‌లను పరుగులు పెట్టించే నిజాయితీ గల పోలీస్ ఆఫీసర్ పాత్రలో కిచ్చా సుదీప్ మెప్పించారు. ఒక్క రాత్రిలో జరిగే ఘటనలను ఎంతో గ్రిప్పింగ్‌గా చూపించి ఆడియెన్స్‌ను ఆకట్టుకున్నారు. జీ5లోకి మ్యాక్స్ డిజిటల్ స్ట్రీమింగ్ అవుతున్న సందర్భంగా..ZEE5 ప్రతినిధి మాట్లాడుతూ.. 'అల్టిమేట్ మాస్ బ్లాక్‌బస్టర్ అయిన మ్యాక్స్ చిత్రాన్ని ZEE5 ప్రేక్షకులకు అందించడం పట్ల మేం సంతోషంగా ఉన్నాం. కిచ్చా సుదీప్, సినిమా టీం ఇచ్చిన ఈ సహకారం మాకు ఒక అద్భుతమైన మైలురాయిని అందించేలా చేసింది. మ్యాక్స్ ఒక థ్రిల్లింగ్ యాక్షన్-ప్యాక్డ్ రైడ్, హై-ఆక్టేన్ డ్రామాగా అందరినీ ఆకట్టుకుంది. గ్రిప్పింగ్ స్టోరీలైన్, కిచ్చా సుదీప్ అద్భుతమైన యాక్టింగ్‌కు జీ5 వీక్షకులు కూడా ఆశ్చర్యపోతారని మేం నమ్ముతున్నాం. బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన విజయం సాధించడంతో.. కన్నడ, తెలుగు, తమిళం, మలయాళంలోని అభిమానులకు అదే ఆడ్రినలిన్ రష్‌ని నేరుగా మా వీక్షకులకు అందించబోతోన్నాం' అని అన్నారు. కిచ్చా సుదీప్ మాట్లాడుతూ..'మ్యాక్స్ మూవీ ZEE5లో స్ట్రీమింగ్ అవుతుండంట నాకు ఆనందంగా ఉంది. ముఖ్యంగా థియేటర్లలో విడుదలైన క్షణం నుంచి అభిమానులు, ఆడియెన్స్‌ను నుంచి ప్రేమ లభిస్తూనే వచ్చింది. పోలీస్ ఇన్‌స్పెక్టర్ అర్జున్ మహాక్షయ్ పాత్రలో నటించడం గొప్ప అనుభవం. యాక్షన్, ఎమోషన్, ఇంటెన్స్ డ్రామాతో నిండిన ఈ మూవీని ఇప్పుడు జీ5లో అందరూ చూడబోతోన్నారు. మాక్స్ డిజిటల్‌గా ప్రీమియర్‌లను ప్రదర్శిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది. ఇక ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా మరింత ఎక్కువ మందికి చేరుతుందని ఆశిస్తున్నాను' అని అన్నారు. దర్శకుడు విజయ్ కార్తికేయ మాట్లాడుతూ.. 'మ్యాక్స్ జర్నీ నాకు ఎంతో ప్రత్యేకం. నాకు ఈ ప్రయాణం ఒక అద్భుతమైన అనుభవం. సినిమా అందరికీ నచ్చినందుకు, మెచ్చినందుకు చాలా గర్వపడుతున్నాను. ప్రేక్షకులను కట్టిపడేసేలా గ్రిప్పింగ్, యాక్షన్‌తో కూడిన కథను రూపొందించడమే నా లక్ష్యం. బాక్సాఫీస్ వద్ద వచ్చిన అద్భుతమైన రెస్పాన్స్‌తో విజయం సాధించాం. ZEE5లోకి మ్యాక్స్ రాబోతోండటం ఆనందంగా ఉంద'ని అన్నారు.



## కొన్ని కండీషన్స్ ఎంతో కోల్పోయా

మొదటి సినిమాతోనే భారీ విజయాన్ని అందుకుని ఇండస్ట్రీలోనే సెన్సేషన్ అయ్యింది. అయితే కెరీర్ తొలినాళ్లల్లో తన తల్లిదండ్రులు పెట్టిన కండిషన్ వల్ల ఎన్నో సినిమా ఆఫర్స్ కోల్పోయానని తెలిపింది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా? హీరోయిన్ మృణాల్ ఠాకూర్. సీతారామం సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది. 2022లో విడుదలైన ఈ మూవీ భారీ విజయాన్ని సాధించింది. ఈ సినిమాతో పాన్ ఇండియా లెవల్లో గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత హాయ్ నాన్న, ఫ్యామిలీ స్టార్ వంటి చిత్రాల్లో నటించింది. కాలేజీ రోజుల్లోనే మరాఠీ సీరియల్లో నటించింది మృణాల్. ఆ తర్వాత హిందీలో మరిన్ని ఆఫర్స్ అందుకుంది. ఆ తర్వాత హాలో నందన్ సినిమాతో వెండితెరకు పరిచయమైంది. రాహుల్ జాదవ్ దర్శకత్వం వహించిన మరాఠీ భాషా చిత్రంలో ఆమె కథానాయికగా అరంగేట్రం చేసింది. ఈ సినిమా తర్వాత మరిన్ని ఆఫర్స్ అందుకుంది. ఈ క్రమంలోనే కెరీర్ తొలినాళ్లల్లో ఎన్నో ఆఫర్స్ కోల్పోయిందట. గతంలో ఓ ఇంటర్వ్యూలో మృణాల్ మాట్లాడుతూ.. తాను ఎన్నో హిట్ మూవీస్ కోల్పోయానని తెలిపింది. కెరీర్ తొలినాళ్లల్లో తాను రొమాంటిక్ సీన్లలో నటించనని తన తల్లిదండ్రులు షరతు పెట్టారని.. దీంతో తాను చాలా హిట్ మూవీస్ కోల్పోయానని తెలిపింది. నటి కావాలనే తన కల చెదిరిపోతుందనే భయంతో ఆమె తన తల్లిదండ్రులతో మాట్లాడి.. రొమాంటిక్ చిత్రాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిపింది. ప్రస్తుతం మృణాల్ పూజా మేరీ జాన్, హై జవానీ తో ఇష్క్ హెూనా హై, సర్దార్ సన్ 2, తుమ్ హై తో , డకోయిట్: ఏ లవ్ స్టోరీ వంటి చిత్రాల్లో నటిస్తున్నారు. ప్రస్తుతం ఆమె 'డగోయిట్: ఎ లవ్ స్టోరీ' చిత్రంలో యాక్షన్ హీరోయిన్‌గా నటిస్తోంది. మొదట్లో ఈ సినిమాలో నటి శ్రుతి హాసన్ నటించాల్సి ఉంది. కానీ కొన్ని సమస్యల కారణంగా ఆమె ఆ ప్రాజెక్ట్ నుండి తప్పుకుంది. అడివి శేష్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాను నూతన దర్శకుడు షానిల్ డియో దర్శకత్వం వహిస్తున్నారు.

## యూత్ ఆడియెన్స్‌కు కిక్కిచ్చేలా బ్యూటీ పోస్టర్




ఆయ్, మారుతీ నగర్ సుబ్రహ్మణ్యం వంటి హిట్ చిత్రాల్లో తనదైన మార్క్ క్రియేట్ చేసుకున్న అంకిత్ కొయ్య ఇందులో హీరోగా నటిస్తున్న చిత్రం 'బ్యూటీ'. 'త్రిబాణధారి బార్బరిక్' అంటూ ఓ మైథలాజికల్ థ్రిల్లర్ మూవీతో వానరా సెల్యూలాయిడ్ ఆడియెన్స్‌ను మెప్పించేందుకు ఈ చిత్రంతో రెడీ అవుతోంది. వానరా సెల్యూలాయిడ్, మారుతీ టీం ప్రొడక్ట్, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న 'బ్యూటీ' చిత్రానికి సంబంధించిన అప్డేట్ ఇచ్చారు. 'గీతా సుబ్రమణ్యం', 'హలో వరల్డ్', 'భలే ఉన్నాడే' ఫేమ్ వర్ధన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని అడిదాల విజయపాల్ రెడ్డి, ఉమేష్ కె ఆర్ బన్సాల్ నిర్మించారు. నీలఖి హీరోయిన్ గా నటించారు. తాజాగా 'బ్యూటీ' అనే టైటిల్‌ను ప్రకటించడంతోపాటు ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను కూడా విడుదల చేశారు. మోషన్ పోస్టర్‌లో చూపించిన బీచ్, రోడ్డు, ఇళ్లు..ఆ తరువాత చివర్లో హీరో హీరోయిన్లను రొమాంటిక్‌గా చూపిస్తూ టైటిల్‌ను చూపించిన తీరు అద్భుతంగా ఉంది. యూత్ ఆడియెన్స్‌కు కిక్కిచ్చేలా ఉంది పోస్టర్.



## నా లవ్ స్టోరీ ఫస్ట్ లుక్ పోస్టర్ లాంచ్

మహీర క్రియేషన్స్, సుప్రియ ఆర్ట్స్ బ్యానర్ల పై దొమ్మరాజు అమరావతి, శ్రీకాంత్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం నా లవ్ స్టోరీ. వినయ్ గోను దర్శకత్వం వహిస్తున్నారు. శుక్రవారం వాలెంటైన్స్ డే సందర్భంగా ఈ ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ ను విడుదల చేశారు మేకర్స్. "ఆర్ఎక్స్ 100", "మంగళవారం" లాంటి సెన్సేషనల్ హిట్ చిత్రంలో రూపొందించిన దర్శకుడు అజయ్ భూపతి ఈ ఫస్ట్ లుక్ ను లాంచ్ చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు అజయ్ భూపతి మాట్లాడుతూ... "వినయ్ గోను, నేను ఆర్జీవీ గారి దగ్గర అసిస్టెంట్స్ గా వర్క్ చేశాం. వాలెంటైన్స్ డే రోజున ఈ పోస్టర్ ను లాంచ్ చేయడం హ్యాపీగా ఉంది. ఈ పోస్టర్ చాలా యూనిక్ గా ఉంది. హాస్టల్ బ్యాక్ డ్రాప్ లో జరిగే ఎమోషనల్ లవ్ స్టోరీగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. యూత్ కు కావలసిన కంటెంట్ అంతా ఉంటుంది. ఈ సినిమా పెద్ద సక్సెస్ సాధించాలని కోరుకుంటున్నా" అని దర్శక నిర్మాతలకు, మ్యూజిక్ డైరెక్టర్ చరణ్ కు ఆల్ ద బెస్ట్ చెప్పారు. దర్శకుడు వినయ్ గోను మాట్లాడుతూ.."మా పోస్టర్ లాంచ్ చేసిన దర్శకుడు అజయ్ భూపతి గారికి ధన్యవాదాలు" అని చెప్పారు. సంగీత దర్శకుడు చరణ్ అర్జున్ మాట్లాడుతూ.."ఏం మాయ చేసావే లాంటి క్యూట్ లవ్ స్టోరీకి సంగీతం అందించాలని ఎప్పటినుంచో అనుకుంటున్నా. అలాంటి స్క్రిప్ట్ వినయ్ గారు నాకు వినిపించారు. అద్భుతమైన ఆల్బమ్ ను అందించడానికి సిద్ధంగా ఉన్నాను. మళ్లీ ప్రేమికుల రోజున ఇందులోని పాటలు అందరూ రింగ్ టోన్ పెట్టుకునేలా ఉంటాయి" అని అన్నారు. ఈ చిత్రంలో లీడ్ రోల్ లో నటిస్తున్న మోహిత్ మాట్లాడుతూ.. "ఇలాంటి మంచి స్టోరీలో నటించే అవకాశం రావడం చాలా ఆనందంగా ఉంది. మాకు సపోర్ట్ చేసిన అజయ్ భూపతి గారికి థాంక్స్" అని చెప్పారు. ఇదొక క్యూట్ లవ్ స్టోరీ అని మేకర్స్.. మార్చి ఫస్ట్ వీక్ నుంచి షూటింగ్ స్టార్ట్ చేయనున్నట్టు తెలియజేశారు.



## 'ఓ భామ అయ్యో రామ' వాలెంటైన్స్ డే స్పెషల్ పోస్టర్ విడుదల

యువ కథానాయకుడు సుహాస్ తన విభిన్నమైన స్టోరీ సెలక్షన్ తో ప్రేక్షకులను మెప్పిస్తూ, మరో అందమైన ప్రేమకథా చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నాడు. 'ఓ భామ అయ్యో రామ' అనే ఈ ప్రేమకథలో మలయాళ నటి మాళవిక మనోజ్ (జో ఫేమ్) కథానాయికగా పరిచయమవుతోంది. ఈ సినిమాను రామ్ గోధల తన తొలి ప్రయత్నంగా దర్శకత్వం చేస్తున్నారు, హరీష్ నల్ల నిర్మాణ బాధ్యతలు చేపట్టారు. ఈ చిత్రాన్ని రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా విడుదల చేయనుంది. వాలెంటైన్స్ డే సందర్భంగా మేకర్స్ ఓ అద్భుతమైన పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో సుహాస్, మాళవిక మనోజ్‌ల రొమాన్స్‌ను చూపిస్తూ, ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచారు. ఈ జంట అందించే ప్రేమకథ భావోద్వేగాలను రేకెత్తించేలా ఉండబోతోందని అర్థమవుతోంది. అంతేకాకుండా, కథలో మరిన్ని అంశాలను అందించేందుకు సీనియర్ నటి అనితా హసనందిని మరియు ప్రముఖ నటుడు అలి కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి అత్యుత్తమ సాంకేతిక బృందం పనిచేస్తోంది – మనికందన్ సినిమాటోగ్రఫీ చేయగా, రధన్ సంగీతాన్ని అందిస్తున్నారు. భవిన్ షా ఎడిటింగ్ బాధ్యతలు చేపట్టగా, బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైన్‌ను సమకూరుస్తున్నారు.



## ఆకట్టుకుంటున్న హరిహరవీరమల్లు పోస్టర్

హరి హర వీరమల్లు నుంచి వాలెంటైన్స్ డే సందర్భంగా ఓ కూల్ పోస్టర్‌ను వదిలారు. పవన్ కళ్యాణ్, నిధి అగర్వాల్ ఈ పోస్టర్‌లో ఎంతో చూడముచ్చటగా కనిపిస్తున్నారు. ఈ ఇద్దరికి మంచి రొమాంటిక్ సాంగ్ కూడా ఉన్నట్టుగా కనిపిస్తోంది. కొల్లగొట్టినాదిరో అంటూ సాగే రెండో పాటను ఫిబ్రవరి 24న రిలీజ్ చేస్తున్నట్టుగా ప్రకటించారు. ఈ రెండో పాటకు సంబంధించిన అప్డేట్ ఇప్పుడు నెట్టింట్లో వైరల్ అవుతోంది. మాట వినాలి అంటూ వదిలిన ఫస్ట్ సింగిల్‌కు మంచి రెస్పాన్స్ వచ్చిన సంగతి తెలిసిందే. పవన్ కళ్యాణ్ హరి హర వీరమల్లు ఆలస్యం అవుతూనే వస్తోంది. మార్చి 28న ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తారని యూనిట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. మధ్యలో ఈ మూవీని వాయిదా వేస్తారని అన్నారు. రెండు పార్టులుగా సినిమాను విడగొట్టిన సంగతి తెలిసిందే. మొదటి పార్టుని చాలా వరకు క్రిష్ కంప్లీట్ చేశాడు. కానీ ఇప్పుడు ఈ ప్యాచ్ వర్క్‌లు మిగతా పనుల్ని ఏఎం రత్నం కొడుకు జ్యోతి కృష్ణ కంప్లీట్ చేస్తున్నాడు. హరి హర వీరమల్లు రెండో పార్ట్ మొత్తాన్ని కూడా జ్యోతి కృష్ణ తెరకెక్కిస్తాడు. అసలు ఈ మొదటి పార్ట్ షూటింగ్ ఎప్పుడు ఫినిష్ అవుతుందా? అని అంతా ఎదురుచూస్తున్నారు. చెప్పిన టైంకి సినిమాను డెలివరీ చేస్తారా? అనే అనుమానం అందరిలోనూ ఉంది.

## వాలెంటైన్స్ డే మీకోసం కాదు.. కేవలం వాళ్లకోసమే

### వాలెంటెన్స్‌డేకు సరికొత్త అర్థం చెప్పిన ఉపాసన



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సతీమణి ఉపాసన కొణిదెల గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరంలేదు. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ఏదోక పోస్ట్ చేస్తుంటారు. అలాగే అప్పుడప్పుడు చరణ్, క్లింకారకు సంబంధించిన ఫోటోస్, మూవీ అప్డేట్స్ పై షేర్ చేస్తూ ఫాలోవర్లను ఆక్టట్టుకుంటారు. తాజాగా ప్రేమికుల దినోత్సవం సందర్భంగా మెగా కోడలు ఉపాసన ఆసక్తికర పోస్ట్ చేసింది. వాలెంటైన్స్ డేకు సరికొత్త అర్థం చెబుతూ ఉపాసన షేర్ చేసిన పోస్ట్ ఇప్పుడు నెట్టింట తెగ వైరలవుతుంది. ఫిబ్రవరి 14న కేవలం కొందరి కోసమే అంటూ ఫన్నీగా పోస్ట్ చేసింది. ఇది చూసిన నెటిజన్స్ ఫన్నీగా రియాక్ట్ అవుతున్నారు. ఇంతకీ ఉపాసన ఏం పోస్ట్ చేసిందో తెలుసా.. ? ప్రస్తుతం ఉపాసన కొణిదెల చేసిన పోస్ట్ నవ్వులు పూయిస్తుంది. "వాలెంటైన్స్ డే అనేది 22 ఏళ్లు. అంతకంటే తక్కువ వయసు ఉన్న అమ్మాయిలకు సంబంధించినది. మీరు అంతకంటే ఎక్కువ వయసు ఉన్నవారు అయితే.. ఆంటీ దయచేసి ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే కోసం ఎదురుచూడండి" అంటూ పోస్ట్ చేశారు ఉపాసన. ఆమె పోస్టుకు స్మైలీ ఎమోజీలను సైతం జత చేయడంతో నెట్టింట వైరలవుతుంది. ఉపాసన పోస్ట్ పై నెటిజన్స్ క్రేజీగా రియాక్ట్ అవుతున్నారు. ఇక చరణ్ సినిమాల విషయానికి వస్తే.. ఇటీవలే సంక్రాంతి కానుకగా గేమ్ ఛేంజర్ సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చాడు. డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహించిన ఈ పొలిటికల్ యాక్షన్ చిత్రంలో కియారా అద్వానీ, అంజలి, ప్రకాష్ రాజ్, శ్రీకాంత్ కీలకపాత్రలు పోషించారు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా మిక్స్డ్ టాక్ అందుకుంది. ప్రస్తుతం చరణ్ డైరెక్టర్ బుచ్చిబాబు సరన దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు.

## మంచు మనోజ్ చేతుల మీదుగా 'జగన్నాథ్' మూవీ టీజర్ లాంచ్

- రాయలసీమ భరత్ హీరోగా 'జగన్నాథ్' మూవీ
- నవ్వులు పండించిన జబర్దస్త్ కామెడియన్స్
- రాయచోటిలో ఘనంగా 'జగన్నాథ్' వేడుక



భరత్ ఫిలిం ఫ్యాక్టరీ బ్యానర్‌పై భరత్, సంతోష్ దర్శకత్వంలో, పీలం పురుషోత్తం నిర్మాణంలో తెరకెక్కుతున్న మూవీ 'జగన్నాథ్'. రాయలసీమ భరత్, ప్రీతి జంటగా నటిస్తున్న ఈ మూవీ టీజర్‌ను, పోస్టర్‌ను ముఖ్య అతిథిగా పాల్గొన్న రాక్‌స్టార్ మంచు మనోజ్ రిలీజ్ చేశారు. అన్నమయ్య జిల్లాలోని రాయచోటిలో ఘనంగా జరిగిన 'జగన్నాథ్' మూవీ టీజర్ లాంచ్ వేడుకలో జబర్దస్త్ కామెడియన్స్ అప్పరావు, వినోదిని, గడ్డం నవీన్ పాల్గొని వినోదం పంచారు. ఈ సందర్భంగా మంచు మనోజ్ మాట్లాడుతూ.. 'జగన్నాథ్' మూవీ టీజర్ చాలా అద్భుతంగా ఉంది. తమ్ముడు 'రాయలసీమ' భరత్ చేసిన ఫస్ట్ మూవీ అయినప్పటికీ ఎంతో ప్రొఫెషనల్‌గా చేశాడు. చిత్రయూనిట్‌లో ప్రతి ఒక్కరి కష్టం కనిపిస్తోంది. భరత్ ఫ్రెండ్స్ అంతా ముందుకు వచ్చి ఈ సినిమా నిర్మాణంలో పాలుపంచుకోవడం చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. ఈ రోజుల్లో సినిమా తీయడం అంత ఈజీ కాదు. అలాంటి పరిస్థితుల్లో ఎంతో ఫ్యాషన్‌తో ఈ సినిమా తీశారు. కోటి రూపాయలతో తీసిన సినిమా చిన్నది, వెయ్యి కోట్లతో తీసింది పెద్ద సినిమా అనడానికి లేదు. ఏదైనా సినిమానే. కాకపోతే, బాగుందా? బాగాలేదా? అనేదే ఉంటుంది. ఈ సినిమా 'జగన్నాథ్' మూవీ హిట్ కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఆల్ ది బెస్ట్ మూవీ టీం." అని అన్నారు. హీరో రాయలసీమ భరత్ మాట్లాడుతూ.. "మంచు మనోజ్ అన్న మంచి మనసున్న వ్యక్తి. 'జగన్నాథ్' మూవీ వేడుక కోసం ఆయన స్వచ్ఛందంగా వచ్చారు. నిజంగా గ్రేట్ పర్సన్. సినిమాల మీద ఇష్టంతో ఎంతో కష్టపడి ఇండస్ట్రీకి వచ్చాను. నిరంతరం పని చేస్తూ 5 సంవత్సరాల శ్రమతో 'జగన్నాథ్' మూవీని పూర్తి చేశాము. ఈ ఐదేళ్లు వెంకీ, చైతూ.. నా వెంటే ఉంటూ సొంత తమ్ముళ్ల మాదిరిగా కష్టాలు పంచుకున్నారు. సపోర్టుగా నిలిచిన కదిరి భాషకు థ్యాంక్యూ. సినిమా బాగా వచ్చింది." అని అన్నారు.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756